Dt 28.12.63

701607

VISALANDHRA VIJAYAWADA PHONE No. 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. A-203

గొప్ప నాటక ప్రదర్శనము
28-12-63 రాత్రి 10 గంటలకు శనివారం
కోలవెన్నులో
రవి ఆర్ట్సు థియేటర్ వారి
రక్తకన్నీరు
రేట్లు: 5-00 3-00 1-00
(మూడవతరగతి 1-50 నుండి రు 1-00 కు తగ్గించబడింది)

శ్రీ శాండల్ వుడ్ టాల్కం ఫేస్ కల్సరున్ పౌడర్లు చందనగుణము మనోహర పరిమళము రెండునూగల పౌడర్లు
విజయా కెమికల్సు పేపేరి మద్రాసు 7

విశాలాంధ్ర

విజయవాడ] 28-12-1963 * శనివారం [సంపుటి 13 సంచిక 271

‘అదనపుశిస్తుచట్టం రద్దుకై సత్యాగ్రహాన్ని జయప్రదం చేయండి’

తూర్పు గోదావరిజిల్లా పర్యటనలో ఐక్యకార్యాచరణ సంఘ నాయకుల ఉద్బోధ

ప్రత్యామ్నాయ వనరుల కొరకై బ్యాంకులు జాతీయం చేయాలని సూచన

పెద్దాపురం డిసెంబరు 27

అదనపు భూమిశిస్తు చట్టానికి వ్యతిరేకంగా రైతాంగం సత్యాగ్రహానికి సన్నద్ధం కావాలని ఉద్బోధిస్తూ ఐక్య కార్యాచరణ సంఘ నాయకులు తూర్పు గోదావరిజిల్లాకు చెందిన పెద్దాపురం, తుని, కిర్లంపూడి మొదలైన పట్టణాలలో ఈ నెల 24, 25 తేదీలలో పర్యటించి వేలాది ప్రజలు హాజరైన సభలలో ఉపన్యసించారు రాజకీయ విభేదాలు విస్మరించి సత్యాగ్రహ పోరాటాన్ని జయప్రదం చేయవలసిందిగా నాయకులు ప్రజలను ఉద్బోధించారు

శ్రీ తెన్నేటి విశ్వనాథం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, కార్యాచరణసమితి కన్వీనరు ప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శిఅయిన శ్రీ వై వి కృష్ణారావుగార్లు పశ్చిమ గోదావరిలో తమ పర్యటన ముగించుకొని ఈనెల 24 న తూర్పు గోదావరిజిల్లాకు వచ్చారు ఆ సాయంకాలం 2½ గంటలకు పెద్దాపురంలో రైతుసంఘం ఆధ్వర్యాన ఆర్యవైశ్య సత్రభవనంలో బహిరంగసభ జరిగింది ఈ సభకు పెద్దాపురం రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ ముప్పన విశ్వనాథంగారు అధ్యక్షత వహించారు.

సభ ప్రారంభంలో రైతు సంఘ కార్యదర్శి శ్రీ కలపాక వెంకట శివుడుగారు నాయకులకు స్వాగతం చెప్పారు

శ్రీ విశ్వనాథంగారు యిలా అన్నారు

సంపదనంతాతమచేతి జిక్కించుకొంటున్న పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు, పెద్ద వ్యాపారస్తులు రైతాంగం చెల్లించేపన్ను తక్కువగావున్నదా దీనిని పెంచాలని ఒకవిధత వాదనలేవదీశారు. ప్లానింగుకమిటీ దీనిని అంగీకరించింది కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది రాష్ట్రాలకు భూమిపన్ను పెంచాలని ఆదేశాలు పంపారు

కాని చాల రాష్ట్రాలు దీనికి తమ వ్యతిరేకతను తెలిపాయి కాని మనరాష్ట్రంలో భూమిశిస్తు పెంచటానికి అంగీకరించారు, అంగీకరించటమేగాదు ఒకటికి 3 4 రెట్లు పెంచుతూ చట్టం తెచ్చారు శాసన సభ్యులు శాసనసభ సమావేశానికి బయలుదేరి మధ్యలో వుండగా ప్రభుత్వం బిల్లు ప్రకటించింది వెనక్కు-పోయి ఈ విషయాన్ని ప్రజానీకంలో చెప్పడానికి వీలులేకపోయింది బిల్లును సెలక్టు కమిటీకి పంపి సెప్టెంబరు సమావేశంలో చట్టం చేయవచ్చునన్నాం కాని ప్రభుత్వం మామాటను ఖాతరు చేయలేదు ఒకపూట బడ్జెట్ చర్చ రెండవపూట సెలక్టు కమిటీ సమావేశం జరిగింది మేముచేసిన సహేతుకమైన సూచనలన్నింటినీ ప్రభుత్వం తిరస్కరించింది జూలైలో 20 వేలమంది రైతులు కూలీలు హైదరాబాదుకు పెద్ద యాత్రగా వచ్చారు. కాని, ముఖ్యమంత్రి పన్ను భరించుకోవలసిందే తప్పదనిచెప్పారు. చట్టం ప్యాసయింది కాని ఆందోళన తగ్గలేదు దాదాపు 20 వేలమంది సత్యాగ్రహులుగా నమోదు అయ్యారు కాని ఇంతలోనే దేశానికి ప్రమాదం వచ్చింది చైనా దండయాత్ర వల్ల పోరాటాన్ని వాయిదావేశాం ప్రభుత్వాన్ని ఈ చట్టాన్ని అమలుజరపవద్దని కార్యాచరణసమితి కోరింది కాని ప్రభుత్వం ఈ అవకాశాన్ని తీసుకొని చట్టాన్ని అమలు జరిపింది రైతాంగము ఈ పెచ్చు శిస్తులు కట్టలేకపోయారు 11 కోట్లు బకాయిలు పడ్డారు

ఈ అదనపు శిస్తు చట్టాన్ని రద్దుచేయాలనే ఆందోళన రాష్ట్రమంతటా జరుగుతుంది ఈ సందర్భంలోనే మేము ముగ్గురం రాష్ట్రమంతటా పర్యటిస్తున్నాం రాజకీయ విభేదాలు లేకుండా కార్యాచరణసమితి తలపెట్టిన సత్యాగ్రహ పోరాటాన్ని జయప్రదం చేయాలి' అని విజ్ఞప్తి చేశారు

శ్రీ వై. వి కృష్ణారావు ప్రసంగం

అటు తరువాత శ్రీ వై వి కృష్ణారావుగారు ప్రభుత్వఆర్థిక విధానాలకారణంగా దేశంలోని సంపదనంతా పాలమీద మీగడను కాజేసినట్లు కొద్దిమంది పారిశ్రామికపతులు బడా వ్యాపారస్తులు కాజేస్తున్నారనీ కాని పన్నులు భరించకుండా వీరే తప్పించుకొంటున్నారనీ ప్రభుత్వం ప్రణాళికకు అవసరమైన ధనాన్నంతా ప్రజా సామాన్యంనుండి వసూలుచేస్తోందని అన్నారు

ఆయన ఇంకా యిలా అన్నారు

నూటికి 10 మందిగావున్న పెద్దవారి చేతులలోకి మొత్తం సంపదలో 40 వంతులు పోతోంది నూటికి 40 వంతుల చేతులలోకి పది వంతులు మాత్రమే సంపదవుంది ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణం సంపదంతా పై వర్గాలవారికి చేరుతుంది పన్నులు మాత్రం జన సామాన్యంమీద పడుతున్నాయి భూమిశిస్తే గాదు పెరిగింది కొనే ప్రతివస్తువుమీదపన్నులు పడుతున్నాయి

పదింతలు పెరిగిన ఎక్సైజ్ పన్నులు

1951 – 52 లో 70 కోట్లు మాత్రమే ఉన్న ఎక్సైజు పన్నులు ఈనాడు 700 కోట్లపైగా పెరిగాయి ధనికులు కట్టవలసిన పన్నులను కట్టడంలేదు బకాయీలు పెంచుతున్నారు పన్నుఎగవేసుండా ఆదాయాలను దాచేస్తున్నారు ఈ విధంగాహా బ్లాకుమార్కెట్ ద్వారా సంపాదించిన ధనం దేశంలో3000 కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి తెలియకుండా చెలామణిలోవున్నాయని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు చెప్పారు మరి ప్రభుత్వం ఈ ధనాన్ని ఎందుకుగాను బయటకు లాగదు?

వనరుల సేకరణకై ప్రతిపక్షాలు చెప్పుతున్న ప్రత్యామ్నాయ మార్గాలను ఎందుకు ప్రభుత్వం చేపట్టదు? బ్యాంకులు విదేశీ పెట్టుబడులు ఎగుమతి దిగుమతి వ్యాపారం ఎందుకుజాతీయం చేయరాదు?

తమ ఉపన్యాసం ముగిస్తూ ప్రభుత్వ

(మిగతా 6వ పేజీలో)

కీన్యా, సోమాలి సరిహద్దుల్లో అత్యవసర పరిస్థితి

నైరోబి, డిసెంబరు 27

కీన్యాలోని ఆగ్నేయ ప్రాంతానికి గస్తీ దళాలు, విమాన దళాలు కదలి పోయాయి ఈ ప్రాంతంపై సోమాలీవారు సాయుధ దాడులు జరుపుతూ వున్నందువల్ల ఈ ప్రాంతాన్ని అత్యవసర పరిస్థితిఉన్న ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించింది

ఈ అత్యవసర పరిస్థితి కెన్యాపై పునఉన్న 440 మైళ్ళ భూభాగంలోని 5 మైళ్ళ పర్యంతం అమలుజరుప బడుతుందని సోమాలీ సరిహద్దుల్లోని ఈశాన్యప్రాంతం పౌర కార్యదర్శి నేడు ప్రకటించారు

గస్తీదళాలు విమానదళాలు కావలాకాస్తున్న యీ ప్రాంతంలో రాత్రిపూట కర్ఫ్యూ విధించారు. ఈ నిషిద్ధప్రాంతంలోకి సంబంధంలేని వారెవరైనా ప్రవేశిస్తే వారిని అరెస్టు చేస్తారు ఇంతేకాకుండా ఈశాన్య ప్రాంతమంతటిలోనూ రాజకీయ సమావేశాలను నిషేధించారు

ఈ అత్యవసర పరిస్థితిని నిన్న జరిగిన కీన్యా మంత్రిమండలి సమావేశంలో నిర్ణయించారు

దీనిని ధృవీకరించడానికి వచ్చే మంగళవారం కీన్యా పార్లమెంటు సమావేశమౌతుంది.

అరబ్ రాజ్యాల శిఖరాగ్రసమావేశం

9 రాజ్యాల సమ్మతి

బీరూట్ డిసెంబరు 26

జోర్డాన్ నదీజలాలను మళ్ళించడానికి ఇజ్రాయిల్ పథకాన్ని ఎదుర్కొనడానికి తీసుకొనవలసిన చర్యలను పరిశీలించేందుకు అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ ప్రతిపాదించిన అరబ్ శిఖరాగ్ర సమావేశానికి ఇంత వరకు తొమ్మిది దేశాలు ఆమోదించాయి

ఈ సమావేశానికి సూడాన్ అధ్యక్షుడు అబూద్ టునీషియా అధ్యక్షుడు బోర్గిబా హాజరౌతారని తనకు వర్తమానం చేరిందని అరబ్‌లీగ్ సహాయ ప్రధాన కార్యదర్శి సయ్యద్‌నోఫాల్ నేడు రేడియో ప్రకటనలో తెలియజేశారు.

ఉగాది సందర్భంగా అర్జెంటైనాలో రాజకీయ ఖైదీల విడుదల

బ్యూనోస్‌ఎయిర్స్ డిసెంబరు 26

కొత్త సంవత్సరారంభం సందర్భంగా అర్జెంటైనాలోని రాజకీయ ఖైదీలను విడుదల చేయవలసిందిగా అధ్యక్షుడు అర్టురో ఇలియా ఉత్తరువు జారీచేశారు

ప్రధాని క్రుశ్చేవ్ భారతదేశ సందర్శన

ఈ శీతాకాలంలో కాదు

న్యూఢిల్లీ డిసెంబరు 26

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఈ శీతాకాలంలో భారతదేశాన్ని సందర్శించే అవకాశం లేదని భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు జనవరిలో గాని ఫిబ్రవరిలో గాని ప్రధాని కృశ్చేవ్ భారతదేశం వచ్చేముందు ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌తో మాట్లాడటానికి కైరో వెళతారని కొన్ని పత్రికలలో పడినవార్తలపై విలేకరుల ప్రశ్నలకు సమాధానం యిస్తూ పై విధంగా తెలిపారు

మిల్లర్లవద్ద నిర్బంధంగా ధాన్య సేకరణ

సంజీవరెడ్డి వెల్లడి

హైద్రాబాద్ డిసెంబరు 27

ఐచ్ఛికంగా మిల్లర్లు ధాన్యాన్ని ఇవ్వనందున నిర్బంధంగా తీసుకొనే ప్రతిపాదనను గురించి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించుతున్నదని శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు

ఐచ్ఛికంగా బియ్యం సేకరణ పూర్తిగా విఫలమయ్యిందని నేననటంలేదు కాని 2-5 లక్షల టన్నులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంటే 1-3 లక్షల టన్నులే సేకరించటం జరిగింది అని ఆయన అన్నారు

ఎకరాల ప్రాతిపదికపై రైతులనుండి ప్రత్యక్షంగా ధాన్యం సేకరించే ప్రశ్న లేదని ఎగుమతికోసం మిల్లర్లు వుంచిన నిల్వలలో కొంతభాగం ప్రభుత్వం తీసుకోవాలనేదే తమ అభిమతమనీ అన్నారు.

మావో జన్మదిన సందర్భంలో క్రుశ్చేవ్ అభినందన సందేశం

మాస్కో డిసెంబరు 26

చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావో సే టుంగ్ డెబ్బదవ జన్మదినోత్సవసందర్భంగా సోవియటు ప్రధానీ, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శీ అయిన కృశ్చేవ్అభినందన సందేశం పంపారని 'టాస్' వార్తాసంస్థ గత రాత్రి ప్రకటించింది మావో దీర్ఘాయురారోగ్యాలను కృశ్చేవ్ తన సందేశంలో ఆకాంక్షించారు

సోవియట్ చైనా దేశాల మైత్రిని మరింత పెంపొందించి పటిష్టం చేయడంలో విజయాలు చేకూరగలవనే ఆశాభావాన్ని కృశ్చేవ్ ఈ సందేశంలో వ్యక్తంచేశారు

మన ఉభయ దేశాల మధ్య ఐక్యతనూ సోషలిస్టు శిబిరంలోని అన్ని దేశాల మధ్య ఐక్యతనూ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతనూ పటిష్టం చేయడానికి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ నిరంతరం కృషిచేస్తున్నదని కృశ్చేవ్ తన సందేశంలో తెలిపారు

“శ్రీ నెహ్రూ పథకం అసంబద్ధంగా వుంది”

అస్సాంప్రదేశ్ కాంగ్రెస్‌చర్చ

గౌహతి డిసెంబరు 26

అస్సాంలోని కొండప్రజలకు హెచ్చు స్వాతంత్ర్యంగల అధినివేశ ప్రతిపత్తి నివ్వాలన్న శ్రీ నెహ్రూ ప్రతిపాదనను పరిశీలించేటందుకై అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నియమించిన సంయుక్త ఉపసంఘం తన నివేదికను అందజేసింది దానిని అస్సాం కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవంగా స్వీకరించింది.

ఆ పథకంలోవున్న కొన్ని అంశాలు ప్రజాతంత్ర వ్యతిరేకంగావున్నాయి చట్టరీత్యా అసంబద్ధంగా వున్నాయి ప్రతిష్టంభనలు తెచ్చి పెడతాయి అని ఉపసంఘం తన నివేదికలో వ్రాసింది

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శరత్చంద్రసింహా అధ్యక్షత వహించారు ఆయన ఢిల్లీవెళ్ళి ప్రధాని నెహ్రూతో మాట్లాడి ఆ పథకం గురించిన వివరాలు తెలుసుకోవలసిందని సభావేశం నిర్ణయించింది

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి పి చాలిహా కూడ సమావేశానికి హాజరయ్యారు

వార్తాపత్రికల సమస్యలు

పరిష్కారానికి కృషి చేయగలమని కేంద్ర సమాచార శాఖామంత్రి

కలకత్తా డిసెంబరు 26

వార్తాపత్రికలు యెదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసుననీ వాటిని పరిష్కరించడానికి అవకాశం ఉన్నంతమేరకు తన శాయశక్తులా ప్రయత్నిస్తానని కేంద్ర సమాచారశాఖామంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడిక్కడ చెప్పారు

ఇండియన్ ఈస్టర్న్ వార్తాపత్రికల సొసైటీ ఇచ్చిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ సిన్హా పై విధంగా చెప్పారు

సొసైటీ అధ్యక్షుడు శ్రీ అశోక్‌కుమార్ శంకర్ స్వాగతోపన్యాసానికి మంత్రి సమాధానమిస్తూ ఇతర విషయాలలాగానే వార్తాపత్రికల విషయంలోకూడా విదేశ ద్రవ్యమారకం ఇబ్బందిని ప్రభుత్వం యెదుర్కొంటూవుందని పత్రికలకు కావలసిన న్యూస్‌ప్రింటును మన దేశంలోనే తయారు చేసుకున్నట్లయితే వార్తాపత్రికలకు సంబంధించిన సమస్య పరిష్కారమవుతుందని ఆయన అన్నారు. ఈ న్యూస్‌ప్రింటు ఉత్పత్తికి లైసెన్సులు తీసుకున్న వారు యింకా ఉత్పత్తి ప్రారంభించలేదని ఆయన చెప్పారు ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయాలను కూడగట్టడానికి పత్రికలు శక్తివంతమైన యేజంట్లనీ అత్యవసర పరిస్థితిలో పత్రికలు నిర్వహించిన పాత్రను ఆయన ప్రశంసించారు

(మరికొన్ని వార్తలు 6వ పేజీలో)

ప్రజాస్వామ్యం, సోషలిజంపై నిర్ణయం భువనేశ్వర్ సభలోనే జరగాలి: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి శ్రీ కె డి మాలవీయ లేఖ

న్యూఢిల్లీ డిసెంబరు 26

భువనేశ్వర్‌లో జరిగే కాంగ్రెస్ మహాసభలో ప్రజాస్వామ్యం, సోషలిజం పరిశ్రమలు, వ్యవసాయం, మున్నగు విషయాలకు సంబంధించి కనీస కార్యక్రమం ఉద్యోగాలు తదితర సమస్యలపై ఒక నిర్ణయం తీసుకోవాలనీ, అప్పుడు తప్పితే మరింకెప్పుడూ అట్టి నిర్ణయం జరగదనే, మాజీ కేంద్రమంత్రి శ్రీ కె డి మాలవీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, ఎ. ఐ సి సి. సభ్యులకు వ్రాసిన లేఖలో స్పష్టంచేశారు

ప్రజాస్వామ్య ప్రాతిపదికపై సోషలిజం వైపు దేశం పురోగమించాలని ప్రజలలో అత్యధికభాగం కోరుతున్నారని ఆయన అన్నారు ఆహార ధాన్యాల ఉత్పత్తిని అపారంగాపెంచే విషయంలో ప్రధానంగా అవకాశాలు కలిగించేందుకు కార్యక్రమం తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు అంతేగాక ఎరిపాలనా సర్వీసులను సంపూర్ణంగాపునర్వ్యవస్థీకరించాలనీ భారీ పరిశ్రమలు వినియోగవస్తూత్పత్తి పరిశ్రమల మధ్య తారతమ్యం చూపకుండా పబ్లిక్ రంగంలో పరిశ్రమలకు ఆధిక్యత చూపడం దేశ ఆర్థిక విధానాలను సంపూర్ణంగా సమాజం అజమాయిషీలో ఉంచడం మొదలైన చర్యలను కూడా ఈ సందర్భంగా తీసుకోవలసివుందని శ్రీ మాలవీయ తెలియజేశారు

వీటితో పాటు ప్రభుత్వ యాజమాన్యం క్రింద సహకార సంఘాల ద్వారా ఆహార ధాన్యాల వ్యాపారం జరపడం ప్రధాన వ్యవసాయోత్పత్తులకు ధరలు నిర్ణయించడం, బ్యాంకులను జాతీయం చేయడం మొదలైన చర్యలు తీసుకోవలసి వుంటుందని ఆయన అన్నారు వీటితోపాటు చట్టా వ్యాపారం కొనసాగించకుండా వ్యాపార బ్యాంకుల యజమానుల హస్తాలను కుదించివేయాలనిచెప్పారు

కాంగ్రెస్ సంస్థ నియమావళిని కూడా తీవ్రంగా సంస్కరించవలసి వున్నదని ఉత్పత్తిసాధనాలన్నీ సంఘ పరం చేసి సోషలిస్టు ఆదర్శాలను సాధించడం కోసం కాంగ్రెస్‌వాదు అందరిచే ప్రతిజ్ఞ చేయించాలని ఒక నిర్ణీత గడువులో సోషలిస్టు కార్యక్రమాన్ని సాధించడానికి ప్రభుత్వాలను కట్టుబాటు చేయించాలని భువనేశ్వర్ మహాసభలో అందుకవసరమైన ఆదేశాలివ్వాలని శ్రీ మాలవీయ ఈ లేఖలో కోరారు

అమెరికానౌకాదళంపై ప్రధాని వైఖరి విచారకరం: శ్రీ డాంగే విమర్శ

బొంబాయి డిసెంబరు 26

అమెరికా సప్తమ నౌకాదళం చర్యపట్ల ప్రధాని నెహ్రూ వైఖరి దురదృష్టకరమని శ్రీ డాంగే విమర్శించారు

జాతివివక్షతా విధానాన్ని అనుసరిస్తున్న దక్షిణాఫ్రికాకూ, నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికాదేశాలకూ త్వరలో సంఘర్షణ సంభవమనీ ఈ సంఘర్షణ సమయంలో దక్షిణాఫ్రికాప్రభుత్వ రక్షణకోసంకూడా అమెరికా తన సప్తమనౌకాదళాన్నిహిందూమహాసముద్రంలోకి తరలిస్తున్నదని శ్రీ డాంగే నేడిక్కడ శాంతాక్రజ్ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో అన్నారు శ్రీ డాంగే ఢిల్లీ వెళుతున్నారు

దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాతి వివక్షతా విధానంవల్ల మిగిలిన ఆఫ్రికా రాజ్యాలకూ దానికి పెద్ద సంఘర్షణజరగబోతుంది, అమెరికా సప్తమ నౌకాదళం హిందూమహా సముద్రంలో ప్రవేశించడానికి దీనికి సంబంధం ఉందని ఆయన అన్నారు

ఇతర దేశాలు తీవ్రంగా వ్యతిరేకించుతూ ముందుకువచ్చినప్పటికీ ప్రధానినెహ్రూఅమెరికా చర్యను స్పష్టంగా వ్యతిరేకించుతూ ముందుకు రాకపోవడం దురదృష్టకరమని శ్రీ డాంగే విమర్శించారు

మద్యనిషేధ విధానాన్ని సవరించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని శ్రీ డాంగే అభినందించారు.

ప్రదేశ్ యువజన సమాఖ్యఖండన

గుంటూరు డిసెంబరు 26

హిందూమహా సముద్రంలో సప్తమ నౌకాదళం సంచారాన్ని ఖండిస్తూ ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి వి నారాయణరావుగారు ఇలా ప్రకటిస్తున్నారు

హిందూ మహాసముద్రంలోకి అమెరికా ప్రభుత్వం తన సప్తమ నౌకాదళంలో భాగాన్ని పంపించటంద్వారా ఆ ప్రాంతాల దేశాలకూ-ముఖ్యంగా భారతదేశ స్వాతంత్ర్యానికే తీవ్ర ప్రమాదాన్ని తెచ్చిపెట్టింది పైగా అణ్వస్త్రాలతోసహా హిందూమహాసముద్రంలో యుద్ధనౌకలు సంచారం చేయటం ప్రచ్ఛన్నయుద్ధాన్ని ఆ ప్రాంతానికికూడ వ్యాపింపచేయడమే ననటంలో సందేహంలేదు

దీనిని నిర్ద్వంద్వంగా ప్రధాని నెహ్రూ ఖండించాలి సప్తమనౌకాదళ చరిత్రంతా దురాక్రమణ చరిత్రే ఈ విషయంపై భారత ప్రభుత్వ దురాక్రమణ వాంఛకు వ్యతిరేకంగా యావత్ ప్రజానీకం తమవాణిని వినిపించాలి అమెరికా ప్రభుత్వ దుష్టపథకాన్ని తిప్పికొట్టడానికై యువజనులంతా ముందుకు రాగలరని ఆశిస్తున్నాం

సప్తమనౌకాదళంపై అప్పుడే ఏమీ చెప్పరట

అయూబ్‌ఖాన్ వైఖరి

రావల్పిండి డిసెంబరు 26

హిందూ మహాసముద్రంలోకి అమెరికా సప్తమ నౌకా దళాన్ని తరలించాలన్న అమెరికా ప్రభుత్వ నిర్ణయంపై తన అభిప్రాయాలను వ్యక్తపరచేముందు మరికొంత సమాచారానికై తాను ఎదురు చూస్తున్నానని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడిక్కడ అన్నారు.

గతనెలరోజులుగా తాను ఇక్కడలేనని ఇతర విషయాలలో నిమగ్నుడై ఉండటంవల్ల ఈవిషయాన్ని పూర్తిగాతెలుసుకోలేదని అందు చేతఇప్పుడు అమెరికానిర్ణయాన్ని తెలుసుకోనేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన అన్నారు అమెరికా నిర్ణయంపై వారి అధికార దృక్పథాన్ని కూడా తాను చూడవలేదని ఆయనఅన్నారు

రెండవ ఆసియా-ఆఫ్రికా మహాసభ జరపాలని పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలను ఎవరైనా బలపరుస్తున్నారాఅన్నప్రశ్నకుసమాధానంగా అటువంటిమహాసభ జరగాలని కొన్ని దేశాలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచినట్లు ఆయన తెలిపారు అటువంటిమహాసభజరగటంవల్ల ఎంతో మేలు కలుగుతుందని పాకిస్తాన్ తన మిత్ర దేశాలకు నచ్చచెపుతుందని వారు కూడ ఈ ప్రతిపాదనపై ఎంతో ఆసక్తిని చూపుతున్నారని ఆయన అన్నారు

భారతదేశానికి అమెరికాచేస్తున్న సహాయంపై పాక్ అమెరికాల మధ్య ఇంకా విభేదాలున్నాయన్న ప్రశ్నకు చూద్దాం అని మాత్రం అయూబ్ సమాధానమిచ్చారు

అమెరికా సర్వ సైన్యాధిపతి టేలర్‌తో తాను జరిపినసంభాషణలలో కాశ్మీరుసమస్యను కూడా చర్చించారా? అన్న ప్రశ్నకు అయూబ్ సమాధానమిస్తూ సైనిక సమస్యలకు సంబంధించిన విషయాలను చర్చించామని ఆయన అన్నారు

సాధారణ భీమాను జాతీయం చేయాలి

అ.భా భీమా ఉద్యోగులసంఘ కార్యదర్శిప్రసంగం

నాగపూర్ డిసెంబరు 27

సాధారణ భీమా వ్యాపారాన్ని జాతీయం చేయడం అవసరమని అందుకు పూనుకొనడానికి ఇప్పుడు మంచి అదనైన సమయమని శ్రీ సరోద్ చౌదరి అన్నారు ఆయన అఖిలభారత ఇన్స్యూరెన్సు ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

ఇటీవలనే ఇక్కడ జరిగిన తమ అసోసియేషన్ వార్షిక సమావేశంలో అధ్యక్షోపన్యాసం ఇస్తూ జీవిత భీమా కార్పొరేషన్ సాధారణ భీమా వ్యాపారాన్ని చేపట్టాలన్న ప్రతిపాదన కూడా హృదయ పూర్వకంగా తీసుకుంటున్న చర్యకాదని విమర్శించారు ఇందువలన ఎటువంటి ఉపయోగకరమైన ప్రయోజనం చేకూరదని ఆయన అన్నారు

జీవిత భీమా వ్యాపారంవలెనే సాధారణ భీమా వ్యాపారాన్ని జాతీయం చేయడంవలన మంచి లాభాలు వస్తాయనిఆయన స్పష్టపరిచారు జాతీయ పునర్నిర్మాణ కార్యకలాపాలకు పెద్ద మొత్తం డబ్బు లభిస్తుంది ఇందువలన ఉద్యోగస్తులకు ప్రజలకు గూడా చాల ప్రయోజనం వుంటుంది

దేశంలో బలమైన కార్మికవర్గ ఉద్యమం వుంటేనే సోషలిజంవైపు పురోగమనం త్వరితంగా సాగడం దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటుతరం కావడం సాధ్యమని ఆయన అన్నారు

అంతకుముందు మేయర్ టి జి దేశముఖ్ ప్రసంగించుతూ కార్మికోద్యమంలో రాజకీయ వివక్షతలు ఎంచరాదని అన్నారు

ఢిల్లీకి ప్రధాని రాక

బొంబాయి డిసెంబరు 27

బొంబాయి పట్టణంలో రెండు రోజులు గడిపిన అనంతరం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడనుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్ళారు. వారివెంట మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్‌కూడా వెళ్ళారు.

అంగారక గ్రహంపైన జీవరాశి

వాషింగ్టన్ డిసెంబరు 27

అంగారక గ్రహం మీద జీవరాసి ఉన్నదా లేదా అనే విషయాన్ని శోధించడానికి అమెరికా వచ్చే నవంబరులో అమెరికా రోదసీ నౌకలను ప్రయోగిస్తుంది

ఈ నౌకలలో అంగారక గ్రహ ఉపరితల ఉష్ణోగ్రతను కొలిచే పరికరాలను టెలివిజన్ కెమేరాలను అమరుస్తారు

శాంతి సౌహార్దాలతో గూడిన ప్రపంచ వ్యవస్థ

శ్రీ వినోబా ఉద్ఘాటన

సర్వోదయపురి డిసెంబరు 26

ఇంతవరకూ అఖిలభారత సర్వ సేవా సంఘంగా పిలవబడుతున్న సంస్థ ఇకనుంచి సర్వసేవాసంఘంగా వ్యవహరించ బడుతుందని నేడిక్కడ శ్రీ వినోబాభావే ప్రకటించారు

పేరు మార్పునకు సంబంధించిన క్రియాకలాపాలన్నీ పూర్తి అయ్యాక ఈ విషయం అధికారికంగా ప్రకటించబడుతుంది

సర్వసేవాసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ భావే ఈ విషయం వివరించారు సంఘం కార్యక్రమం ఒక్క భారతదేశానికే పరిమితం కాదనీ శాంతి సౌహార్దాలతో గూడిన ప్రపంచ వ్యవస్థను స్థాపించడం సంఘంయొక్క ఆశయమనీ జై జగత్ నినాదం అందుకేననీ అందుచేత ఇక ముందు దానిని సర్వసేవాసంఘం అనడమే సముచితమనీ ఆయన అన్నారు.

రష్యాకు అమెరికా గోధుమ అమ్మకం

వాణిజ్యశాఖ అనుమతి

వాషింగ్టన్ డిసెంబరు 26

4 కోట్ల డాలర్ల విలువగల అమెరికా గోధుమలను సోవియట్‌కు అమ్మేందుకు అనుమతిస్తూ అమెరికా వాణిజ్యశాఖ నేడు ప్రకటించింది

అంతకంటే వివరాలను ఏమీ ఆ వాణిజ్యశాఖ ప్రకటించలేదు

సమ్మె చేస్తామనడం సమాజవ్యతిరేకచర్యట

కేంద్ర త్రైపాక్షిక కమిటీ సమావేశంలో శ్రీ నందా బెదిరింపు

న్యూఢిల్లీ డిసెంబరు 26

తమ అధీన సంస్థలేవీ ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో పారిశ్రామిక ఒప్పందాన్ని ఉల్లంఘించకుండా శ్రద్ధ తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వోద్యోగుల పనివారల సంఘాలకు హోం కార్మికశాఖల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా హెచ్చరించినట్లు తెలుస్తుంది

దేశం ప్రస్తుతమున్న స్థితిలో సమ్మె చేస్తామని బెదిరించడం సమాజ వ్యతిరేక కార్యమని పారిశ్రామిక తగాదా విరమణ తీర్మానమూ క్రమశిక్షణ నిబంధనలూ సృష్టించిన మంచి వాతావరణాన్ని కలుషిత చేయడానికి ఎవరికీ అవకాశం కలిగించమన్నారు

క్రమశిక్షణ నిబంధనలను పరిశీలించడానికి అమలుజరపడానికి నియమించబడిన కేంద్ర త్రైపాక్షిక కమిటీ ఎదుట మాట్లాడుతూ ఆయన ఇలా అన్నారు:

చేసుకొన్న ఒప్పందాలను మేనేజిమెంట్లు అమలుజరపకపోవడం పారిశ్రామిక శాంతికి చాలా భంగకరం ఒప్పందం కుదుర్చుకొన్న పక్షాలు రెండింటిలో ఎవరు దానినిలక్ష్యంచేయకపోయినా వారికి సంబంధించిన కేంద్ర సంస్థలు వారితో అనుబంధాన్ని రద్దు చేసుకోవాలి

మొత్తంమీద క్రమశిక్షణ నిబంధనలు పారిశ్రామిక సంబంధాలను చాలవరకు చక్కబరచాయని త్రైపాక్షిక కమిటీ అభిప్రాయపడింది 1960 లో 9 21 లక్షల పని రోజులు సమ్మెలలో నష్టపడ్డాయి కాని 1962 లో 4 72 లక్షల పని రోజులు మాత్రమే నష్టపడ్డాయి

పారిశ్రామిక శాంతి రక్షణకు దేశరక్షణ చట్టంక్రిందగాక కార్మిక చట్టాలక్రింద చర్యలు తీసుకోవాలని శ్రీ నందా అన్నారు

ఐచ్ఛిక మధ్యవర్తిత్వం క్రమశిక్షణ నిబంధనలలో ముఖ్యమైన భాగమే నన్నారు. ఈ అవకాశాన్ని అత్యధికంగా వినియోగించుకోవాలనీ క్రమశిక్షణ నిబంధనలను ఆమోదించడం ఆమోదించకపోవడం ఈ ఐచ్ఛిక మధ్యవర్తిత్వాన్ని అంగీకరించడాన్నిబట్టి నిర్ణయింపబడాలనీ వైయక్తిక తగాయిదాలలో మధ్యవర్తి తీర్పు అంతిమ ఘట్టంకావాలనీ ఆయన అన్నారు

బొకారోలోని కేద్లా బొగ్గుగనిలో ఒప్పందాన్ని అమలు జరపక పోవడం గురించి విచారణకు ఒకకోర్టు ఆఫ్ ఎంక్వయిరీని నియమించాలని కమిటీ నిర్ణయించింది మాంగనీస్‌గనిలో వచ్చిన ఈ మాదిరితగవులో కార్మిక సహాయ మంత్రి శ్రీ జైసుఖ్ లాల్‌హాథీ మధ్యవర్తిత్వం నెరపుతారు

బొగ్గుగనులతోసహా పెక్కు గనులు చాలా భాగంగా ఇబ్బందులను సరిదిద్దుకొనేటందుకు అనుసరించవలసిన విధానాలను రూపొందించుకోనేలేదని కమిటీకి తెలిపారు తానువెంటనే ఈ విధానాలను రూపొందించేటట్లు తాను అనుబంధ సంస్థలకు ఆదేశాలు నివ్వవలసిందిగా శ్రీ హాథీ యజమానులకు కార్మిక సంస్థలకు విజ్ఞప్తిజేశారు.

సభ్యత్వాన్ని సరిచూచుకోవడంలోనూ, యూనియన్లను గుర్తించడం విషయంలోనూ జాగుజరగకుండా శ్రద్ధతీసుకోవాలనీ ఆయా పరిశ్రమల్లోవున్న యూనియన్లు అన్నింటికీ న్యాయం జరిగేలాచూడాలనీ శ్రీ హాథీ అన్నారు. సభ్యత్వ పరిశీలన గురించి ఇచ్చే ఒకటవ, రెండవ నోటీసుల మధ్య వ్యవధి రెండు నెలలకు లోపుగానే వుండాలన్నారు ఆ విషయంలోవున్న విభేదాలను పరిష్కరించుకోవేటందుకు జనవరిలో మరల సమావేశం జరగాలని శ్రీ నందా అన్నారు

(మా) లోకం

అదేమిటోయ్ ఈ దిలీప్ క్రాఫు, నువ్వూను?" అది కాదు బావా, కెన్నెడీ స్మారక చిహ్నం"

విశాలాంధ్ర

పులి మీద పుట్ర

అదనపు భూమి శిస్తు చట్టాన్ని రద్దుచేయాలనే ఆందోళన రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్నది

ఈ లక్ష్యసాధనకై సత్యాగ్రహం మినహా మరో మార్గంలేదని, కనుక అందుకు సన్నద్ధంకావాలని ప్రజల నుద్బోధిస్తూ ఐక్య కార్యాచరణ సంఘ నాయకులు రాష్ట్రంలో పర్యటిస్తున్నారు

సత్యాగ్రహానికి ప్రజానీకంనుండి పెద్ద ఎత్తున సన్నద్ధతకూడా వ్యక్తమౌతున్నది

ప్రజాభిప్రాయం ఈ రూపంలో వ్యక్తమౌతుండగా ప్రభుత్వం అదనపు శిస్తుచట్టాన్ని రద్దుచేసే విషయం ఆలోచించకపోగా, శిస్తుబకాయిల వసూళ్ళపేరుతో, రైతులనుండి కుప్పలలో ఉన్న ధాన్యాన్ని జప్తు చేయటం ప్రారంభించింది

ఇందుకు అదనపు సిబ్బందిని కూడా ఏర్పరచింది

తెలంగాణాలోని దేవరకొండ, మునగాల మొదలైన ప్రాంతాల నుండి, కృష్ణాజిల్లాకు చెందిన జగ్గయ్యపేట, గన్నవరం, గుడివాడల నుండి, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన తాడేపల్లిగూడెం మొదలయిన ప్రాంతాలనుండి, ఇంకా పలుచోట్లనుండి ఇట్టి వార్తలు వస్తున్నాయి

ప్రభుత్వం ఇలా చేయడం పూర్తిగా అన్యాయం శిస్తు బకాయీలు వసూలుచేయవచ్చు కాని ఈ బకాయిలలో హెచ్చు భాగం ధనికరైతాంగం, భూస్వాములనుండి ఉండగా, వారివద్దనుండి వసూలు చేయటానికి ఎట్టి ప్రయత్నంచేయక పేదరైతాంగం కుప్పలు నూర్చుకుంటున్న సమయంలో వారి ధాన్యాన్ని జప్తుచేయడం ఏమి న్యాయం ?

ఇలా చేయడంద్వారా రైతు తప్పనిసరిగా తన ధాన్యాన్ని అతితక్కువధరకు అమ్ముకోవలసి వస్తున్నది

సహకార సంఘాలుగాని, భూమి తనఖా బ్యాంకులుగానీ రైతులను వెంటనే ఆదుకొని రుణసౌకర్యం కలిగించగల అవకాశముందా అంటే అదీలేదు

పాతబకాయీల వసూళ్ళనేగాక ఈ సంవత్సరపు పన్నులో మొదటి కిస్తీ వసూళ్ళుకూడా అధికారులు ప్రారంభించారు

ఈ సంవత్సరం ఆంధ్రలో వచ్చిన వరదలఫలితంగా, పెక్కు జిల్లాలలో మెట్టపంటలు దెబ్బ తిన్నాయి కనుక మొదటికిస్తీ వసూళ్లను కొంతకాలంపాటు ఆపు చేయవలసిందిగా ప్రజలు విజ్ఞప్తులు పంపుకున్నారు గుంటూరుజిల్లాకు చెందిన సత్తెనపల్లి వంటి తాలూకాలనుండి నెల్లూరు జిల్లాకు చెందిన మెట్టప్రాంతాలనుండి శ్రీకాకుళం జిల్లా నుండి ఇట్టి విజ్ఞప్తులు ప్రభుత్వానికి చేయబడ్డాయి అయినా ప్రభుత్వం వినిపించుకోవటంలేదు

జనవరి నెలలో రైతుకు ధాన్యం చేతికి వస్తుంది వెన్వెంటనే అధికారులు శిస్తు వసూళ్ళకు పూనుకున్నట్లయితే రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవలసి వస్తుంది కనుక శిస్తు వసూళ్ళ గడువు పొడిగించ వలసిందిగా ప్రజలు ఆందోళన చేసిన ఫలితంగా తెలంగాణాకు సంబంధించినంతవరకు ఆగడువును మార్చి 15 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఒక ఉత్తర్వు చేసింది

కాగా అధికారులు పై ఉత్తర్వును ధిక్కరించి డిసెంబరులోనే తెలంగాణా ప్రాంతాలలో శిస్తు వసూళ్ళను, పాత బకాయీలను వసూలు చేయటానికి పూనుకుంటున్నారు ఈ విషయాన్ని రైతు నాయకులు ప్రభుత్వానికి తెలియజేస్తున్నారుకూడా ఐనా అధికారులు తమ వసూళ్ళ కార్యక్రమాన్ని సాగిస్తూనే ఉన్నారు

రైతాంగానికి కొద్దిపాటి సౌకర్యమైనా కలిగించే ఉత్తర్వులే అసలు స్వల్పం ఆ కొద్దిపాటి ఉత్తర్వులు కూడాఆచరణలో అమలు జరగటం లేదు

అదనపు శిస్తుభారంతో కృంగిపోతున్న రైతాంగంపై, పాత బకాయీల వసూళ్ళనీ, మొదటికిస్తీ వసూళ్ళనీ ఇలా దౌర్జన్యాలుచేయటం పూర్తిగా గర్హనీయం

ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు తమ మంత్రివర్గ బాధ్యతలను తగ్గించుకొని జిల్లాలలో ఎక్కువగా పర్యటించాలని నిశ్చయించుకున్నట్లు ప్రకటించారు

రైతాంగం ప్రతినిత్యం అనుభవిస్తున్న ఈ ఇబ్బందులు ఆయనకు తెలియవా? తెలిసి ఈ ఇబ్బందుల నివారణకు ఏమిచేస్తున్నట్లు?

అదనపుశిస్తుచట్టంద్వారా పన్నుల భారం విపరీతంగా పెరిగింది ఈ భారాన్ని రద్దుచేయాలని కోరుతూ అందుకు సత్యాగ్రహానికైనా సంసిద్ధమౌతున్న రైతాంగంపై పాత బకాయీల వసూళ్ళపేరుతో ప్రభుత్వం దౌర్జన్యాలు సాగించటం కేవలం కసితో చేస్తున్న పనిగా ఉంది ప్రజానీకంపై ఇట్టికసి వహించటం ప్రభుత్వానికే క్షేమంకాదు

కనుక పంట కళ్ళాలలోని ధాన్యాలను జప్తుచేయడంవంటి అత్యాచారాలను ప్రభుత్వం వెంటనే ఆపివేయవలసిందిగా అధికారులకు ఉత్తర్వు లివ్వాలని కోరుతున్నాం అదనపుశిస్తు చట్టం విషయంలో ప్రభుత్వం తన మొండివైఖరిని విడనాడి, ఆ చట్టాన్ని రద్దుచేయటం కూడా అవసరం

భారతతత్వ శాస్త్రజ్ఞుల 37 వ మహాసభ

పంజాబువిశ్వవిద్యాలయంలో గవర్నరుచే ప్రారంభోత్సవం

చండీగడ్ డిసెంబరు 26

మానవులను ఆందోళన పరుస్తున్న అణుయుద్ధ ప్రమాదం జాతివివక్ష, దారిద్ర్యం, ఆర్థిక వ్యత్యాసాలవంటి సమస్యలను గురించి తీవ్రంగా అధ్యయనంచేయవలసిందిగా పంజాబు గవర్నరు శ్రీపట్టంతానుపిళ్లైనేడుతత్వశాస్త్రజ్ఞులకు విజ్ఞప్తి చేశారు తత్వశాస్త్రం మనుష్యులను ఈ సమస్యలపై సాంఘిక కార్యాచరణకు పురికొల్పవలసి వుంటుందని ఆయన అన్నారు

శ్రీ పట్టంతానుపిళ్ళై ఇండియన్ భారతీయ తత్తవేత్తల కాంగ్రెస్ 37 వ మహాసభకు ప్రారంభోత్సవం చేశారు

పంజాబు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ జోషి స్వాగతోపన్యాసం ఇచ్చారు మహాసభ చర్చలలో పాల్గొనేనిమిత్తం ఎదేశాల నుండికూడా కొంతమందిప్రముఖపండితులువచ్చినందుకు ఆయన తన ఆనందాన్ని వ్యక్తపరిచారు

పంజాబు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రారంభమయిన ఈ మహాసభకు దేశంలోని అన్ని ప్రాంతాలనుండి దాదాపు 290 మంది ప్రతినిధులువచ్చారు

ఈ నాడు శాస్త్రీయ పరిశీలన వలనచేకూరిన విజ్ఞానాన్ని సమన్వయ పరచడం తత్వశాస్త్ర ప్రధాన కర్తవ్యమని డా జోషీ అన్నారు.

వారణాసి హిందూ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ టి ఆర్ వి మూర్తి మహాసభకు అధ్యక్షత వహించారు

ఐరాస సభ్యత్వం లేకపోయినా లెక్కలేదట

ద ఆఫ్రికా విదేశాంగమంత్రి ధోరణి

ప్రెటోరియా డిసెంబరు 26

ఐరాసలో దక్షిణాఫ్రికాకు సభ్యత్వమున్నా లేకపోయినా లెక్కలేదని పదవీ విరమణచేస్తున్న దక్షిణాఫ్రికా విదేశాంగమంత్రి ఎరిక్‌లో నేటి రాత్రి అన్నారు

ఐరాసలో దక్షిణాఫ్రికా ఉన్నా లేకపోయినా దక్షిణాఫ్రికాకు వ్యతిరేకంగా ఆఫ్రికా దేశాలు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉంటాయని ఆయన అన్నారు

ఆయనింకా ఇలా అన్నారు :

ఐరాస సర్వసభ్య సమావేశంలో నేను పాల్గొనటం వల్ల గడించిన అనుభవాన్ని బట్టి ఈ సంవత్సరం సమావేశంలో మా ప్రతినిధి వర్గం పొందిన అనుభవాన్ని బట్టి మేం వారికి కావలసిన ఎంత సమాచారం ఇచ్చినప్పటికి లేదా వారి ఆరోపణలకుతగు సమాధాన మిచ్చినప్పటికి ఏమీ భేదంలేదు అందుచేత ఐరాసకు మేం హాజరయినా కాకపోయినా తేడాలేదు అని ఎరిక్‌లో అన్నారు.

చౌ-ఎన్-లై ఆఫ్రికా సందర్శన

కొన్ని లక్ష్యాలను సాధించినట్లు ప్రకటన

అల్జీర్స్ డిసెంబరు 26

ఐక్యఅరబ్‌రిపబ్లిక్, అల్జీరియాలను సందర్శించడంతో కొన్ని లక్ష్యాలను తాను సాధించినట్టు చైనా ప్రధాని చౌ-ఎన్-లై నేటి రాత్రి అల్జీరియా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు తన పర్యటన ఈ రెండు ఉత్తర ఆఫ్రికా దేశాలతో చైనా సంబంధాలు బలపడడానికి ఎంతో దోహదం చేసిందని తాను విశ్వసిస్తున్నట్లుకూడ చౌ-ఎన్-లై అన్నారు.

గత 14 సంవత్సరాలుగా ఐరాసలో చైనాకు సభ్యత్వం లేకపోయినప్పటికీ దాని అభివృద్ధిని ఆటంకపరచటంలో ఐరాస విఫలమయిందనీ, అదే విధంగా మరొక 14 సంవత్సరాలపాటు ఐరాసలో చైనాకు సభ్యత్వం లేకపోయినప్పటికీ చైనా బలమైన దేశంగా రూపొందటాన్ని ఎవరూ అడ్డగించలేరని విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చౌ-ఎన్-లై అన్నారు

ఈ పత్రికాగోష్ఠికాక గత రాత్రి చౌఎన్‌లై ఇచ్చిన ఇంటర్వ్యూను తొలిసారిగా నేడు ప్రకటించారు

విప్లవ పోరాటాలను చేపట్టటానికి ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి అద్భుతమైన అవకాశాలను ఇస్తున్నదనీ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించే పోరాటంలో ఆసియా, ఆఫ్రికా దక్షిణ అమెరికా దేశాలు తమసొంత బలంపైనే ఆధారపడాలనీ చౌ-ఎన్-లై ఉద్ఘాటించారు

రోదసీ పరిశీలకు రష్యా ఉపగ్రహాలు

మాస్కో డిసెంబరు 26

సోవియట్ రష్యా 1964-65 సంవత్సరంలో ఉపగ్రహాలను రాకెట్లను 1957-58 సంవత్సరంకంటె ఎక్కువ సంఖ్యలో ప్రయోగిస్తుంది

ఈ సంవత్సరం సూర్యగోళంలో ప్రజ్వలనలు వుండవని అంచనా వేశారు రేడియో ధార్మికశక్తి కాస్మిక్ కిరణ ప్రభావం సౌర కుటుంబ విషయాలన్నీ తెలుసుకొనడానికి జరిపిస్తున్న స్పుత్నిక్‌ల ప్రయోగం కూడ జరుగుతుందని, అంతర్జాతీయ రోదసీ కమిటీ ఉపాధ్యక్షుడు నికోలాయి పుష్కావ్ తెలిపినట్లు 'టాస్' వార్తాసంస్థ తెలియజేసింది

భావ సమైక్యత సాధనలో విద్యా విధాన వైఫల్యం

అఖిలభారత విద్యా మహాసభలో డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు విమర్శ

బరోడా డిసెంబరు 28

జాతీయ భావ సమైక్యతను సాధించటంలో విద్యావిధానం పూర్తిగా విఫలమయిందని, ముఖ్యంగా దీనికి కారణం విభిన్న భాషలమధ్య ప్రజలమధ్య పరస్పర సంబంధాలను నెలకొల్పే భాషను రూపొందిచటంలో విఫలమవటమేనని, 38 వ అఖిల భారత విద్యామహాసభ అధ్యక్షోపన్యాసంలో ప్లానింగ్ కమిషన్ సభ్యులు డాక్టరు వి కె ఆర్ వి రావు వక్కాణించారు

భారతదేశం లాంటి బహుభాషా దేశంలో ప్రతి వ్యక్తి తన మాతృ భాషను నేర్చుకోవటమే చాలదని దేశ ప్రజలందరూ అర్థం చేసుకొనే మరొక భాషను కూడ నేర్చుకోవాలని ఆయన అన్నారు

స్వాతంత్ర్యం పొంది 16 సంవత్సరాలూ, ఆర్థిక సాంఘిక పథకాలను చేపట్టి 12 సంవత్సరాలూ గడచినప్పటికీ వయోజన విద్యను సాధించలేక పోయామనికూడ ఆయన పేర్కొన్నారు

అన్ని ప్రయోజనాలకు ఉపయోగపడేలా బహుభాషా ప్రజలను కలిపే భాష మనకులేదు కనీసం ప్రాథమిక విద్యనైనా దేశ వ్యాపితంగా సాధించే లక్ష్యాన్ని మనం చేరుకోలేకపోయాం అని శ్రీ రావు అన్నారు

మొట్టమొదటగా మనం సాధించవలసింది వయోజన విద్య అన్నిప్రాంతాలమధ్య సంబంధాలకు ఉపయోగపడేభాషను రూపొందించటం విద్యావంతుల సేవను సక్రమంగా ఉపయోగించుకోవటంవల్ల రెండుమూడుసంవత్సరాలలో వయోజన విద్యను సాధించాలి దీనికై ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రభుత్వోద్యోగులను ఉపయోగించుకోగలమని శ్రీ రావు అన్నారు

ఈ విషయంలో ఇతరదేశాలు తమ లక్ష్యాలను సాధించాయి భారతదేశానికి కావలసిందల్లా సాహసం దూరదృష్టితోకూడిన కార్యక్రమమే

హిందీని వివిధ ప్రాంతీయభాషల లిపిలో బోధించాలని ఆయన అన్నారు

భారతదేశానికి ఒకే బోధనాభాష ఉండి ఆ భాషే అన్ని ప్రాంతాలమధ్య సంబంధాలను ఉపయోగపడే భాషగా ఉంటే జాతీయసమైక్యత అభివృద్ధి ఎంతగానో బలపడేదని డాక్టరు రావు అన్నారు

బోధనా భాషగా ఇంగ్లీషు స్థానే భారతీయ భాషలను ప్రవేశపెట్టడానికి ఇంకా ఏమాత్రం జాప్యం కూడదని కూడ ఆయన ఉద్ఘాటించారు

దేశంలో నైతిక వాతావరణాన్ని మెరుగుపరచడం గురించి చర్చించేందుకు హోంమంత్రి శ్రీ నందా సాంఘిక, మత సంస్థల సమావేశం ఒకటి జరుపుచున్నారు

ప్రభుత్వ అవకతవక విధానమే పంచదార కరువుకు కారణం

చుక్కలంటే పంచదార ధర దానితోపాటు కొరత దేశంలో తీవ్రఆందోళనకు కారణమవుతున్నది

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన కొత్త పద్ధతి రేషన్‌విధానం మరింత ఆందోళన కలిగిస్తున్నది కుటుంబ అవసరాలనుబట్టి గాక ఆదాయాన్నిబట్టి పంచదారను పంపిణీచేస్తామని యు పి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది ఈ విధానాన్ని ప్రతిఘటించకుండా వదిలిపెడితే అదే పద్ధతిని ఇతర రాష్ట్రాలుకూడా మొదలుపెట్టవచ్చు

దేశంలో పంచదార ధర విపరీతంగా పెరిగిందనడానికి ఈ క్రింది పట్టీ చూస్తే స్పష్టంగా తెలుస్తుంది

(1952-53 లో ధర 100 పాయింట్లు)

1959-60	— 116 0
1960-61	— 120 0
1961-62	— 143 0
1962-63	— 158 0
1963 జూన్	— 193 0
1963 ఆగస్టు	— 194 0
1963 అగస్టు	— 200 0
1963 నవంబరు 2	— 214 7

(కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారు ప్రకటించిన ధరల బులిటన్ ఆధారంగా)

అత్యంత పెద్దపరిశ్రమ

ధరలు ఈ విధంగా అంతులేకుండా పెరుగుతున్నా, ప్రణాళిక మధ్యంతర సమీక్షలో పంచదార కరువు గురించి చర్చించనేలేదు జనవరిలోనే పంచదార కొరత కన్పించింది అంటే ప్రణాళిక మధ్యంతర సమీక్ష ఇంకా 11 నెలలకు జరుగుతుందనగా పంచదార కరువు ప్రారంభం అయ్యింది

ఈ కొరతకు కారణమేమని ప్రభుత్వం చెబుతున్నది ?

అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి పెరగలేదట పంచదార ఉత్పత్తి కవసరమైన చెరకు లక్ష్యంగాక, బెల్లం, ఖండసారి ఉత్పత్తికి మళ్ళించటం జరిగిందట అంతేగాక వాడకం పెరగటం ధరల పెరుగుదలకు మరో కారణమట

దేశంలో పంచదార పరిశ్రమ పెద్ద పరిశ్రమలలో ఒకటి ఆ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్యనుబట్టి చూచినా పెట్టుబడులను బట్టి చూచినా ఇది నిజం రెండవ ప్రణాళిక కంటే ముందే ఈ పరిశ్రమ దేశంలో సుస్థిరమయ్యింది.

మూడవ ప్రణాళికను రూపొందించేటప్పుడు కూడా ఈ పరిశ్రమ ఉత్పత్తిలక్ష్యాన్ని 1959 లో పునరుద్ధరించారు 1960-61 లో ఈ పరిశ్రమ ఉత్పత్తి శక్తి సంవత్సరానికి 22 లక్షల 5 వేల టన్నులు తన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరడంలో ఈ పరిశ్రమ అవస్థపడుతున్నదని ప్రభుత్వం ఎంత నిరాశను వ్యక్తంచేసినా ఏదో మేరకు దేశంలో ఉత్పత్తి పెరిగిందేగాని తరగలేదు

ఈ క్రింది పట్టీని చూస్తే ఈ విషయం ధృవపడుతుంది

పంచదార ఉత్పత్తి

సీజను నవంబరు-డిసెంబరు	ఉత్పత్తి లక్షల టన్నులలో
1955-56	18 6
1956-57	20 3
1957-58	19 8
1958-59	19 2
1959-60	24,2
1960-61	24 7

(పారిశ్రామికాభివృద్ధి విషయమై ప్రణాళికా సంఘం లెక్కల ఆధారంగా)

మూడవ ప్రణాళికలో 35 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తి పెరుగుతుందని అంచనా ఈ లక్ష్యం సాధించటం సాధ్యమేనని ప్రణాళికా మధ్యంతర సమీక్షలో స్పష్టపరిచారు ప్రస్తుతం ఈపరిశ్రమ నడకనుచూచిన తర్వాతే ఈ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు, 1961-62లో ఉత్పత్తి27లక్షల టన్నులు కాగా, 1962-63లో అది 23 లక్షల టన్నులే ఉంది 1962-63 లో ఉత్పత్తి లక్ష్యం 25 లక్షల టన్నులు అంటే దాదాపు లక్ష్యాన్ని చేరుకోవటం జరిగిందన్నమాట 1963-64 లో ఉత్పత్తి 33 లక్షల టన్నులుంటుందని మధ్యంతర ప్రణాళికా సమీక్షలో వెల్లడించారు

చెరకు ఉత్పత్తి చెప్పినంత ఎక్కువగా ఏమీ పడిపోలేదు ఈక్రింది పట్టీచూస్తే ఈ విషయం బోధపడుతుంది

చెరకు ఉత్పత్తి

	వేల టన్నులలో
1955-56	6,979
1960-61	10 447
1961-62	9 984
1962-63	9 228
1965-66 (అంచనా)	9 963

(ప్రణాళిక మధ్యంతర సమీక్ష ఆధారంగా)

ఏమయినా ఈ విషయంలో ఇంకా మంచి ఫలితాలు వస్తాయని ఆశించవచ్చు ప్రపంచంలో పంచదార పండించే భూమి విస్తీర్ణంలో 33 శాతం భారతదేశంలోవుంది భారతదేశంలో సాగయ్యే భూమిలో 3 శాతం పంచదార ఉత్పత్తికి వినియోగపడుతున్నది చెరకుపండే భూమి మొత్తం విస్తీర్ణంలో ఉత్తరప్రదేశ్‌లోనే 60 శాతం వుంది పంచదార పంటవల్ల వస్తున్న లాభాల దృష్ట్యా ఈ మధ్య రైతులు దానిని పండించడానికి ముందుకు వచ్చినా ఇప్పుడా హుషారుకొంత తగ్గింది ప్రభుత్వం అవలంబిస్తున్న విధానమే ఇందుకు కారణం 1962-63 1963-64 మధ్య చెరకుపండించే భూమి విస్తీర్ణం 14 శాతం మాత్రం పెరుగుదల వుంటుందని అంచనావేస్తున్నారు.

ఎకరము 1 కి దిగుబడి

దిగుబడి విషయం వచ్చేసరికి ప్రపంచంలోకల్లా భారతదేశంలో సరాసరి దిగుబడి అతి స్వల్పంగాఉంది. ఎకరం 1 కి దిగుబడి 1 3 నుండి 1 4 టన్నులువుండగా జావా హవాయిలో 6 5 టన్నులు వుంది

సాంకేతికాభివృద్ధి వల్ల ఈ పరిస్థితిని ఖచ్చితంగా మెరుగుపరచవచ్చు వాతావరణ పరిస్థితులు కూడా ఇందుకు కొంతవరకు కారణం అధునాతన సాంకేతిక పద్ధతుల నుపయోగించటంవల్ల ఉత్తరప్రదేశ్‌లో 10 లేక 12 టన్నుల దిగుబడిని 75-80 టన్నులకు పెంచవచ్చని ఋజువయ్యింది.

చెరకును రైతులు బెల్లం ఖండసారి చెక్కర ఉత్పత్తికి మళ్ళించటం పంచదార ఉత్పత్తి పడిపోవడానికి ఒక కారణం అయితే కావచ్చు కాని ఇందుకు ప్రధాన కారణం ప్రభుత్వం నిర్ణయించిన ధరల విధానమే

పంచదారకు బదులు బెల్లం వాడకం ఎలాగూ తప్పదు గనుక పంచదారకొరతవల్ల బెల్లంధర పెరిగింది మిల్లుగేటువద్ద మణుగు 1కి రు 1 62 నపై సీజన్‌వద్ద రు 1-50 నపై ధర తన చెఱకుకు రైతుకు లభ్యమవుచుంటే బెల్లంతయారు చేయడానికి అమ్మితే మణుగు 1కి రు 2-44 నపైలు లభ్యమవుతున్నది.

తర్వాత ప్రభుత్వం తన ధరల విధానాన్ని మార్చుకొన్నది బెల్లం ఉత్పత్తి పోటీ బాగా ఉన్నచోట మణుగు 1 కి రు 2 లు, ఆ పోటీ తీవ్రంగా లేనిచోట రు 1-75 పైసలు నిర్ణయించింది. ఈ విధానంవల్లకూడా చెఱకు ఉత్పత్తిదారుకుమణుగు 1 కి 0-44 పైసలు నష్టం వస్తున్నది. స్వల్పంతేడాగా దీనిని తోసివేయడానికి వీలయ్యేదికాదు

శ్రీ హెచ్. సింగ్

అంతులేని లాభాలు

ఈ ధరల నిర్ణయమైనా తాత్కాలికమేనని ప్రభుత్వం అంటున్నది చెరకు ఉత్పత్తిదార్ల విషయంలో ఒక నిర్దిష్టమయిన సక్రమమయిన విధానం లేకుండా ఈ సంక్షోభం పరిష్కారం కాదు ఈ పరిశ్రమాధిపతుల అంతులేని లాభాలను కాస్త అదుపులోపెట్టి పంచదార ఉత్పత్తిదార్లకు తగు ఉత్సాహాన్ని ప్రభుత్వం ఇవ్వాలి

అవకతవకలతోనిండిన తప్పుడు ధరల విధానంతోపాటు, మూడవ ప్రణాళికలో ఉత్పత్తి శక్తినికూడా ఎక్కువ పెంచలేదు ఉత్పత్తి శక్తిని పెంచడానికి ఇంకా ఫ్యాక్టరీలు కావాలి

విదేశీ మారకం కొరతపేర అవసరమయిన యంత్రాలను దిగుమతి చేసుకోనీయకుండా ఆటంకం పెట్టడం జరుగుతున్నది

ప్రభుత్వం అనుసరించే ఈపద్ధతి ఎగుమతులను ప్రోత్సహించాలనే విధానానికి అనుగుణంగా లేదు

ఈ సందర్భంలో ఒక విషయాన్ని మనం జ్ఞాపకముంచుకోవాలి, తేయాకు, ప్రత్తి జనపనార వస్తువుల తర్వాత ఎక్కువ విదేశీ ద్రవ్యాన్ని, 1959 లో పంచదార పరిశ్రమ మనకు సమకూర్చింది. 1961-62 సంవత్సరంలో 3,33 లక్షల మెట్రిక్ టన్నుల పంచదార విదేశాలకు ఎగుమతి అయ్యింది '63 లో 4 3 లక్షల టన్నుల పంచదార ఎగుమతిచేయాలనేది ప్రణాళికా లక్ష్యం 1963 జూన్‌వరకూ 3 32 లక్షల టన్నులు ఎగుమతి అయ్యింది, ప్రపంచ మార్కెట్టులో పంచదార రేటు పెరగటం మన పరిశ్రమకు లాభదాయకమని అనుకోవచ్చు ప్రపంచ పంచదార మార్కెట్టులో ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా మన పరిశ్రమ ఎటువంటి దెబ్బ తినటంలేదు అంతర్జాతీయ మార్కెట్టులో వచ్చే సంక్షోభాన్ని తట్టుకోవడానికి మన దేశీయ మార్కెట్టు ఒక కవచంగా ఉపయోగపడుతున్నది

పంచదార పరిశ్రమకవసరమయిన యంత్రాలు కూడా చాలావరకు దేశంలోనే తయారవుతున్నాయి విదేశమారకాన్ని పెద్ద ఎత్తున ఖర్చు పెట్టకుండానే మన ఉత్పత్తి శక్తిని పెంచవచ్చు

పెరుగుతున్న వినియమం

గత దశాబ్దంలో పంచదార వాడకం పెరిగింది జనాభా పెరగటం ఇందుకు ఒక కారణం దానితోపాటు ప్రజల అలవాట్లుకూడా మారాయి 1951-52 లో 10 98 లక్షల టన్నుల వాడకం 1955-56 నాటికి 19 72 లక్షల టన్నులకు 1960-61 నాటికి 21 27 లక్షల టన్నులకు పెరిగింది. 1961-62 లో 25 8 లక్షల టన్నుల వినిమయంకాగా, 1962-63 లో 26 లక్షల టన్నులు వుంటుందని అంచనా

పంచదార పరిశ్రమకు ప్రభుత్వం రక్షణ కల్పించుచున్నదృష్ట్యా ప్రభుత్వమేలేక పంచదారసిండికేటో ఒకరకమయిన ధరలవిధానాన్ని నిర్ణయించాలి పంచదార వినిమయావసర వస్తువు గనుక కొరత వున్నప్పుడు ప్రభుత్వం ముందుకు వచ్చి ధరలను కంట్రోలు చేయడానికి పంపిణీ చేయడానికి పూనుకోవాలి

1942 ఏప్రిల్‌కు పూర్వం మార్కెట్టు పరిస్థితులనుబట్టి జావా పంచదార ధరను దృష్టిలో వుంచుకొని భారతీయ పంచదార సిండికేటు ఇక్కడ పంచదార ధరను నిర్ణయిస్తూ వుండేది 1942 లో రక్షణ చట్టం క్రింద బ్రిటిష్ ప్రభుత్వం కంట్రోలు ఆర్డరును జారీచేసింది ఈ చట్టం క్రింద పంచదార పంపిణీ, ఉత్పత్తి అన్నింటినీ ప్రభుత్వం కంట్రోలుచేసేది ఫ్యాక్టరీ వద్ద ధరను ఆయా పరిస్థితులనుబట్టి నిర్ణయించింది 1942లో మణుగు రు 13 లు వుంటే, 1947 నాటికి రు 20-37 పైసలకు పెంచింది స్వాతంత్ర్య సముపార్జనానంతరం 1947 లో కంట్రోలు ఎత్తివేశారు 1949 ఆగస్టు 31వరకు కంట్రోలు లేదు

కంట్రోలు ఎత్తివేయటంతో ధరలు చుక్కలంటుతున్నాయి అందువల్ల తిరిగి కంట్రోలు విధించవలసి వచ్చింది ఫలితంగా 1949-50 సంవత్సరంలో పరిమిత మయిన కంట్రోలు విధించవలసి వచ్చింది 1952-53 నుండి 1956 57 లోగా పంచదార ఉత్పత్తి పెరగటం వల్ల ప్రభుత్వం కంట్రోళ్ళను సడలించింది కొద్దిపాటి నిల్వల మీదగాక మిగితానిల్వలపై కంట్రోళ్ళు రద్దుచేసింది తిరిగి ధరలు పెరిగాయి ఫలితంగా 20శాతం నిల్వలపై ప్రభుత్వం తిరిగి కొన్ని నిబంధనలు పెట్టింది మణుగు 1కి రు 27-12 నపైలకు పంపిణీ చేయాలని నిర్ణయించింది ఏమయినా 1954-57 మధ్య ఫ్యాక్టరీగేటువద్ద ధరలను నిర్ణయించలేదు

టారిఫ్ కమిషన్

పంచదారను విదేశాలకు ఎగుమతి చేయాలని ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించటంలో తిరిగి ధరలకంట్రోలుఅవసరమయింది ప్రభుత్వ నిర్ణయం బయటకు రావటంతో ధరలు పెరగటం ప్రారంభించాయి ఫ్యాక్టరీ గేటువద్ద ధరను నిర్ణయించడానికి టారిఫ్ కమిషన్ నియామకం జరిగింది ఉత్పత్తి ఖర్చులనుబట్టి ఫ్యాక్టరీవద్ద ధర నిర్ణయం అయింది ఏమయినా ఒకే రకం ఉత్పత్తి ఖర్చును ఆమోదించలేదు అలా ఒక రకం ఉత్పత్తి ఖర్చును నిర్ణయించటంవల్ల వెనుకబడిన ప్రాంతాలలోని ఫ్యాక్టరీలు దెబ్బతింటాయని టారిఫ్‌కమిషన్ ప్రకటించింది

ఉత్పత్తి ఖర్చులు పెరిగాయనే కుంటి సాకుతో మిల్లు యజమానులపట్ల ఎక్కడలేని ఔదార్యాన్ని ఒలకబోస్తూ, అమ్మకం ధరలో 12 శాతం పెరిగిన ఖర్చుక్రింద తీసివేయాలని టారిఫ్ కమిషన్ సిఫారసు చేసింది

ఫ్యాక్టరీ గేటువద్ద ధరలను 1958 లో నిర్ణయించి 1960-61 వరకూ అదే పద్ధతిని కొనసాగించారు

తర్వాత శ్రీ యస్ కె పాటిల్ ఆధ్వర్యాన పంచదారధరలపైనా పంపిణీపైనాఉన్న అన్ని రకాల కంట్రోళ్ళను రద్దుచేశారు ఉత్తర ప్రదేశ్, బీహార్ పంజాబ్ రాష్ట్రాలలో అప్పటి వరకూ అమలులోవున్న ఫ్యాక్టరీవద్ద ధరను నిర్ణయించేపద్ధతిని రద్దుచేశారు వివిధరాష్ట్రాల మధ్య పంచదార రవాణాపైగల ఆంక్షలను ఎత్తివేశారు. పంచదార పరిశ్రమ అభివృద్ధి పేరుతోనే ఈ పనిని వారు చేశారు.

తిరిగి కరువు

తరువాత, ఫ్యాక్టరీలలో నిల్వలు పెరిగిపోయాయి ధరలస్థిరీకరణ కని ప్రభుత్వం పూనుకున్నది 1961 లో పంచదార ఉత్పత్తి స్థిరీకరణచట్టాన్ని తీసుకువచ్చి 1960-61 ఉత్పత్తిలో 90 శాతం మాత్రమేఆయామిల్లుల ఉత్పత్తిగావుండాలనిప్రభుత్వంనిబంధనలను పెట్టింది తమకు కేటాయించిన కోటానుమించి ఉత్పత్తి చేసిన సంస్థలపైన ఎక్సైజు డ్యూటీని అదనంగా విధించింది

దీనితో 1963 లో పంచదార కరువు తిరిగి మళ్ళీ వచ్చింది. తిరిగి ప్రభుత్వం కంట్రోళ్ళను విధించింది 1963 ఏప్రిల్‌లో అన్ని రాష్ట్రాలలోనూ ఫ్యాక్టరీవద్ద పంచదార రేట్లను నిర్ణయిస్తూ ఒక ఆర్డరును జారీచేసింది ఆర్డరు ప్రకారం వివిధ ఆ రాష్ట్రాలలో ఈవిధంగా ధరలువున్నాయి :

రాష్ట్రం పేరు	క్వింటాల్ బస్తా పంచదార ధర
యు. పి : ఉత్తర బీహార్ :	
దక్షిణ బీహార్, పంజాబు రాజస్థాన్ మధ్యప్రదేశ్,	రు 108-50 నపై
ఆంధ్ర ప్రదేశ్	రు 109-80 నపై
పశ్చిమ బెంగాల్, మద్రాసు, మైసూరు, కేరళ, పాండుచ్చేరి	రు 111-20 నపై
గుజరాత్	రు 112-50 నపై
అస్సాం	రు 113-35 నపై

టారిఫ్ కమిషన్ సిఫారసులను ఆధారంగా చేసుకొని, ఆయా ప్రాంతాలలోని ఉత్పత్తి ఖర్చులనుబట్టి ఫ్యాక్టరీవద్ద ధరలను నిర్ణయించామని అప్పటి ఆహారమంత్రి పాటిల్ ప్రకటించారు దీనివల్ల బీహార్ యు పి లలో ధర 7 82 రూ॥ లకు పెరిగింది బెల్లం ఖండసారి చక్కెర ఉత్పత్తిపై ఆంక్షలు పెట్టడంవంటి చర్యలనుకూడా తీసుకున్నారు ధరలను అదుపులో పెట్టేందుకని పంచదార నిల్వలపై రిజర్వుబ్యాంకు అప్పులను ఆపుచేసింది

కాని ఈ చర్యలన్నీ పంచదార ధరలను పెరగకుండా ఆపుచేయలేకపోయాయి.

అవకతవక వ్యవహారాలు

పంచదార విషయంలో ప్రభుత్వ విధానం ముఖ్యంగా ధరల విధానం పూర్తి అవకతవకలతో సాగింది. పంచదార వినియోగం క్రమంగా పెరుగుతున్న మనదేశంలో ఉత్పత్తి పెరగకుండా 1960 - 61, 61 - 62 సంవత్సరాలలో ప్రభుత్వం ఎందుకు ఆంక్షలు పెట్టిందో ఎవరికీ అర్థంకాదు చెరకుఉత్పత్తిపై దీని చెడు ప్రభావం దీర్ఘకాలం పని చేస్తుంది. చెరకు మార్కెట్టుపై ఆంక్షలు పెట్టినందువల్ల రైతు తన పంటను మార్చివేస్తాడు గత కొద్ది సంవత్సరాలుగా చెరకు పండించే విస్తీర్ణం బాగా పెరగకపోవటమే యిందుకు తార్కాణం

ప్రభుత్వం ఆర్డర్ల పుణ్యమా అని బయటి మార్కెట్టులో లభ్యమయ్యే ధరకంటే చెరకుకు ప్రభుత్వం నిర్ణయించిన ధర చాలా తక్కువగా వుంది.

ప్రస్తుతం కంట్రోళ్ళ మధ్య బ్రతకటం కష్టమని పంచదార మిల్లు యజమానులు కాకిగోల చేస్తున్నారు. సప్లయి డిమాండ్ పరిస్థితులను అవకాశంగా తీసుకొని విపరీత లాభాలు గుంజాలని వీరికోర్కె. పరిస్థితులు బాగుండనప్పుడు సప్లయి డిమాండ్ పరిస్థితులను అవకాశంగా తీసుకొని ఆపరిశ్రమ పొందుతులాభాలు తీయరాదని ఎవరైనా అడగవచ్చు తమకు చెడురోజులువచ్చినప్పుడు ప్రభుత్వ ధరల స్థిరీకరణవిధానంపేర వినిమయదారులపై అదనపు భారాన్ని నెట్టాలని మంచిరోజులు వచ్చినపుడు లాభాలన్నీ తామే స్వాహా చేయాలని కోరటం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి

ఫ్యాక్టరీవద్ద నిర్ణయించే ధరలలో తాము క్రొత్తగా నెలకొల్పిన యంత్రాల ధరలు పెట్టుబడులూ అన్నీ కలిపి రావాలని టారిఫ్ కమిషన్‌ముందువీరుకోరారు తమలాభాలలో 12శాతం అందుకు మినహాయించాలని బహిరంగంగా వీరు గోలపెడుతున్నారు. ఈ మధ్య ఎస్ కె పాటిల్ మహాశయునికి సన్మానంజేస్తూ మిల్లు యజమానుల ప్రతినిధి దీనినే పునరుద్ఘాటించారు అలా చేయడానికి ప్రభుత్వం వెనుదీయనట్లు కన్పిస్తున్నది

మధ్య దళారీలు

పంచదార కొరతకు మధ్యదళారీల పాత్ర కొంత కారణం కృత్రిమ కొరతను వీరు సృష్టిస్తున్నారు

పంచదార మార్కెటులోకి రావాలంటే ఎంతమంది చేతులుమారాలో చూస్తే ఆశ్చర్యం వేస్తుంది అమ్మకంఏజెంటు హోల్‌సేల్ ఏజెంటు బ్రోకరు చిల్లరవర్తకుడు యిలా అనేకమంది చేతులు మారితేగాని పంచదార మనకు దక్కదు. ప్రతిస్థాయిలోనూ 3 లేక 4 శాతం వాళ్లకు లాభం పోవాలి, ఈలాభం వారు పెట్టిన పెట్టుబడులు. అద్దెలు వగైరా ఖర్చులుమినహాయించగా రావలసిన శాతం అని గుర్తించుకోవాలి పంచదార కొరత వీరు జేబులు నింపుకోవడానికి మంచి అదునని వేరే చెప్పనక్కరలేదు,

ఈ రంగంలో ప్రభుత్వ విధానం ఎందుకూ పనికిమాలినదిగా తయారయ్యింది. ప్రభుత్వం అవలంబిస్తున్న పనికిమాలిన ధరల స్థిరీకరణ విధానం కారణంగానూ ఎందుకూ కొరగాని కంట్రోలు విధానంలో వినిమయదారు సంతృప్తి పడవలసి వస్తున్నది బెల్లం చట్టా వ్యాపారాన్ని నిషేధిస్తూ చర్యలుతీసుకున్నా పంచదార రవాణాకు ఎక్కువవేగన్లను కేటాయించినా టోకు వ్యాపారులకు లైసెన్సు పద్ధతిని ప్రవేశపెట్టినా, పంచదార ఫ్యాక్టరీలకు ఎక్కువగా చెరకును సప్లయి చేసేందుకని, బెల్లం, ఖండసార చక్కర తయారీపై ఆంక్షలు పెట్టినా పంచదార ధరలపై వీటి ప్రభావం ఏమీకనపించటంలేదు

ఇన్ని చర్యలు తీసుకున్నా ఇటీవలి మాసాలలో పంచదార ధర అపరిమితంగా పెరిగింది ధరలు పడిపోయే సూచనలుకనపడగానే స్థిరీకరించేందుకని త్వరపడే ప్రభుత్వం ధరలను అదుపులోపెట్టలేక పోవటంవిచిత్రం ప్రభుత్వం అవలంబించేవిధానంలో సమూలమైన మార్పులు రావటం అవసరం

ఆయా సీజన్‌నుబట్టి విధానాలను మార్చుకొనటంగాక దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వ విధానాలు వుండాలి

అందులో పంచదార పరిశ్రమకు విపరీత లాభాలు వస్తుండగా ఆ విధానం వినిమయదార్లకు సౌకర్యాన్ని కలిగించేదిగా వుండాలి కాని, పంచదార గుత్త వ్యాపారులు అధికారంలోవున్న పార్టీ జేబులు నింపుతూండగా ఈ కోర్కె కోరటం సమంజసం కాదేమో ?

(మైన్ స్ట్రీం డిసెం 21)

రాజస్థాన్ గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్ 74 వ జన్మదినోత్సవం నేడు జయపూర్‌లో జరిగింది. అధికార, అనధికారులు ఆయనను కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలను అందజేశారు

యు. పి. సంధానక కమిటీ సమావేశ వైఫల్యం

ముఖ్యమంత్రి శ్రీమతి కృపలాని గైరుహాజరు

లక్నో డిసెంబరు 26

కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారు ఉత్తరప్రదేశ్‌కై నియమించిన సంధానక కమిటీవారు నేడిక్కడ సమావేశమై ఎటువంటి నిర్ణయము తీసుకొనలేక పోయారు, ప్రభుత్వ ప్రతినిధులు గైరుహాజరయ్యారు

ప్రభుత్వ పనివిధానాన్ని మెరుగుపరచడానికి, ప్రభుత్వానికి కాంగ్రెసు సంస్థకు మధ్య సమొధ్య నెలకొల్పడానికి ఈ కమిటీని నియమించారు.

సమావేశంలో ఫైజాబాద్ జిల్లా పరిషత్తు వ్యవహారాలు చెరకు పంచదార ఉత్పత్తి వినిమయం సమస్యలను చర్చించామని కమిటీ ప్రతినిధి తెలియచేస్తున్నారు మద్యనిషేధం, తదితర సమస్యలను గూడా చర్చించారట

సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్, ఆయన నియమించిన శ్రీ మోహనలాల్ గౌతమ్ శ్రీ షానవాజ్‌ఖాన్ గారలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలాని, ఆమె నియమించిన శ్రీ ముజఫర్ హసన్, శ్రీ బనారసిదాస్ గారలు, కేంద్ర పార్లమెంటరీ బోర్డు ప్రతినిధులు గైరుహాజరయ్యారు. ఈ రోజున మాకు పనివున్నదని ముఖ్యమంత్రి కార్యదర్శి లేఖవ్రాశారు

శ్రీ జైన్ పత్రికలవారితో ఇలా అన్నారు : 'ముఖ్యమంత్రి ఆమె నియమించిన ప్రతినిధులు ఒకే సమయంలో పని తొందరలో వుండడం వింతగా వున్నది అని అన్నారు.

సంస్కృతీ చరిత్ర

(5 వ పేజీ తరువాయి)

పరిస్థితులవలననే ఒక దానిపై ఒకటి ప్రభావంకలిగించుకుంటూ, మొగల్ సామ్రాజ్యపు దశలో ఉచ్ఛదశకువచ్చాయి రెండుపక్షాలకు మధ్య పైకి మాత్రమే కనపడే తేడాలదశకు అభివృద్ధి చెందాయి, హిందూ సమాజంపై ఇస్లాం ప్రభావమూ, తద్విరుద్ధము, ముస్లింలపై హిందూ సంస్కృతి, తత్వశాస్త్రముల ప్రభావం ఎంత ఎక్కువగా వున్ననంటే ఉభయ మతాలకు చెందిన ఛాందసులకు అది ఎంత రుచించక పోయినప్పటికీ, అది తగ్గిపోవడమంటూ లేకపోయింది

సాంస్కృతిక సమ్మేళనం భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ స్వరూపాలను తీసుకున్నది కాని దాని వెనుక వున్న సూత్రం దాదాపు అన్ని ప్రాంతాలలోనూ ఒకటే. మధ్యయుగాల సాంఘిక చరిత్రను ఇంకా లిఖించవలసివున్నది అయితే, అది లిఖించిన తరువాత కళలు వాస్తు శాస్త్రం చిత్రలేఖనం, దుస్తులు వేడుకలు వగైరా పైకి కనపడే కళమైన అన్నిరకాల ప్రజలమధ్య వున్న సాన్నిహిత్యం నిత్యజీవితంలోని ఆహారం వస్త్రధారణ, ఇతర గృహకృత్యాలలోను కనపడుతుందని తెలుసుకొనగలము

భాషా విషయంలో ఒక కొత్త జాతీయం ఏర్పడింది దీనినే 'హిందూస్తానీ అని ఇంగ్లీషు వారు పిలిచారు భారతదేశంలోని చాలా భాగాలలో సంభాషణకు ఈ భాష సాధనమవుతున్నది

ఇవి అన్నీ ఇలా ఉన్నప్పటికీ, ప్రతి ప్రాంతానికి స్వంత వ్యక్తిత్వం అంటూవుంటున్నది ఈ వ్యక్తిత్వాన్ని అట్టిపెట్టుకుంటూనే 1857 లో సిపాయిల తిరుగుబాటు జరిగేనాటి వరకు ఒక సంస్కృతీ సమైక్యతకు తోడ్పడుతూనే వచ్చాయి అని ఆయన అన్నారు

మధ్యప్రదేశ్ గని కార్మికులకు నిరుద్యోగ ప్రమాదం

20 వేలమంది జీవన భృతి కోల్పోయే పరిస్థితి

ఇండోర్ డిసెంబరు 27

మధ్య ప్రదేశ్‌లోని, చంద్‌వారా జిల్లాలోవున్న బొగ్గుగనుల యజమానులు, తమ గనులలో వారానికి పని రోజులను ఆరునుండి నాలింటికి తగ్గించటంవల్ల, 20 వేలమంది కార్మికులు నిరుద్యోగానికి గురయ్యే ప్రమాదం ఏర్పడింది.

ఇక్కడ వున్న ఆరు గనులు షావాలేస్ కంపెనీ నడుపుతున్నది. చంద్‌వారా జిల్లాలో మొత్తం 8 గనులున్నాయి

తమ గనులవద్ద 3 లక్షల టన్నులకు పైగా బొగ్గు విడుదలగాక నిల్వబడిపోయిందని యజమానులు అంటున్నారు

కేంద్ర కార్మికశాఖ డిప్యూటీ మంత్రి, డిసెంబరు మొదటి వారంలో ఇక్కడకు వచ్చి ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కార్మికులకు హామీ యిచ్చారు ఏమయినా ఇంతవరకూ పాక్షిక నిరుద్యోగాన్ని తొలగించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు

"హంస పరీక్ష"

ఛండీఘర్ డిసెంబరు 28

ఆవు పాలలో గేదె పాలు కలిసింది లేనిదీ పట్టివేయడానికి చాల తేలికయిన పద్ధతిని కర్నాల్‌లోని పాల పరిశ్రమ పరిశోధన సంస్థ కనిపెట్టింది ఈ పద్ధతికి హంస పరీక్ష" అని పేరు పెట్టారు ఆవుపాలలో మూడు, నాలుగు శాతం గేదెపాలు కలిపినా ఈ పద్ధతిద్వారా పట్టివేయ వచ్చునట.

(8 వ కాలం తరువాయి)

అయిన శ్రీ మనోహర్‌లాల్ మరి కొందరూ కలసి కాంగ్రెస్ నిబంధనావళి కమిటీ సూచనలకు సవరణలు సూచిస్తూ నోటీసు యిచ్చారు

కాంగ్రెసుసంఘ ఎన్నికలలో యాక్టివ్‌కార్యకర్తలు ఓటింగు హక్కులపై పెట్టిన నిర్బంధాలను తొలగించాలని ఈసవరణలు కోరాయి

బొంబాయిలో కామరాజ్ కు సన్మానం

పాటిల్ వర్గాల కినుక

బొంబాయి, డిసెంబరు 26

కాంగ్రెస్ నూతన అధ్యక్షుడైన శ్రీ కామరాజ్‌ను బ్లిజ్ నేషనల్ ఫోరంతో కలసి బొంబాయిలోని కొన్ని పేటలలోని కాంగ్రెస్ సంఘాలు సన్మానం చేసినందుకు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ ముఖ్యులు మందలించారు.

గత ఆదివారంనాడు ఏర్పాటు చేసిన సన్మాన సభ కమిటీలో కాంగ్రెసు సంఘాలు చేరకపోయినప్పటికీ అనేక వార్డు కమిటీల తరపున సన్మానసభ సందర్భంగా శ్రీ కామరాజ్‌కు పూలమాలలను సమర్పించారు

శ్రీ కామరాజ్‌కు సన్మానం చేయటంలో బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చొరవ తీసుకోనందుకు యీ సన్మానసభలో పాల్గొన్న కమిటీల నాయకులు విమర్శించారు

శ్రీ ఎస్ కె పాటిల్ నాయకత్వాన ఉన్న కమిటీ కాంగ్రెస్ నిబంధనావళికి సూచించిన మార్పులను భువనేశ్వర్‌లో జరిగే కాంగ్రెస్ మహాసభలో మహారాష్ట్ర కాంగ్రెస్‌వాదులు వ్యతిరేకిస్తారు

విదర్భ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, రాష్ట్ర పునర్విభజన జరగకముందు మంత్రి

(మిగతా 7 వ కాలంలో)

బకాయి శిస్తుకోసం రైతుల పంట కుప్పలను జప్తుచేయడం తగదు

పరపతి సౌకర్యంతగ్గి, భూమిధరకూడా పడిపోయిన స్థితిలో ఇట్టి చర్యలుచేసరాదని అఖిలపక్షసత్యాగ్రహ కమిటీనాయకుల అభ్యర్థన

రాజమండ్రి, డిసెంబరు 28

రాష్ట్రమంతటా శిస్తు బకాయిలను వసూలు చేయుటకై ప్రత్యేక సిబ్బందిని నియమించి రైతుల పంట కుప్పలను జప్తు చేయడం వంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని రెవిన్యూ మంత్రిని కోరుతూ, అఖిలపక్ష సత్యాగ్రహ కమిటీ నాయకులు శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం వై. వి. కృష్ణారావు, వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు రాజమండ్రి నుండి నుండి ఒక ప్రకటన చేశారు.

అఖిలపక్ష కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ వై. వి. కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు అదనపు శిస్తు వ్యతిరేక ఆందోళన సందర్భంగా మొన్న ఉదయం తాడేపల్లిగూడెం నుండి ఇక్కడికి వచ్చారు.

ప్రభుత్వోద్యోగులు రైతులనుండి శిస్తుల బకాయీలూ తక్కావీరుణాలు వగైరాలు వసూలుచేయడంలో అవలంబిస్తున్న నిర్బంధ పద్ధతులను నిరసిస్తూ వారు ముగ్గురూ చేసిన సంయుక్త ప్రకటనలో యిలా వుంది:

"రాష్ట్రమంతటా రైతుల నుండి భూమి శిస్తులు, తక్కావీ రుణాలు బకాయీల వసూళ్ళ కోసం రైతుల పొలాలలోని ధాన్యపు కుప్పలను ప్రభుత్వాధికారులు జప్తు చేస్తున్నారు. మా పర్యటనలో నల్లగొండజిల్లాలోని దేవరకొండలోను, మునగాలలోను వరంగల్‌జిల్లా మడికొండలోను, ఖమ్మంలోను కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేట, గన్నవరం, గుడివాడలోను, పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు తాడేపల్లిగూడెములలోను యిలా జరిగిందని రైతులు మావద్దకు వచ్చి ఫిర్యాదు చేశారు మేమింతవరకూ తిరగనిజిల్లాల్లోకూడా తంతు ఇదేవిధంగా వుంటుందనడంలో మాకేమీ సందేహంలేదు.

పత్రికలలో ఇంతకు పూర్వమే ప్రచురించబడినట్లు దీనికోసం ఒక ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఈ వసూళ్ళలో పూర్తిగా నిర్బంధ విధానం అమలు జరపమని ఆదేశం ఇవ్వడంకూడా జరిగింది. దీని ఫలితంగా ఈ సంవత్సరం పన్నుల వసూలు తేదీని తెలంగాణాలో 1964వ సంవత్సరం మార్చి 15 వరకు పొడిగించినా, ఈ యేటి పంటలను పాత బకాయీల వసూళ్ళకు అనే నెపంమీద జప్తు చేస్తున్నారు దీని ఫలితంగా రైతుయొక్క ప్రస్తుత ఆదాయపు వనరులు పూర్తిగా బందైపోయాయి. ఇప్పుడు రైతు తన కుప్పలను నూర్చుకొననూలేదు ఏదో ధరకు దానినమ్మి బకాయిలను తీర్చనూ లేదు. దీనికితోడు డిమాండు నోటీసులిచ్చి నోటీసు ఒకేదఫా జారీచేయడంతో మరింత ముప్పు వాటిల్లుతోంది

ఆంధ్ర ప్రాంతంలో ఈసంవత్సరం మొదటి సారి పన్నులు 1964 జనవరి 10 తేదీని చెల్లించవలసివుంది. కాని ఇక్కడకూడా తెలంగాణాలోలాగే నిర్బంధ విధానాన్ని తీవ్రంగా అమలుచేయడంవల్ల రైతుకు తన కుప్పలను నూర్చుకొని న్యాయమైన ధరకు అమ్ముకొని ప్రభుత్వ బకాయిలను తీర్చే అవకాశం పోతోంది ఈ విధానం చాల అన్యాయమూ, అనుచితమూనని వేరే చెప్పనక్కర లేదు.

ప్రభుత్వం గుర్తించి తీర్చాల్సిన మరో ముఖ్య విషయమేమిటంటే: అనేక ఇతర పరిస్థితుల వల్ల కో-ఆపరేటివ్ బ్యాంకులలోగాని భూమి తనఖా బ్యాంకులలో గాని రైతుకు తేలికగా అప్పుపుట్టే అవకాశం కూడ తొలగించబడింది. మేము గత రాత్రి రెవిన్యూమంత్రికి రైతుకు పులిమీద పుట్రలాంటి ఈ విధానాన్ని ఆపుచేయవలసిందిగా టెలిగ్రాము లిచ్చాం [ఈ టెలిగ్రాం పంపించిన వార్తను తోడనే ప్రచురించాం-సం॥]

పంట ధరలను తగ్గించి వేసే ఈ నిర్బంధ విధానాన్నుంచి అల్లలాడి రైతులను రెవెన్యూ మంత్రి విముక్తి కలిగిస్తారనే సంపూర్ణంగా మేము విశ్వసిస్తున్నాం

భూమిశిస్తు భారం గత సెటిల్మెంటు రేట్ల కంటె నూటికి నూరేకాక, అయిదు వందల శాతం వరకు కూడ పెరిగింది రైతు పరిస్థితి అసలే దుర్భరమౌతున్న ఈరోజుల్లో రెవిన్యూ మంత్రి వెంటనే కలుగ చేసుకొని భూమి ధరలు కూడా ఈ అధిక అదనపు పన్నుల వల్ల ఇతర కారణాల వల్ల కనీసం నూటికి ముప్పై శాతంవరకైనా తగ్గిపోయిన ఈ సమయంలో యథార్థాన్ని గుర్తించి రైతులను ఆదుకుంటారనీ కూడా మేము నమ్ముతున్నాం.

(వి. వి)

ఏలూరు 1వార్డు యువజన సంఘం

ఏలూరు, డిసెంబరు 20

ఏలూరు 1 వ వార్డు యువజనసంఘ కార్యకర్తల సమావేశం 14 వ తేదీన 1 వ వార్డు కౌన్సిలర్ శ్రీ దారా బతేస్వామిగారి అధ్యక్షతను జరిగింది

అభ్యుదయ రచయిత శ్రీ అత్తిలి వివేకానంద్ (హర్ష) శ్రీ వీరంకి రాజగోపాలరావు (పట్టణ యువజన సంఘాల కన్వీనరు), యువకులను సన్మార్గ ప్రవర్తనలనుగా చేయుటకే యువజన సంఘాలు ఏర్పడిన వన్నారు. శ్రీ కె.జాన్ మోహనరావు తదితరులు ప్రసంగించారు

తర్వాత 1964 సంవత్సరమునకు శ్రీ కె తిరుపతిరావు అధ్యక్షులుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

నెల్లూరు జిల్లా [illegible] తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం పెదచెర్లోపల్లె గ్రామములో జనవరి 1 వ తేదీ మధ్యాహ్నంనుండి 2 వ తేదీ రాత్రి దాకాజరుగుతుంది సభ్యులంతా 1 వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు పెదచెర్లోపల్లి చేరుకోవాలి

కళాకారులకు రైల్వే ఛార్జీల తగ్గింపు సౌకర్యం

పునరుద్ధరించాలని సంగీత పరిషత్సమ్మేళనం అభ్యర్థన

రాజమండ్రి, డిసెంబరు 24

అత్యవసర పరిస్థితి వల్ల రద్దుచేయబడిన కళాకారుల రైల్వే ఛార్జీల తగ్గింపు సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాజమండ్రిలో జరిగిన అఖిలాంధ్ర సంగీత పరిషత్ చతుర్థ సమ్మేళనంలో తీర్మానించారు

ఈ సమ్మేళనం ఇక్కడ ఈనెల 21, 22 తేదీలలో జరిగింది

తొలినాటి సభకు చిలకలూరిపేట వాస్తవ్యులు, సుప్రసిద్ధ నాదస్వర విద్వాంసులు జనాబ్ షేక్ ఆదంసాహెబ్ అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కాంద్రేగుల జగన్నాథ గోపాలరావు స్వాగతోపన్యాస మిచ్చారు.

ఆకాశవాణి సంగీత కేంద్ర సలహాసంఘ సభ్యురాలు శ్రీమతి కోదూరి లీలావతీదేవి ప్రారంభోత్సవం చేశారు. కార్యదర్శి శ్రీ ఎం శ్రీరామమూర్తి నివేదిక సమర్పించారు

పరిషత్ అధ్యక్షులు శ్రీ వింజమూరి శ్రీనివాసాచార్యులు (గుంటూరు) శ్రీ గరికిపాటి శ్రీరామమూర్తి రచించిన త్యాగరాజ పూజా విధానం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు

శ్రీ తుంగిపూడి రామలింగశాస్త్రి (కొవ్వూరు) కర్ణాటక - హిందూస్తానీ సంగీతాలలోని సంప్రదాయాలపై తులనాత్మకంగా ప్రసంగించారు

శ్రీ కర్లపాలెం చంద్రమౌళి (కర్నూలు) గాత్ర కచేరీ చేశారు. శ్రీ జనుమర్తి సత్యనారాయణ (కాకినాడ) మాండొలిన్ వాద్యాన్ని జనాబ్ షేక్ ఆదంసాహెబ్ నాదస్వర కచేరీని చేసి శ్రోతల నానందపరిచారు.

రెండవరోజు ఉదయం శ్రీ వింజమూరి శ్రీనివాసాచార్యులు అధ్యక్షతను సమావేశమైన ప్రతినిధుల సభలో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ జనరల్ కౌన్సిల్‌లో ఎన్నుకోబడిన సభ్యులకంటే నామినేట్ చేయబడ్డ సభ్యుల సంఖ్యే హెచ్చుగా వుండడం ప్రజాస్వామిక విరుద్ధంగాన అందులో ఎన్నికైన సభ్యులే ఎక్కువగా వుండేటట్లు చూడాలనీ, సంగీత నాటక అకాడమీకి కేటాయించిన సొమ్మును నాల్గురెట్లు ఎక్కువచేసి సంగీతానికి నాటకానికి సరిసమానంగా పెంచాలనీ, సంగీత నాటక కళల అభివృద్ధికంటే అకాడమీ వ్యవహారాలకే ఎక్కువ సొమ్ము ఖర్చవుతోంది గనుక, దాని నాపాలనీ అత్యవసర పరిస్థితి మూలంగా నిలిపివేసిన రైల్వే కన్సెషన్‌ను కళాకారులకు వెంటనే పునరుద్ధరించాలనీ కాకినాడలో కాని రాజమండ్రిలో కాని సంగీతానికి పరీక్షా కేంద్రం ఏర్పరచాలనీ హైస్కూల్సులోను కాలేజీలలోను సంగీతాభిలాష కల విద్యార్థులకు ప్రత్యేక కోర్సులను ఏర్పాటు చేయాలనీ చిరకాలం నుంచీ సంగీతసేవ చేస్తున్న మంచి సంస్థలకు ఆర్థిక సహాయం చేయాలనీ, శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు గారిని వెంటనే ఆస్థాన గాయకుడుగా నియమించాలనీ, వచ్చే పరిషత్ సమ్మేళనం గుంటూరులో జరపాలనీ తీర్మానాలు చేశారు

నాటి సాయంకాలం శ్రీ వింజమూరి శ్రీనివాసాచార్యులుగారి అధ్యక్షతను జరిగిన సభను డా. టి. కనకరాజు ప్రారంభించారు

శ్రీయుతులు ఎం ఎస్ బాలసుబ్రహ్మణ్య శర్మ మంచిరాజు సత్యనారాయణమూర్తి చల్లా కృష్ణమూర్తిశాస్త్రి షేక్ మదీనాసాహెబ్ ఎం పి హరిహరయ్యర్ ప్రభృత సంగీత నాయకులుచక్కని సంగీత కచేరీలు చేశారు.

శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు (వి వి)

ఇంకొల్లులో మార్కెట్ యార్డు ఏర్పాటు

ఇంకొల్లు డిసెంబరు 24

బాపట్లతాలూకా ఇంకొల్లు గ్రామములో గుంటూరు మార్కెటింగు కమిటీవారు రైతుల వుపయోగార్థం మార్కెటుయార్డును డిసెంబరు 21 న ప్రారంభించారు శ్రీ పాటిబండ్ల రంగనాయకులు యం యల్ ఏ గారిచే దీనికి ప్రారంభోత్సవం జరిగింది.

గుంటూరు మార్కెట్టు కమిటీ ఇన్‌స్పెక్టరు శ్రీ యం కోటయ్య పమిడూరు మార్కెటు కమిటీ సూపరింటెండెంటు శ్రీ కె రత్నారెడ్డి సూపరువైజరు శ్రీ ఎ రామయ్యగార్లు కమిటీ తరపునహాజరైనారు జొనుగోటులో శ్రీ ఆంజనేయ రైస్ ఆయిల్ వర్కింగు కంపెనీ (సంతరావూరు) శ్రీనివాస ఆయిల్ మిల్ (కారంచేడు) వారు పాల్గొన్నారు.

సామర్ల భారతి సమితి యాధ్వర్యమున గుడివాడలో శ్రీ అక్కరాజు గోకర్ణేశ్వరరావు గారి మేడలో కవిసార్వభౌమ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి వర్ధంత్యుత్సవం జరిగింది

ఎలక్ట్రిసిటీ బోర్డు అధ్యక్షునికి వుద్యోగుల సంఘం మెమొరాండం

రాజమండ్రి డిసెంబరు 22

నేడు వీరేశలింగం టౌన్‌హాలులో తూర్పు గోదావరి జిల్లా జాతీయ విద్యుత్కార్మిక సంఘం శ్రీ ఎం వి సోమసుందరం అధ్యక్షతన సమావేశం జరిపి స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి నరసింగరావుగారికి ఒక మెమోరాండం సమర్పించింది

ప్రస్తుత వ్యవస్థలో విద్యుత్ప్రాజెక్టుల నిర్వహణము బోర్డు అధీనంలో వుండగా ఉద్యోగులు ప్రభుత్వ విద్యుచ్ఛాఖ అధీనంలో పనిచేస్తున్నారనీ, ఈ వైరుధ్యం వలన ఉద్యోగులు చాల ఇబ్బందులకు లోనవుతున్నారనీ,తక్షణమే ఉద్యోగులను బోర్డుకు బదలాయించడం జరగాలనీ దానిలో కోరారు

ఉద్యోగ నిబంధనలను తయారు చేయడంలో ఉద్యోగులు తమ ఈతి బాధల నివారణకు ఉన్నతాధికారుల సహాయం పొంద గలిగేటట్లు తయారు చేయాలనీ, అధికారవర్గ అలంకారాలు తగ్గేటట్లు కోర్పడాలనీ కోరారు

మెమోరాండానికి సమాధానం ఇస్తూ శ్రీ కె వి నర్సింగరావు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో విద్యుత్తును తస్కరించడం హెచ్చుగా జరుగుతున్నదనీ, దాని వలన బోర్డుకు ఆదాయం తగ్గిందనీ ఉద్యోగులు దానిని నిలపడానికి పూనుకోవాలనీ కోరారు

ఉద్యోగుల కోరికలను సానుభూతితో పరిశీలిస్తామని వాగ్దానం చేశారు

విద్యుచ్ఛాఖ పనివారికి వారు వాడుకునే విద్యుత్తును తక్కువరేట్లకిచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు.

నెల్లూరు అర్బన్ బ్యాంకు ఉద్యోగుల జీతం పెరుగుదల

నెల్లూరు, డిసెంబరు 22

నెల్లూరు కోఆపరేటివు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ల సమావేశం ఈ నెల 19 న బ్యాంకు అధ్యక్షుల శ్రీ వి. అనంతరామయ్యగారి అధ్యక్షతను జరిగింది

ప్రస్తుతం జీవితావసర వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగిన కారణంగా యీ బ్యాంకులోని వుద్యోగులందరికి నెలకు పది రూపాయలు జీతం యెక్కువ చేస్తూ తీర్మానించబడింది. జిల్లాలో యింకే యితర పరపతిసంఘం, కోఆపరేటివ్ బ్యాంకు ఈ విధంగా వుద్యోగుల జీతాలు పెంచలేదని తెలుస్తున్నది (వి.వి)

జంగారెడ్డిగూడెం పురప్రముఖులు, వర్తక సంఘం అధ్యక్షులు శ్రీ మహంకాళి చిన విశ్వనాథంగారు గత శుక్రవారం రాత్రి 4 గంటలకు మృతిచెందారు సంతాపసూచకంగా గ్రామంలో దుకాణాలను మూసివేశారు.

కవి మామూలు పుస్తకాలకంటే లోకాన్ని పఠించాలి

నాగార్జున సాంస్కృతిక సభలో శ్రీ సి. నారాయణరెడ్డి ప్రసంగం

విజయపురి డిసెంబరు 24

"తాత్కాలికంగా బాగున్నదనిపించేది పుట్రేకాన్ని రెచ్చగొట్టేదీ ఉత్తమ కవిత్వము కాజాలదు కవిత్వములో బాదబడే మాటలు వినిపించకుండా కరిగిపోయి నప్పుడు హృదయాలు పులకించి పోతాయి అదే ఉత్తమ కవిత్వం అవుతుంది కవి మామూలు పుస్తకములు చదువుటకంటె లోకాన్ని పఠించాలి పరిశీలించాలి వున్నది వున్నట్టుగా గాక అందంగా ప్రజల జీవితాన్ని తీసుకొని భావనా రంజితంగా చెప్పినప్పుడే ఔచిత్యపు విలువలు పెరుగుతాయి కవికి పరిశీలన వూహాశక్తి భావనాబలంతప్పకుండా వుండాలి అందుకే ప్రబంధకవులు వూహాశక్తితోచేసిన అందమైన వర్ణనలు శాశ్వతంగా నిలిచిపోయాయి, నిత్యజీవితంలో చెప్పినట్లు తేలికగా చెప్పటంకాక, మధురంగాను మంజులంగాను భావగర్భితంగాను చెప్పేదే కావ్యం అని విజయపురి నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితి ఆధ్వర్యాన జరిగిన ఒకసభలో రచయిత శ్రీ సి. నారాయణరెడ్డిగారన్నారు

విజయపురి నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితి అధ్వర్యమున స్థానిక హైస్కూలులో మొన్న సభ జరిగింది సభకు టెక్నికల్ ట్రెయినింగు సెంటరు డిప్యూటీ డైరెక్టరు శ్రీ డి. యస్ రావు అధ్యక్షతవహించారు సమితి అధ్యక్షులు శ్రీ చిప్పకుల వెంకటేశ్వర్లు అతిథులకు స్వాగత వచనాలు పలికారు సమితికార్యదర్శి శ్రీ యస్ జె. నరసింహారావు నివేదిక సమర్పించారు

అనంతరం తాము వ్రాసిన 'నాగార్జున సాగరం కావ్యములోని రసవత్తర ఘట్టాలను శ్రీ నారాయణరెడ్డి చదివి వినిపించారు.

స్థానిక ఆదర్శనాట్య మండలి వారిచే "స్వయంవరం" అనునాటిక ప్రదర్శించబడినది. సమితి ఉపాధ్యక్షులు శ్రీ యమ్ రంగాచారి వందన సమర్పణ గావించారు.

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం ఆహ్వానంపై మనదేశంలో పర్యటిస్తున్న రష్యన్ రచయిత వాదిమ్ కోజెవ్ నికోవ్.

జిన్నూరు ప్రజావిజ్ఞాన ప్రచార నాట్యమండలి

జిన్నూరు, డిసెంబరు 24

డిసెంబరు 22 న జిన్నూరు ప్రజా విజ్ఞాన ప్రచార నాట్యమండలివారు శ్రీ చిల్లర భావనారాయణరావుగారు రచించిన 'పదవులు - పెదవులు' నాటకం ప్రదర్శించారు ఈ నాటకంలో బి హెచ్ కృష్ణంరాజు ఎస్ సుబ్రహ్మణ్యం, ఎ రామారావు, డి సూర్యప్రకాశరావు శ్రీమతి రాధారాణిగార్లు చక్కగా నటించారు ఈకార్యక్రమం శ్రీ తాళాబత్తుల గాంధీగారు నిర్వహించారు.

'శ్రీ గంటె రామదాసుకు కమ్యూనిస్టుపార్టీతో ఏమీ సంబంధంలేదు'

ఖమ్మం డిసెంబరు 22

ఖమ్మం జిల్లా గార్ల మున్సిపల్ చైర్మన్ శ్రీ గంటె రామదాసుకు కమ్యూనిస్టుపార్టీకి ఎలాంటి సంబంధంలేదని మొన్న ఇచ్చట సమావేశమయిన ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు సమితి తీర్మానం చేసింది

తీర్మానంలో ఇలా వుంది:

"గార్ల మున్సిపల్ చైర్మన్‌గా వుంటున్న శ్రీ గంటె రామదాసు మున్సిపల్ అధ్యక్షుడుగా ఎన్నికయినప్పటినుండి ప్రజా వ్యతిరేకులతో కలిసి ప్రజలపైన దాడులుచేయడం, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగించడం వగైరా పార్టీ వ్యతిరేక, ప్రజా వ్యతిరేకచర్యలు కొనసాగిస్తున్నారు ఇటువంటి పార్టీ వ్యతిరేక పద్ధతులు ఎడనాడమని పార్టీమిత్రులు శ్రీమోతీలాలు పార్టీ సభ్యులు సలహానిచ్చారు కాని వాటిని పెడచెవిని పెట్టడమేగాక, బహిరంగంగా అలాంటివారిపై వ్యక్తిగత నిందా ప్రచారం చేయడం, దూషించడం మొదలగు పద్ధతులను బాహాటంగా కొనసాగిస్తున్నారు

ప్రస్తుతం శ్రీ రామదాసు పార్టీసభ్యుడుకాదు ఆయన చేయు ప్రజా వ్యతిరేక చర్యలకు అక్రమాలకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదు ఈ విషయాన్ని గమనింపవలసిందిగా పార్టీ సభ్యులను, శ్రేయోభిలాషులను, ప్రజలను జిల్లా కమ్యూనిస్టుసమితి కోరుతున్నది '(వి వి)

ఏలూరు సాహితీ సమితి వార్షికోత్సవము అగ్రహారములోని థియోసాఫికల్ హయ్యర్ సెకండరీ పాఠశాల (బ్రాంది పాఠశాల) సుబ్బారావుగారి స్కూలు ఆవరణలో డిసెంబరు 21 న జరుగుతుంది ఆసాయంత్రం గం 3 లకు కార్యనిర్వాహకవర్గ సమావేశమూ గం 4 లకు సర్వసభ్య సమావేశమూ జరుగుతుంది సాయంత్రం గం. 5 లకు బహిరంగసభ వుంటుంది.

సప్తమ నౌకాదళం రాకపై శాంతిసంఘం విమర్శ

నిడదవోలు డిసెంబరు 22

నిడదవోలు పట్టణ శాంతిసమితి శ్రీ బుద్ధరాజు ఆంజనేయరాజుగారి అధ్యక్షతను శాంతి సదన్‌లో సమావేశమైంది సమావేశంలో ప్రదేశ శాంతి సమితి ప్రధానకార్యదర్శి శ్రీ బి వి యల్ యన్ రాజు ఇటీవల ఢిల్లీలో ప్రపంచ శాంతి పై జరిగిన విద్వద్ గోష్ఠిలో జరిగిన తీర్మానములు చదివి వినిపించారు తర్వాత హిందూ మహాసముద్రములో అమెరికన్ సప్తమ నౌకాదళం అణు ఆయుధములతో పర్యవేక్షణ చేయుటగురించి వచ్చిన వార్తలపై చర్చ జరిగింది చర్చలో డాక్టరు రాజు శ్రీ కామేశ్వరరావు గోపరాజు వెంకటానందం ఆంజనేయరాజు, శ్రీ టి ని రత్నంగార్లు పాల్గొన్నారు తరువాత హిందూమహా సముద్రంలోఅమెరికన్ సప్తమ నౌకాదళం అణు ఆయుధములతో పర్యటించుటవల్ల ఆగ్నేయ ఆసియా లో శాంతికి భంగము కలగడమే కాకుండా మన తటస్థ విధానమునకు తీవ్రనష్టము కలుగుతుంది గనుక ప్రభుత్వము అందుకు తీవ్ర నిరసన తెలియ చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు (వి. వి)

సింహళంలో ఫిబ్రవరిలో ఏడు దేశాలమధ్య జరిగే ఫుట్‌బాల్ పోటీలలో భారతదేశం కూడా పాల్గొంటుంది.

పుస్తకాలుకూడా కొనలేకపోతున్న ఏజెన్సీ పంచాయతీల దుస్థితి

గుమాస్తాల ఖర్చులో కొంత భరిస్తూ చెట్లు, అడవులపై అధికారమిచ్చి ఆర్థిక స్తోమత కల్గించాలని సూచన

ఏజెన్సీ పంచాయతీలను 1962 లో ప్రభుత్వం వారు ఏర్పాటుచేసియున్నారు కాని యింతవరకు ఏ ఒక్క పంచాయతీకూడ పరిపాలనా విధానములో పూర్తిగా సాగాని వున్నట్లు కనిపించడములేదు కారణం ఆర్థికముగా కొన్నిచిక్కులలోనై కొన్ని పంచాయతీలు పుస్తకములుకొనుక్కొనే అవకాశముకూడ లేకనే మరికొన్ని పంచాయతీలు పుస్తకములు తెప్పించుకొన్నప్పటికి వ్రాసేశక్తిలేక ఈ రోజు వరకు నిలిచిపోయివున్నవి ఏజెన్సీలో నూటికి తొంభై అయిదుమంది చదువులేనివారు అగుట వలను ఒకవేళ చదువు వున్నప్పటికి సంతకం తప్ప ధారాళముగా చదివే అలవాటు లేకను ఈ స్థితి ఏర్పడింది

అందుచేత ఈ లాంటి ఆర్థిక పరిస్థితులను దృష్టియందు వుంచుకొని ప్రభుత్వంవారు ఒక్కొక్క పంచాయతీకి యిటీవల రు 150 లు పుస్తకములు తెప్పించు కొనుటకు అడ్వాన్సుగా యిచ్చియున్నారు. వాటితో ఆర్థిక సంబంధమైన యిబ్బందులు కొంతవరకు తేరినట్లేయని సంతోషించినాము

శ్రీ కొత్తూరి అప్పన్న
దొరమామిడి పంచాయతీ అధ్యక్షులు
శ్రీ మల్లేటి పోతరాజు
కొనలోవ పంచాయతీ అధ్యక్షులు

కాని ఏయొక్క పంచాయతీ అధ్యక్షునికి ఈ పంచాయతీ రిజిస్టర్లు వ్రాయడానికి తాహతు చాలదు ఒకవేళ వున్నప్పటికి వ్యవధిలేదు తప్పనిసరిగా జీతమునిచ్చి యేయొక్కరిచేతనో వ్రాయించవలసినదే కానిసాధారణముగా ఏజెన్సీ గ్రామాలలో చదువుకున్నవాడు ఒకరు యిద్దరు కన్న ఎక్కువ వుండరన్నవిషయం ప్రభుత్వము వారికికూడ తెలియనిదికాదు అలాంటి పరిస్థితిలో యే పొరుగూరునుంచో అయిదు ఆరు తరగతులు చదువుకున్నవారిని తీసుకురావడం జరుగుతున్నది ఒకవేళ అలాగున పొరుగూరి నుంచి తీసుకురావడం సంభవిస్తే కనీసం అతనకు జీతంక్రింద నెల 1 కి రు 30 లు అయినా యివ్వాలిగదా?

అలాగున నెలకు రు 30/-లు యిస్తే కనీసము పంచాయితీ ఆదాయం ఎంత వుండాలి అనేది ప్రశ్న- సాధారణంగా ఏజన్సీ (పంచాయతీలలో) సగటు జనాభా 800 లగాయితు 2000 లోపు వుంటారు.

ఈ ఏజన్సీ పంచాయతీలలో ఇండ్ల విలువ ఏ ఒక్క యిల్లు రు 50 లగాయితు రు 100 లు కన్నా యెక్కువ విలువ చేయవు.

పైగా పూరియిళ్ళను ప్రభుత్వంవారు జీవో ప్రకారం పన్నునుండి మినహాయించమని అంటున్నారు అయితే ఈ ఏజన్సీలో ఇక పన్ను చెల్లించేది ఎవరు? ఇక పోతే పంచాయతీ ప్రాంతంలో వున్న యిళ్ళు అన్నిటికి పన్నువేస్తే ఏ ఒక్క పంచాయతీకి అర్ధసంవత్సరమునకు రు60 లగాయితు రు 300/-లు కన్నా ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశంలేదు అలాంటి స్థితిలో ఏజన్సీ పంచాయతీలు ఏలాగున నడవాలో అర్థము కావడములేదు

ఇక ఏజన్సీ ప్రాంతాలకు ప్రభుత్వం వారు ఏజన్సీ ఫలసాయము కొనడం అమ్మడం గురించి కొంత సిబ్బందిని ఏర్పరచి సొసైటీలను స్థాపించి యున్నారు తద్వారా కొంత వరకు నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది అనీ కొంతవరకు ఏజన్సీ ప్రజలు బాగుపడతారనీ ప్రభుత్వం ఆశించింది కాని ప్రభుత్వం ఆశించిన ప్రయోజనం పొందలేక పోతున్నది

కాన ప్రభుత్వం వారు తలపెట్టిన ఈ పంచాయతీ పరిపాలనా విధానము ఈ మార్కెటింగు సొసైటీలు ప్రజలకు సక్రమమైన పద్ధతిలో త్వరగా అందుబాటులోకి రావలెనంటే ఈ క్రింద నుదహరించిన సత్వర చర్యలు వెంటనే తీసుకోవాలి

1 ఏజన్సీ పంచాయతీ ప్రాంతంలో నున్న చెట్లఫలసాయము వెంటనే పంచాయతీలకు స్వాధీనము చేయాలి

2 పంచాయతీ ప్రాంతంలోనున్న చెరువులు పోరంబోకులు వాటి ఆస్తులు పంచాయతీపరం చేయాలి

3 పంచాయతీప్రాంతంలోని రిజర్వుకాని అడవులను పంచాయతీపరం చేస్తూ దిగుబడి రవాణా నిమిత్తం అవసరమైన పర్మిట్లు పంచాయతీ సమితుల ద్వారా సప్లయి చేయాలి

4 దగ్గరగా వున్న రెండు పంచాయతీలు కలిసి ఒక గుమస్తాను యేర్పర్చుకొన్నప్పుడు ఆ గుమస్తాకో జీతం అయిదు సంవత్సరములు వరకు కనీసము మూడవ వంతును ప్రభుత్వం భరించాలి

5 ఏజన్సీ పంచాయతీ ప్రాంతంలోనున్న యావత్తు అడవి ఫలసాయము పంచాయతీలకు స్వాధీనంచేస్తూ వాటికి దిగుబడి రవాణా నిమిత్తం అవసరమగు పర్మిట్లు సమితుల ద్వారా పంచాయతీలకు సప్లయిచేయాలి

అంతేగాని ప్రభుత్వం వారు ఈ పంచాయతీలగురించి ఎన్ని ప్రణాళికలు తయారుచేసినప్పటికి పంచాయతీలకు వున్నఆస్తులను పంచాయతీలకు అప్పచెప్పనంతవరకు అవి నామమాత్రముగ వుండడమేతప్ప ఆశించిన ఫలితాన్ని పొందజాలవు.

అమెరికా నౌకాదళ చర్యల్ని దేశభక్తులంతా ఖండించాలి

రాజమండ్రి, డిసెంబరు 25

అఖిలభారత శాంతి సమితి సభ్యులు శ్రీ వడాల రామారావు ఇలా ప్రకటిస్తున్నారు:

'ప్రశాంతంగా ఉన్న హిందూమహాసముద్ర ప్రాంతానికి అమెరికన్ సప్తమ నౌకాదళ విన్యాసాలను విస్తరింప చేయడం ప్రచ్ఛన్న యుద్ధాన్ని తీవ్రతరం చేయడానికే నన్నది సత్యం. దీన్ని దేశభక్తులంతా గుర్తించాల్సి వుంది

పసిఫిక్ సముద్ర జలాలను కలుషితంచేసి ఆయాదేశాలను యుద్ధప్రేరితం చేసి కొరియా యుద్ధంలో పాల్గొని, క్యూబా యుద్ధ ప్రమాదాన్ని కత్తిమొన పైకితెచ్చి ప్రపంచశాంతికే విఘాతం కలిగించిన యీ సప్తమ నౌకాదళ చర్యలు మన హిందూ మహాసముద్ర జలాలలో విద్రోహ పూరితమైనవనడానికి ఎట్టి సందేహమూ లేదు

ఇండియా బర్మా,సింహళం, ఇండొనేషియా వంటి తటస్థ దేశాల, అణ్వస్త్ర రహిత మండల విధానాలనూ,శాంతిమండల విధానాలనూ వమ్ము చేయాలన్న దుర్బుద్ధితోనే యిలా యీ దళం పిలవని పేరంటంగా చొచ్చుకువస్తున్నది

ప్రధాని నెహ్రూ, యీ సప్తమ నౌకాదళ చర్యలను నిరసించకపోవడం పైగా, హిందూ సముద్రజలాలను దర్శించడానికి ఆదళం వస్తున్నట్టుగా చెప్పడం భారతీయులకు తీవ్ర ఆందోళనకరంగావుంది

ఇప్పటికే అమెరికన్ సామ్రాజ్యవాదం యొక్క యీ విద్రోహకచర్యను టైమ్సు ఆఫ్ ఇండియా స్టేట్స్‌మన్, బ్లిట్జ్ మొదలైన పత్రికలు నిర్ద్వంద్వంగా ఖండించాయి మనదేశం అమెరికన్ సామ్రాజ్యవాదులకు అమ్ముడై పోతున్నదని అనుకోడానికి ఈ చర్యను ఖండించకపోవడం ఉదాహరణగా ఇతరులు పేర్కొంటారని ఫ్రీప్రెస్ జర్నల్ స్పష్టంచేసింది.

ఇటీవల చైనా-భారత సరిహద్దుల్లో జరిగిన సమ్మిశ్ర వైమానిక విన్యాసాలూ, పశ్చిమ రాజ్యాలతో మనం కుదుర్చుకున్న వైనిక ఒడంబడికలూ మనదేశ తటస్థవిధానాన్ని ఇతర దేశాలు శంకించేటట్టు అవకాశమిస్తున్నాయి

అటువంటి శంకలకు తావులేకుండ మన తటస్థ విధానం ప్రపంచశాంతికి రక్షకవచమని సప్తమ నౌకాదళ చర్యలను సహించబోమని భారత ప్రభుత్వం ప్రకటించవలసిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉన్నది.

దేశభక్తులంతా యీ చర్యలను ఖండించుటకు తటపటాయింపులు లేకుండా ముందుకు రావలసిన అవసరాన్ని వెంటనే గుర్తిస్తారని ఆశిస్తున్నాను

శాంతిఉద్యమ కార్యకర్తలు వెంటనే రంగంలోకి దూకి, సప్తమ నౌకాదళ చర్యలు ఏ విధంగా స్వతంత్రదేశాలపట్ల విద్రోహకరమైనవో ప్రపంచ శాంతికి ఏవిధంగా ప్రమాదకరమైనవో వివరించి, జాతిని మేల్కొలప సంసిద్ధులు కావాలి. దేశభక్తులందరిచే ప్రధాని నెహ్రూకు తంతులు యిప్పించాలి దీన్ని తక్షణ కర్తవ్యంగా భావించమని వారినికోరుతున్నాను

శ్రీ మహంకాళి లక్ష్మీనరసింహంగారి అధ్యక్షతను కూచిపూడి సిద్ధేంద్ర కళాకేంద్రమున హిందీ ప్రేమీమండలి సభ జరిగింది అందు హిందీ ప్రచారమునుగూర్చి శ్రీ నూతలపాటి వెంకటేశ్వరరావుగారు మాట్లాడారు ప్రాథమిక, మధ్యమ రాష్ట్రభాష హిందీ తరగతులు ఏప్రియల్ 1 నుండి నడపుటకు తీర్మానించడమైనది.

ప్రాగా కంపెనీలో ఒప్పందం

ఐ.యన్.టి.యు.సి. అధ్యక్షుని అసత్య ప్రకటనకు హైదరాబాద్ పట్టణకమ్యూనిస్టుసమితి సమాధానం

హైదరాబాద్ డిసెంబరు 28

ప్రాగా యంత్ర పరికరాల కార్పొరేషనుకూ దీని కార్మికులకూ మధ్య జరిగిన ఒప్పందం గురించి భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ అధ్యక్షుడు శ్రీ జి సంజీవరెడ్డి చేసిన ప్రకటనకు సమాధానంగా హైదరాబాద్ పట్టణకమ్యూనిస్టు కౌన్సిల్ ఒక ప్రకటన చేసింది ఈ ఒప్పందం కార్మికుల హక్కులను రక్షించిందని కార్మికులమొత్తానికి ఈ ఒప్పందం సౌకర్యంగా వుందని ఈ ప్రకటనలో స్పష్టంచేసింది:

హైదరాబాద్ పట్టణ కమ్యూనిస్టు సమితి చేసిన ఈ తీర్మానాన్ని సమితి కార్యదర్శి డా రాజబహదూర్ గౌడ్ పత్రికలకు విడుదల చేశారు ప్రకటన పూర్తి పాఠం ఇలా వుంది

ప్రాగాయంత్ర పరికరాల కార్పొరేషన్ మేనేజిమెంటుకు పరిశ్రమలో కార్మికులకు మధ్య జరిగిన ఒప్పందాన్ని గురించి భారత జాతీయ ట్రేడ్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు ఒక ప్రకటన చేస్తూ దానిలో కమ్యూనిస్టుపార్టీని ఇరికిస్తూ కమ్యూనిస్టుపార్టీ పరిశ్రమ ఉద్యోగులతో మిలాఖత్ అయి కార్మికులకు వ్యతిరేకంగా కుట్ర పన్నిందని ఆరోపించారు

కానీ ట్రేడ్‌యూనియన్ సాధారణ సమావేశం సమితి కార్యవర్గ సమావేశాలలో తీవ్రంగా చర్చించిన మీదటనే ఈ ఒప్పందంపై సంతకం చేయడం జరిగింది స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేయాలని నిర్ణయించిన ఉద్యోగులతో కూడా చర్చించడం జరిగింది వాస్తవమేమిటంటే ఈ ఉద్యోగ విరమణచేసేవారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి, మరో ఇద్దరూ, రాంచీలోని భారీ ఇంజనీరింగ్ పరిశ్రమలో చేరడానికిగల అవకాశాలను పరిశీలనకు వెళుతున్నారు జీతమూ సర్వీసు పరిస్థితులు వారికి అందుబాటులో వుంటాయి

ఈ కార్పొరేషన్ను విస్తృతం చేయాలనే ఆశాభావంతో 1958 సంవత్సరంలో ఈ పరిశ్రమలో పనిచేసే అనేకమందికి ప్రమోషన్లు యివ్వడం గమనించాలి కానీ ఈ పరిశ్రమను అనుకున్నవిధంగావిస్తృతంచేయడం జరగలేదు దానితో ఈ పరిశ్రమలో వ్యయం తలబరువుగా తయారై ప్రజావిమర్శలకు గురిఅయింది. 1958 లోనే ఈ ప్రమోషన్లను కార్మికులు తీవ్రంగా విమర్శించారు

తలబరువుగా తయారైన ఈ వ్యయాన్ని తగ్గించాలనీ ఉత్పత్తి కార్మికులకు ఎక్కువగా సౌకర్యాలు కల్గించాలని అన్ని ట్రేడ్‌యూనియన్లు డిమాండ్ చేశాయి అదనంగా వున్న సూపర్‌వైజర్ల సిబ్బందివల్ల ఉత్పత్తికి తోడ్పడని అదనపు ఖర్చు మరికొంత అదనంగా కావడమే కాకుండా ఉత్పత్తిని కుంటుపరచడానికి కూడ తోడ్పడింది.

అదనంగా వున్న ఈ సూపర్‌వైజర్లు 92 మందిని బేషరతుగా ఉద్యోగ విరమణ చేయించాలని ప్రతిపాదించారు

అదనపు ఖర్చును తగ్గించే విషయం. ఈ ఉద్యోగ విరమణ చేయవలసి వచ్చిన వీరి ఉద్యోగ విషయాన్ని కూడ ట్రేడ్‌యూనియన్ పరిశీలించవలసివచ్చింది ప్రాగా యంత్ర పరిశ్రమలో రిట్రెంచిమెంటు జరగరాదని ఒప్పందంపై యూనియన్ సంతకం చేసింది ఆ ఒప్పందం ఈ రోజు వరకూ అమలులోనే వుంది

పారిశ్రామిక వివాద చట్టం క్రింద వారికి లభించే నష్టపరిహారం కంటె ఎక్కువ నష్టపరిహారాన్నే, ఈ 92మందిసూపర్‌వైజర్లు పొందుతారు అంతే కాకుండావీరి పునరావాసానికి మరో మూడు ప్రత్యామ్నాయ మార్గాలున్నాయి. ఇందులో ఒకటి వారిని రాంచీలోని భారీ ఇంజనీరింగు పరిశ్రమలో చేర్చుకోవటం లేదా ప్రస్తుత ఉద్యోగంలోనే ఇంక్రిమెంటుఇచ్చి దుర్గాపూర్‌లో చేర్చుకోవడం రెండవది, దుర్గాపూర్‌కుగానీ రాంచీకిగాని వెళ్లదలచని వారికి మనపట్టణంలోనే ఉపపరిశ్రమలను ప్రారంభించడం ఈ ఉప పరిశ్రమలకు ప్రాగాకార్పొరేషన్ మేనేజ్‌మెంటుకు వచ్చే నిధులనుండి సహాయం చేయడం జరుగుతుంది

ఇక మూడవది. వారు ఉత్పత్తి కార్మికుల ఉద్యోగాలలో చేరడానికి యిష్టపడి యంత్రాలపై పనిచేయడానికి ఇష్టపడితే వారికి 15 రోజుల వేతనాలు ఇవ్వబడతాయి వారి సర్వీసు వేతనాలవిషయంలో గ్యారంటీయివ్వబడుతుంది.

ఇదీ స్పష్టమైన పరిస్థితి దేశంలో పెంపొందుతున్న ఇంజనీరింగ్ పరిశ్రమకు సహాయపడడానికి అనుభవంగల సూపర్‌వైజరు సిబ్బందిని ప్రోత్సహించాలి వీరు ఉద్యోగ విరమణ చేసినందువల్ల ప్రాగా కార్పొరేషన్‌లో అదనపుఖర్చు తగ్గుతుంది అలానే వీరు రాంచీ దుర్గాపూర్ కర్మాగారాల్లో చేరినందువల్ల ప్రభుత్వరంగంలోని ఇతర పరిశ్రమలకు సహాయం చేసినట్లవుతుంది.

ఈ ఒప్పందం ప్రకారం ఇదివరకే లో బోనసు యివ్వని కార్మికులకు కూడ ప్రస్తుతం బోనసు లభిస్తుంది.

ఈ విధంగా ఈ ఒప్పందం కార్మికులకూ పరిశ్రమకూ ఉభయులకు తోడ్పడుతుంది స్వచ్ఛందంగా ఉద్యోగంనుండివిరమిస్తున్నవారికి కూడా ఉద్యోగవసతి కల్పించబడుతుంది.

వాస్తవానికి ఎక్కువమంది ఉద్యోగ విరమణకు అంగీకరించి రాంచీ నుండి వీరి ఎన్నికకై వచ్చే దళం కోసం ఎదురు చూస్తున్నారు ఈ ఎన్నిక చేసే దళం ఈ నెల 30 వ తేదీ రాంచీనుండి ఇక్కడకు వస్తుంది వచ్చే జనవరి రెండు మూడు తేదీల్లో ఇంటర్వ్యూ జరుగుతుంది.

ఈ విషయాన్ని జాతీయట్రేడ్‌యూనియన్ అధ్యక్షుడు బాగుగా పరిశీలించి న్యాయసమ్మతమైన ట్రేడ్‌యూనియన్ దృక్పథాన్ని అవలంబించాలి తన స్వంతసంఘాలు చేసుకున్న ఒప్పందాలతో ఈ ఒప్పందాన్ని పోల్చిచూడవలసినదిగా ఆయనను కోరుతున్నాము ఈ ఒప్పందం వ్రాతపదికగా కమ్యూనిస్టు వ్యతిరేక వాదాన్ని తాను రెచ్చగొట్టలేనని స్పష్టంగా ఆయన తెలుసుకుంటాడు

రాష్ట్రసైకిల్ రిపేరీదార్ల సంఘనిర్మాణ యత్నం

రాజమండ్రి డిసెంబరు 28

రాజమండ్రి సైకిల్ రిపేరర్స్ సమావేశం శ్రీ ఎస్ సుబ్బారావుగారి అధ్యక్షతను నిన్న జరిగింది సమావేశంలో శ్రీ బాలరామారావుగారు ప్రస్తుతం పెరిగిపోయిన ధరలను, సగానికి సగంగా పెరిగిన టైర్ల ట్యూబుల ధరలను దృష్టిలో ఉంచుకొని యీ అధికధరలకు వ్యతిరేకంగా పోరాడుతూనే, మీరు రిపేరింగ్ రేట్లు పెంచుకోవలసిన అవసరాన్ని చెప్పారు

పెంచినరేట్ల జాబితా ఏకగ్రీవంగా ఆమోదించబడింది ఈనెల 29 న మ్యూజియంలో మరల జనరలు బాడీ జరిపి రాజమండ్రి సైకిల్ రిపేరీదార్ల సంఘాన్ని నిర్మించుకొనుటకు తీర్మానించారు.

విజయవాడలో బహిరంగ సభ

విజయవాడ డిసెంబరు 27

అధిక పన్నులకు అధికధరలకు నిరసనగా విజయవాడ రాయల్ హోటల్ సెంటర్‌లో డిసెంబరు 28 శనివారం నాటి రాత్రి 9 గంటలకు 8 9 12 వార్డుల కమ్యూనిస్టు శాఖల ఆధ్వర్యాన బహిరంగ సభ జరుగుతుంది. అధ్యక్షులు శ్రీ తమ్మిన పోతరాజు ఎం.ఎల్.ఏ. ఉపన్యాసకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ('విశాలాంధ్ర' ప్రధాన సంపాదకులు) శ్రీ టి వెంకటేశ్వరరావు (పట్టణ కమ్యూనిస్టు పార్టీ నాయకులు).

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ డిసెంబరు 27

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకుధరలు. (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, లేక 220½ పౌనులు.)

ధాన్యం

(75 కి)

నంబర్లు :	విజయవాడ	రు 46 38	36 25
,,	కాకినాడ	—	
,,	చిత్తూరు	49 38	37 50
కొత్తవి అక్కుళ్లు	విజయవాడ	32 33	24 25
,,	తాడేపల్లిగూడెం	—	
,,	కాకినాడ	34 88	26 00
	ఆముదాలవలస	34 88	36 00
సన్నకృష్ణకాటుకలు :	తాడేపల్లిగూడెం	—	
,, సన్నాలు :	ఆముదాలవలస	35 38	26 50
మొలకొలుకులు :	నెల్లూరు	—	

మిల్లు బియ్యం

నంబర్లు :	విజయవాడ	రు 78 08
,,	కాకినాడ	75 69
కొత్తవి అక్కుళ్లు:	విజయవాడ	53 47
,,	తాడేపల్లిగూడెం	—
,,	కాకినాడ	54 20
,,	ఆముదాలవలస	68 39
సన్నకృష్ణ కాటుకలు :	తాడేపల్లిగూడెం	—
నంబర్లు	చిత్తూరు	88 88
సన్నాలు :	ఆముదాలవలస	70 48
మొలకొలుకులు	నెల్లూరు	79 15

వేరుశనగ

కాయలు	విజయవాడ	64 08
,,	నంద్యాల	64 38
,,	ఆదోని	67 62
,,	విజయనగరం	57 38
పప్పు	విజయవాడ	86 25
,,	నంద్యాల	85 00
,,	ఆదోని	87 00
.	విజయనగరం	86 66
నూనె	విజయవాడ	171 50
,,	నంద్యాల	163 00
,,	ఆదోని	164 00
,,	విజయనగరం	168 88

అపరాలు

కందులు :	విజయవాడ	రు 70 00
,,	గుంటూరు	65 00
.	ఆముదాలవలస	53-77
మినుములు :	విజయవాడ	66 00
,,	గుంటూరు	70 00
,,	ఆముదాలవలస	54 84
పెసలు :	విజయవాడ	60 00
,,	గుంటూరు	58 00
,,	ఆముదాలవలస	52 69
శనగలు :	విజయవాడ	61 05

జొన్నలు

అనంతపురం :	తెల్లవి	38 00
నంద్యాల :	పచ్చవి	36 48

బెల్లం

అనకాపల్లి	మొదటిరకం	—
,,	మూడవరకం	—
చిత్తూరు	మొదటిరకం	35 68
,,	మూడవరకం	68 67

జీడిపప్పు

మోరి :	అమెరికన్‌రకం	రు. 487 00
,,	దేశవాళి	—
,,	బద్దలు	421 50
,,	ముక్కలు	328 00

మిర్చి

	పాతవి	కొత్తవి
నెం2 1వ రకం గుంటూరు	170 00	234 00
నెం2 రెండవ రకం ,,	160 00	220 00
నెం2 వర్ల రకం ,,		—

నెయ్యి

	ఎల్నాడు	దేశవాళి
గుంటూరులో	530 00	540 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి
విజయవాడ:	210 00	—
రాజమండ్రి	175 00	230 00
పాలకొల్లు:	19 00	225 00

పసుపు

దుగ్గిరాలలో :	కొమ్ములు	రు 152 00
,,	కాస్పూరు	165 00
,,	దుంపలు	122 00
కడపలో	కొమ్ములు	—
,,	దుంపలు	—

జనపనార

విజయనగరం :	మొదటిరకం	61 66
	రెండవరకం	58 58
	మూడవరకం	46 50
ఆముదాలవలస	మొదటిరకం	60 66
	రెండవరకం	56 06
	మూడవరకం	47 55

రేడియో

ఆదివారం, డిసెంబరు 29
శక 1885 పుష్య 8

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆం వా 6-40 భక్తిరంజని 6-50 సూక్తిముక్తావళి 7-00 తె వా: 7-10 సంగీత శిక్షణ; 7-30 అమరవాణి 7-45 త్యాగరాజస్మృతి సమాహ్వానం 8-00 ఆం వా 8-10 దేశభక్తి గేయాలు 8-30 పాలపెల్లి 9-00 సమాప్తి

మధ్యాహ్నం 12 30 క్లారినెట్ 1-00 లంగవల్లి; 1-40 ఆం వా 1-50 తె వా 2-00 సమాప్తి

3-00 సంగీతోత్సవం; 4-00 సమాప్తి

సాయంత్రం: 6 00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం వా 6-10 నేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 మ రిలే 8-00 ప్రస్తుతాంశం, 9-00 ఆం వా. 9-10 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-20 ఈ నెల పాట 9-30 ఢి రిలే 9-40 సంగీతోత్సవం 10-30 ఆం వా 10-40 మ రిలే 11-00 సమాప్తి - జనగణమన

హైద్రాబాద్ - ఎ

400 4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6 50 సూక్తిముక్తావళి 7-00 తె వా. 7-15 సంగీత శిక్షణ; 7-30 అమరవాణి 7-40 తుమ్రీ, 8-00 ఆం వా 8-10 హై బి వళి; 9-00 బచ్చోంకే లియే 9-30 ద్వారం వెంకటస్వామినాయుడు: వయొలిన్; 10-00 సంగీత కచేరీ; 11-00 సమాప్తి

మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్; 1-00 లంగవల్లి 1-40 హిం వా: 1-50 తె. వా 200 - ప్రాదేశిక్ సుగం సంగీత్: 2 10 ఉ. వా: 2-20 బాలవినోదం; 3-00 సంగీతోత్సవం; 4-00 సమాప్తి

సాయంత్రం: 6 00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం వా 6 15 ప్రస్తుతాంశం; 6-20 నగరవాణి; 7 00 తె వా: 7-15 మెహఫిల్-ఎ-షేర్: స్వీయకవిత (ఉర్దూ): 7-30 హై బి వళి 8-30 యెంకి పాటలు: ఎమ్ బాలమురళీకృష్ణ 8-40 ప్రసంగం 8-55 ప్రస్తుతాంశం 9 00 ఆం. వా: 9 15 ఉ వా 9-30 ఢి రిలే: 9-40 హై బి వళి: 10-30 ఆం వా: 10-35 హై బి. వళి: 11-00 సమాప్తి - జనగణమన

హైదరాబాద్ - బి

కడప

302 1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)
సాయంత్రం 6-00 గంటల నుండి
రాత్రి 9-30 గంటల వరకు
(హైదరాబాద్ మాత్రమే)

88 42 మీ (3395 కిలోసై)

ఉదయం: 6 30 హై ఎ. వళి: 7-45 సమాప్తి

60 12 మీ (4990 కిలోసై)

8-00 హై ఎ. వళి 8-15 సంగీతోత్సవం; 9-10 కదంబం; 9 30 సమాప్తి

42 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12 30 హై ఎ వళి; 2-10 వీణ; 2-20 హై. ఎ. వళి; 4-00 సమాప్తి

3-30 హై. ఎ వళి; 4-00 సమాప్తి

60 12 మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6 00 హై ఎ. వళి 6 20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 సంగీతోత్సవం; 8 05 హై ఎ. వళి; 9-10 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-25 విరామ సంగీతం; 9-30 మ రిలే 11-00 సమాప్తి-జనగణమన

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 ఆం వా. 6 45 మంగళగానం 7-00 తె వా: 7-15 సంగీతమంజరి 7-30 వయొలిన్ 8-00 ఆం వా: 8-15 మ ఎ వళి 9-15 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)
41 90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 10-45 ఆటవిడుపు: 11-30 కళారంగం 12-00 హులామాల 12-30 సూర్యకాంతి: 1-00 వాద్యగోష్ఠి 1 30 ఆం వా 1 40 గీతమంజరి: 1 50 తె వా 2-00 మధురగీతం, 3-00 సంగీతోత్సవం: 4-30 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 ఆం. వా, 6-05 మ ఎ వళి 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6 35 సంగీతోత్సవం 7-00 తె వా: 7-15 వేణువు ముఖవీణ విలయవిద్వాంసులు: 7-30 సంగీతోత్సవం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం వా 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్: 9-30 ఢి రిలే 9-40 పాశ్చాత్య సంగీతం 10-30 ఆం వా: 10 30 సమాప్తి - జనగణమన

అమెరికాలోని వేలోనిసం రాష్ట్రంలో ఒక అగ్నిప్రమాదం జరిగి 13 మంది పిల్లలు మరణించారు.

స్పెషల్ స్కూలు టీచర్ల ప్రావిడెంటు ఫండ్ సమస్యా పరిష్కారానికి దశాబ్దంకావాలా?

ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతున్నపుడు ఒక అధికారి అన్నమాటలు వాస్తవమేనా అనిపిస్తున్నవి స్పెషల్ స్కూల్ టీచర్ల ప్రావిడెంటు ఫండు సమస్య పరిష్కారమయ్యే వరకు ఒక దశాబ్దం పట్టుతుందని ఆయన అన్నారు ఈమాట చెప్పేటప్పుడు ఆయన ముఖంవంక పరిశీలనగా చూచాను ఎట్టి బాధ ఆవేదన ఆముఖంలో కన్పించలేదు అంతవ్యవధి తప్పనిసరియనే గట్టి విశ్వాసంతోనే ఆయన చెప్పుతున్నారు. పది సంవత్సరాలకాలం పడితే ఉపాధ్యాయులు చాలమంది రిటైర్ అవుతారనే సమస్యగాని సంవత్సరాలు జరిగేకొద్ది కట్టవలసిన ప్రావిడెంట్‌ఫండ్ మొత్తం పెరిగి కట్టుకోలేక ఉపాధ్యాయులు పడవలసిన యాతనలు గుఱించిగాని, ఈ మధ్యకాలంలో మేనేజిమెంట్ల మార్పు, అధికారుల మార్పులవలన చివరకు ఈ పి యఫ్ కు పట్టే విషమ పరిణామాన్ని గురించిగాని ఆయన ఎంతమాత్రం ఆలోచించినట్లులేదు తేలికగా ఆ మాట అనేశారు. ఆయనఒక్క వ్యక్తేకాదు-బాధ్యతా రహితమైన యిలాంటి ధోరణిగల అనేకమంది అధికారులకు ఆయన ప్రతినిధి అంతేకాదు ఉపాధ్యాయుల సమస్యపట్ల శ్రద్ధాసక్తులు కన్పించని స్థానిక సంస్థల ఎజెన్సీ ముమ్మూర్తులా వ్యవహరింప సామర్థ్యంగల ప్రతినిధి కూడ::

పాఠశాలల జాతీయకరణ చివరిఘట్టం 1959 సెప్టెంబరు ఆఖరుకు పూర్తి అయింది కొన్ని ప్రాంతాలకు మరిమూడు మాసాలు పట్టినట్లుంది నాలు సంవత్సరాలు పూర్తియైనా ఎయిడెడ్ పాఠశాలలుగావుండి ప్రభుత్వ స్వాధీనమై స్పెషల్ పాఠశాలన్న పేరుతో వ్యవహరింపబడుచున్న పాఠశాలల్లో ఉపాధ్యాయులలో చాలమందికి-కాదు అత్యధిక సంఖ్యాకులకు ప్రావిడెంటు ఫండు చందా ప్రారంభించలేదు. ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సాధించిన విజయాలను గురించి వ్రాసేటప్పుడు చరిత్రకారులు ఈ విషయాన్ని సువర్ణాక్షరాలతో వ్రాసిపెట్టగలరు

ప్రభుత్వం స్వాధీనం కాకముందు ఎయిడెడ్ పాఠశాలల్లో చేరి ఒకటి రెండు సంవత్సరాలు సర్వీసు గలవారిని గురించి గాని స్వాధీనమైన తరువాత ఇట్టి పాఠశాలల్లో చేరిన వారిని గురించికాదు-నేను వివరిస్తున్నది ఎయిడెడ్ పాఠశాలల్లో వున్నప్పుడే ప్రావిడెంట్ ఫండ్ చందా కట్టున్నవారు నాలుగుసంవత్సరాలు దాటినా తమ పూర్వపు ప్రావిడెంటుఫండు కట్టుటను కొనసాగించలేని అయోమయ పరిస్థితిలో నున్నవారిని గురించే నేను నొక్కి చెబుతున్నాను

శ్రీ కె. నాగముని

ప్రధాన కార్యదర్శి, కడప జిల్లా
ప్రాథమికోపాధ్యాయసంఘం

ఇంతకు ముందే ఎయిడెడ్ పాఠశాలల్లో వున్నపుడు ప్రావిడెంట్ ఫండ్ కడుతున్న టీచర్లకు ఎందుకని ఈ స్థానిక సంస్థలు ఈ విధానాన్ని కొనసాగించుటకు ఉత్తర్వుల నివ్వలేదు? యిలాంటి ఉత్తర్వుల నిచ్చుటకు అవకాశం కల్గిన కొన్ని స్థానిక సంస్థలకు వున్న తీరుబాటు మరికొన్ని స్థానిక సంస్థలకు ఎందుకలేదు? ఇది క్షమించరాని నిర్లక్ష్యం కార్యాలయాల్లో మందకొడిగా సాగుతున్న పనితీరు కొట్టని తనము అన్నిటి కంటె ఉపాధ్యాయుల సమస్య అంటే జీర్ణించుక పోయిన ఉపేక్షాభావము కారణాలుగా యేర్పడ్డాయి మునుపు కడుతున్న ప్రావిడెట్‌ఫండ్ మొత్తం ఉపసంహరించి ప్రభుత్వ కాంట్రిబ్యూషన్‌తో సహా జిల్లా పరిషత్తుకు అడ్జెస్టు అయ్యేవరకు ఈ పని జరుగదని, కొన్నిస్థానిక సంస్థలు సమస్యను దాటవేయుటకు తమ వాదనాపటిమను చూపిస్తున్నవి. తాముున్న సమితులనుండి బదిలీ కాగోరు బి డీ వొ లు డిప్యూటీ యిన్స్పెక్టర్లు గుమాస్తాలు ఎటూ పోలేకున్నాము గనుక ఈ దిక్కుమాలిన పనిని ఎందుకు మీద వేసుకోవాలని ఈ కార్యక్రమాన్ని అతిజాగ్రత్తగా జారవిడుస్తున్నారు ఈ సమస్యపై టీచర్లకు సర్క్యులర్లు పంపుటకు కాగితాలు లేవని రోటీమిషను చెడిందని స్టెన్సిల్‌పేపరు లేదనిసాకులుచెప్పి మరికొందరు కాలహరణం చేస్తున్నారు. ఆ ఒకేవిషయంతో సంబంధమేలేదని మొండివాదనతో కాలక్షేపం చేస్తున్నవారు కూడా కొందరున్నారు.

ఆలస్యమైతే నష్టమేమిటి?

ప్రావిడెంట్‌ఫండ్ రూల్సుప్రకారం ఒకసారి పి యఫ్ కట్టిన పిదప మధ్యలో యే ఒక్కనెలకూడా కట్టకుండా వుండటానికి వీలు లేదు కాని యిప్పుడేర్పడిన విపరీత పరిస్థితికి ఉపాధ్యాయుడు బాధ్యత కాదు నాల్గు సంవత్సరాలు పి యఫ్ కట్టకుండా వుండే పరిస్థితిని స్థానిక సంస్థలు ప్రభుత్వము కల్పించాయి ఉపాధ్యాయులచే నిర్బంధంగా పి యఫ్ కట్టించాల్సిన ప్రభుత్వం అదే నిర్బంధాన్ని కట్టకుండా వుండుటకు ఉపయోగించింది

తాను పొందుతున్న స్కేలుకుమాత్రే ఒక్కరూపాయకు 6 నయాపైసలకు తక్కువ లేకుండా 10 న పై వరకు టీచరు ప్రావిడెంట్ ఫండ్ చందాకట్టవచ్చు నూతన స్కేళ్ళ ప్రకారం ప్రారంభవేతనం పొందుచుండిన హయ్యర్‌గ్రేడు టీచరు ప్రతినెలా రు 4-06 లకు తక్కువలేకుండా, రు 10-10 న పై లకు మించకుండా ప్రావిడెంటుఫండు కట్టవలసి వుంది.

యిలా నాలు సంవత్సరాలకు రు 194-8 తగ్గకుండా, రు 487-20 వరకు హయ్యర్ గ్రేడు టీచరు ఈ నాలుసంవత్సరాలకు కట్టవలసి యుంటుంది మేనేజిమెంటు భాగంగా రు 1 కి 6 న పై చొప్పున మాత్రమే పి యఫ్ లో అదనంగా కలుస్తుంది. ఆ లెక్క హయ్యర్‌గ్రేడు టీచరుకు గత నాల్గుసంవత్సరాలకుగాను మేనేజిమెంటు భాగంగా రు 194-88 లు లభిస్తుంది ఇదేవిధంగా ప్రారంభవేతనం పొందుచున్న సెకండరీ గ్రేడు టీచరు ప్రతినెలా రు. 5-00 లకు తగ్గకుండా రు 12 50 లకు మించకుండా పి యఫ్ కట్టవలసి యుంది ఇలా నాలు సంవత్సరాలకు లెక్కగట్టితే రు. 240-లకు తగ్గకుండా రు 600/- లకు మించకుండాను ప్రతి సెకండరీ గ్రేడుటీచరు కట్టుకోవలసి యుంటుంది, మేనేజిమెంటు వాటాకింద సెకండరీ గ్రేడు టీచరుకు రు 240/- లు అదనంగా పి యఫ్ లో కలుస్తుంది

ప్రభుత్వము: స్థానిక సంస్థల బేజాబుదారీతనం వలన ఉపాధ్యాయులు తాముకట్టుకోవలసిన మొత్తమును కట్టుకోలేకపోవడమేగాక స్థానిక సంస్థలు యివ్వవలసిన వాటాకూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడింది ఇందువల్ల తీవ్ర నష్టానికి గురియయ్యే ప్రమాదము ఏర్పడి యున్నది

'తప్పును సరిదిద్దే జి ఓ వచ్చినా ఆశ్చర్యం లేదు'

పి యఫ్. కట్టుటలో ఒక్కనెల కూడా బ్రేకు ఏర్పడరాదన్న మునుపటి రూల్సును మారుస్తూ గతించిననాల్గుసంవత్సరాలకు మినహాయింపునిస్తూ ప్రభుత్వం ఒక సుముహూర్తంలో ప్రకటించినా మనం ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు కాని ఈ లాంటి ప్రభుత్వ విధానాన్ని ఉపాధ్యాయులు వారి ఉద్యమం ఒక్కనాటికీ అంగీకరించదు గత నాల్గు సంవత్సరాలలో పి యఫ్ క్రింద ఉపాధ్యాయులు కట్టవలసిన మొత్తమును కంతులవారీ కట్టాలని సులభంగా ఉత్తర్వు చేయవచ్చు జీవితవ్యయం ప్రతి నిత్యం అమాంతంగా పెరిగిపోతున్న నేటి పరిస్థితులలో పాతకంతులు క్రొత్తకంతులు కట్టవలసిరావడం ఎంతటి బాధాకర పరిస్థితో ప్రభుత్వ పెద్దలు వూహింప లేరు పూల బాటల్లో జీవిత యానం సాగిస్తున్న పెద్దలు, కంటకావృత జీవితాన్ని దొర్లిస్తున్నవారి పరిస్థితులను సులభంగా వూహించలేరు ఉపాధ్యాయుని వేతనం తీసుకుంటూ యిలా కంతులు ఆ జీతంలోనే కట్టుకుంటూ వడ్డీలక్రింద కొంత, పాత అప్పుల క్రింద కొంత, బిడ్డల విద్య వైద్య ఖర్చుల క్రింద కొంత యింటికొడుగ క్రింద మరికొంత అదేజీతంలోనే ఖర్చుపెడ్తూ ఉపాధ్యాయజీవితం ఒక్కనెలయైనా గడుపుటకు రావాలని స్థానిక సంస్థల అధిపతులను: ప్రభుత్వ పెద్దలను నేను ఆహ్వానిస్తున్నాను. వేదికలపై ఉపాధ్యాయులను అందలా లెక్కిస్తూ ఉపన్యసించటం తప్ప, ఉపాధ్యాయుల వాస్తవ జీవిత ప్రాంగణంలో వారు ఒక్కరోజుకూడా గడుపలేరని మనకుతెలుసు ఎంత మథనపడ్డా ఆవేదన పడ్డా మన ముందున్న సమస్యను పరిష్కరింపకోకతప్పదు నాలు సంవత్సరాలకు కట్టవలసిన పి యఫ్ మొత్తమును స్వల్పకంతులలో కట్టడానికి ఉపాధ్యాయులకు శక్తి మించిన పని అవుతుంది అందువల్ల పాత మొత్తము నపుగాను ప్రతినెలా ఒక కంతు కట్టుకొను సౌకర్యాన్ని స్థానిక సంస్థలు కల్గించాలి ఇక మామూలుగా కట్టుకొనవలసిన దానికి ఒక కంతు కట్టవలసి యుంటుంది ఇలా నాలు సంవత్సరాలు అంటే 48 కంతులలో అరియర్సను పూర్తిగా చెల్లించినట్లగును స్వల్ప జీతాలలో యిది సాధ్యం కానప్పటికీ, యింత కంటె మరో గత్యంతరంలేదు ప్రభుత్వము స్థానిక సంస్థలు కల్గించిన ఈ విపరీత పరిస్థితిని ప్రతినెలా తలుచుకుంటూనే ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయాలి

ఫెడరేషను కార్యకర్తలకు విజ్ఞప్తి

స్పెషల్ స్కూల్‌టీచర్లకు క్రొత్త చందా నంబరు తెప్పించుటకును పాత పి యఫ్ మొత్తమును అడ్జెస్టు చేయించుటకును వెంటనే కార్యక్రమం తీసుకోవాలి అవసరమైన అందరి అధికారులతో సంప్రదించి, ప్రతిదశలోను కాగితాలు వెంటనే కదలునట్లు ప్రయత్నించాలి ఫారములు స్థానిక సంస్థలనుండి సప్లయి చేయించుటకు వీలుకానిచో తమ సంఘాలద్వారా సరఫరా చేయుటకు వెంటనే ప్రయత్నించాలి ఫారాలు పూర్తిచేయుటలో కూడా టీచర్లకు సహకరించాలని అభ్యర్థిస్తున్నాను.

కంభంపాడులో బహిరంగసభ

సత్తెనపల్లి, డిసెంబరు 23

సత్తెనపల్లి తాలూకా కంభంపాడు గ్రామంలో డిసెంబరు 21 వ తేదీ రాత్రి గ్రామ కమ్యూనిస్టు కమిటీ అధ్వర్యాన పంచాయితీ ఉపాధ్యక్షులు శ్రీ రాళ్ళపల్లి అంజయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది డా పి సుభాన్‌ఖాన్‌గారు పరిచయ వాక్యాలు చెప్పారు

తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఆమంచి నర్సింహారావు శ్రీ పుటుంబాక వెంకటపతిగార్లు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిశితంగా విమర్శించారు సత్యాగ్రహానికి ప్రజలు తయారుకావాలన్నారు సత్యాగ్రహంలో పాల్గొనుటకు గతంలో ఈ గ్రామంనుండి పేర్లిచ్చినవారు తమ సంసిద్ధతను ప్రకటించారు

తరువాత శ్రీ బోదెపూడి వెంకటేశ్వరరావు భాగవతార్‌గారిచే హరికథ చెప్పబడినది

గ్రామశాఖ సమావేశం

డిసెంబరు 21 వ తేదీ పగలు 22 వ తేదీ ఉదయముగా కంభంపాడు గ్రామ కమ్యూనిస్టు శాఖ సమావేశం జరిగింది

ఈ దిగువవారితో గ్రామ కమిటీని ఎన్నుకొన్నారు శ్రీయుతులు పుప్పాల వెంకటేశ్వర్లు (కార్యదర్శి) రాళ్ళపల్లి అంజయ్య అత్తిముళ్ళ వాసుఋంతరావు మద్దాళి భూషణం మొమ్మిల దావీదు సభ్యులు (వి వి)

నేపాల్లో ప్రతి ఒక్కరూ టీకాలు వేయించుకోవాలని నిర్బంధిస్తూ నేపాల్ జాతీయ పంచాయతి సమితి వచ్చే మాసం సమావేశమయినప్పుడు శాసనం చేయదలచింది.

అదనపుశిస్తుచట్టానికి స్వతంత్రపార్టీ వ్యతిరేకత

నెల్లూరు డిసెంబరు 24

అదనపు శిస్తు చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ నెల్లూరు జిల్లా స్వతంత్ర పార్టీ కార్యవర్గం కార్యకర్తల సంయుక్త సమావేశంలో తీర్మానించారు

నెల్లూరుజిల్లా స్వతంత్రపార్టీ కార్యవర్గ సభ్యుల కార్యకర్తల సంయుక్త సమావేశం మొన్న జిల్లా స్వతంత్రపార్టీ కార్యాలయంలో స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ జి హనుమంతరావుగారు సమావేశమును ప్రారంభించారు అన్ని తాలూకాలనుండి ముఖ్యులైన పెద్దలు కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు

దేశంలో ప్రభుత్వ ఆధీనంలోని లక్షలాది ఎకరాల బంజరు భూమిని వెంటనే పేదప్రజలకు పంచిపెట్టి పట్టాలు యివ్వవలసినదిగాను ఆచరణలో పూర్తిగా విఫలమైన మద్యనిషేధ చట్టాన్ని రద్దుపరచవలసినదిగాను రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూను యన్ జి ఓ లు ఉపాధ్యాయులు తదితర చిన్న ఉద్యోగుల వేతనం కొద్ది పాటిగానైనా పెంచుటకు విముఖత చూపిన రాష్ట్రప్రభుత్వం శాసన సభ్యుల జీతాలు ఒక్కమారుగా రు 150/- నుండి రు 250/- లకు పెంచిన చర్యను గర్హిస్తూను 17 వ రాజ్యాంగ సవరణను ఉపసంహరించుకోగోరుతూను తీర్మానాలుచేశారు

మరికొన్ని యితర తీర్మానాలు కూడా ఆమోదించారు

రేపూడిలో యువజన సంఘం ఆటలపోటీలు

ఫిరంగిపురం డిసెంబరు 18

గుంటూరుజిల్లా యువజన ఆటల పోటీలు ఫిరంగిపురం బ్లాక్ రేపూడిలో జనవరి 12, 13, 14 తేదీలలో జరుగుతాయి ఇందుకై ఒక కార్యనిర్వాహకవర్గాన్ని ఏర్పరచారు

పోటీల రుసుములు: చెడుగుడు (ఆరుగురు) రు 8, బాల్-బాడ్మింటన్ ఐదుగురు రు 10లు బాల్-బాడ్మింటన్ ఇద్దరు రు 6 లు బయట ప్రాంతముల నుంచి వచ్చి పాల్గొనే దళాలకు చెడుగుడుకు మూడు రోజులకు టీములకు రు 8 లు బాల్-బాడ్మింటన్ మూడు రోజులకు టీములకు రు 2 లతో వసతి భోజన వసతి ఏర్పాటు చేయబడుతుంది. పాల్గొనవలసిన దళాలు ప్రవేశ రుసుముతో సహా జనవరి 4 వ తేదీలోగా దరఖాస్తులు పంపవలెను.

బెంగుళూరు బ్యాడ్మింటన్ పోటీలు

తెలుగు ఆటగాండ్ర ఎన్నిక

తెనాలి, డిసెంబరు 24

అఖిలభారత 8 వ బ్యాడ్మింటన్ పోటీలు బెంగుళూరులో ఈ నెల 30 వరకు జరుగనున్నవి సందర్భంలో ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొనే టీములను నిర్ణయించేందుకుగాను ఆంధ్రప్రదేశ్ బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ముప్పన రామారావుగారి అధ్యక్షతను 20 న తెనాలిలో అసోసియేషన్ సమావేశం జరిగినది

క్రిందివారిని పంపుటకు నిర్ణయించారు

పురుషుల టీము - శ్రీయుతులు డి భావనారాయణ (కెప్టెన్) ఎస్. పి రామారావు, టి రామమోహనరావు సి సదాశివ పెద్ది కె ఉమామహేశ్వరరావు (కుమార్), ఆర్ వి అప్పారావు ఎస్ ఎల్ నారాయణ, పి మల్లేశ్వరరావు

బాలుర టీము - శ్రీయుతులు జి. రామబాబు (కెప్టెన్) ఎస్ పి ఇస్మతుల్లా, డి యస్ వరప్రసాదరావు ఎమ్ ఉదయకుమార్ వి నరసింహారావు ఎస్ ఖ్యాం సర్ శేక్‌పాషా బి రవీంద్రకుమార్ పి యల్ నరసింహులు

ఆడవారి టీము-శ్రీమతులు జయమ్ సుందరేశన్ (కెప్టెన్) విమలానాయుడు, పి యూస్సి లక్ష్మీబాయి, ఏ వి. రాజకుమారి, నిర్మలా దేవరాజు, ఏ వి. సుజనకుమారి, శ్రీ ఎ. వి రమణ(మేనేజరు)

పైటీములను ఎన్నికచేయునిమిత్తంమొన్న ఉదయం తెనాలి ఎన్ జి ఓ ల క్లబ్ ఆవరణలో పోటీలు జరిగినవి వాటిని తెనాలి డిప్యూటీ పోలీసు సూపరెంటెండెంటు శ్రీ పి శ్రీహరిరావుగారు ప్రారంభించారు (వి. వి)

వైరాఆంధ్ర నికేతనోన్నత పాఠశాల వార్షికోత్సవం

వైరా డిసెంబరు 26

ఖమ్మంజిల్లా వైరా ఆంధ్రనికేతనోన్నత పాఠశాల వార్షికోత్సవాలు జనవరి 4 5 తేదీలలో జరుగుతాయి ఈ ఉత్సవాలకు ప్రఖ్యాత నవలారచయిత, సమీక్షకులు శ్రీ కొడవటిగంటి కుటుంబరావు ఆంధ్రప్రజాకవి శ్రీ గజ్జల మల్లారెడ్డి శాసనసభ్యులు శ్రీ వావిలాల సర్వోదయ నాయకులు శ్రీ గోపరాజు రామచంద్రరావు తదితర ముఖ్యులను ఆహ్వానించారు ఈ సందర్భంలోనే వేసయక్కా అను గ్రంథావిష్కరణకూడా జరుపబడుతుంది హరికథ,బుర్రకథ, నాటక ప్రదర్శనము వుంటాయి (వి వి.)

జే ఇంజనీరింగ్ కంపెనీ కార్మికుల బోనసు పోరాటం

ఈ విషయం అచ్చులోవచ్చేసరికి కలకత్తాలోని జే ఇంజనీరింగ్‌వర్క్సు కార్మికులు 7 వేల మంది సమ్మె ప్రారంభించేస్తారు జే ఇంజనీరింగ్ వర్క్సులోనే ఉషా ఫాన్‌లు కుట్టుమిషన్లు మొదలయినవి తయారుచేయబడుతున్నాయి

ఎంతో లాభం గడించి కూడా యజమానులు గత సంవత్సరం ఇవ్వవలసిన బోనసును ఇవ్వనిరాకరించడంఈసమ్మెకు తక్షణకారణం అదేగాక పనివారికింకా ఎన్నోబాధ లున్నాయి ఎన్నో ఏళ్ళక్రితం మేనేజిమెంటుకూ పనివారికి జరిగిన ఒప్పందాన్ని మేనేజిమెంటు ఇప్పుడు

శ్రీ అజయదాస్ గుప్త

నిరాకరించడమూ యూనియను గుర్తింపు రద్దుచేయడమూ కూడ ప్రధాన సమస్యలయినాయి

జే ఇంజనీరింగు వర్క్సు బాగా లాభాలు ఆర్జిస్తున్న సంస్థల్లో ఒకటి లాలా శ్రీరామ్ అధీన సంస్థల్లో ఇదొకటి మామూలుగానే మంచి లాభాలు సంపాదిస్తూంది ఉషా ఫాన్లు కుట్టుమిషన్లు విదేశాలకు హెచ్చుగా ఎగుమతి అవుతూ, ప్రత్యేక ఎగుమతి లైసెన్సులు సంపాదించి పెడుతున్నాయి వాటిని అమ్ముకోవడం ద్వారా బోలెడంత ధనం రమారమి పాతిక లక్షల వరకూ సంపాదిస్తున్నారు

లాభాలు తగ్గిపోయాయని యజమానులు కారణం చెప్తున్నారు యూనియన్ ప్రతినిధులతోడి చర్చలలో కొత్తా హైద్రాబాద్‌లో పెట్టిన ఫ్యాక్టరీఆయవ్యయాలతో కలుపకపోతే కలకత్తా ఫ్యాక్టరీ వలన నియటికంటె లాభా లెక్కువే వచ్చినట్లు ఒప్పుకొన్నారు మేనేజిమెంటు అంతేగాదు, లాభాలు తక్కువ చూపేందుకు వారు చేసిన తికమకన్నింటినీ యూనియను బయటపెట్టింది ప్రావిడెంట్‌ఫండ్ బకాయీలు జమ కట్టడానికి 11 63 లక్షల రూపాయలు వేయిచేశారు అయితే అది ఆయిదేళ్లల్లో సర్దిఇవ్వాలని వున్నదని అందరికీ తెలుసు.

శ్రీరామ్‌కే చెందిన ఉషాసేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి అమ్మకాలమీద పెద్ద మొత్తం కమిషను మినహాయిస్తున్నారు 1962 లో ఆ ఉషా కంపెనీతో చేసుకొన్న ఒప్పందాన్ని సవరించుకొన్నారు తన్మూలంగా ఒక్కయేడాదిలో ఆకంపెనీ అదనంగా 44 లక్షల రూపాయల లాభం సంపాదించింది అమ్మకాలు సాగిస్తున్న ఉషా కంపెనీ, ఎరువు సరఫరా చేస్తున్న కంపెనీకి ఒక్క రూపాయి డిపాజిటు చెల్లించి వుండకపోవడం గమనార్హం పైపెచ్చు ఎరువు ఇస్తున్న కంపెనీయే అమ్ముతున్న ఏజన్సీ కంపెనీవద్ద 2 కోట్ల 60 లక్షల అమ్మకాల బాపతు సొమ్మును అట్టేపుంచింది అదేపుంచే వారంసొమ్ముకు వడ్డీ ఇస్తున్నారంటారు అయితే ఇంతవరకు వారెంత వడ్డీ ఇచ్చారో ఎక్కడా కనబడదు 1968 లో వాటి 13 03 కోట్ల రూపాయల సరుకు అమ్మగా 2 50 కోట్లు వారికి కమిషనుగా ఇచ్చారు

పైగా ఇతర ఇంజనీరింగ్ కంపెనీలలోని పనివారికన్న జే ఇంజనీరింగ్ కంపెనీ పనివారు బోలెడు డబ్బు సంపాదిస్తున్నారనీ. వారికింకా ఇవ్వడం అనవసరమనీ మేనేజ్‌మెంటు వాదిస్తూంది ఈ కంపెనీ పనివారు ఇతరత్రావారికన్న ఎక్కువ సంపాదిస్తున్నమాట నిజమే. కాని ఎలాసంపాదిస్తున్నారు?

1958లో ఉత్పత్తిరంగంలో పని చేస్తున్న ఇంజనీర్ల సమావేశంలో మాట్లాడుతూ జనరల్ మేనేజరు ఒకటి చెప్పేరు పారిశ్రామికంగా బాగా వృద్ధిపొందిన ఇంగ్లండు, స్విట్జర్లండ్, జర్మనీ మొదలయిన దేశాలలోని పనివారి ఉత్పాదకశక్తికీ, తన కంపెనీలోని పనివారి ఉత్పాదక శక్తి ఏమాత్రం తక్కువగా లేదనీ కొన్ని విషయాలలో అక్కడికన్న ఎక్కువగానే వున్నదనీ ఆయన అన్నారు ఈ పెద్ద మనిషే 1960లో జరిగిన ఒక గోష్ఠిలో ప్రసంగిస్తూ తన కంపెనీ పనివారి జీతాలబిల్లుమొత్తం నాలుగింతలయినా, ఉత్పత్తి పన్నెండింతలయిందని తానే చెప్పేడు

తమ శక్తినంతనూ వినియోగించి పనిచేసి ఇతర కంపెనీలలోని పనివారికన్న జే ఇంజనీరింగు కార్మికులు ఎక్కువే సంపాదిస్తున్నారు తాము సంపాదించుకోవడమేగాదు, యజమానులకు బోలెడంత లాభం కూర్చిపెడుతున్నారు వారు చేయగల ఉత్పత్తి గరిష్ఠ పరిమితికి చేరింది కాని అవకాశంవున్నా వారి జీతాలను మాత్రం పెంచడంలేదు బోనసుకూడా కలుపుకుంటే పనివానికి నెలకు 150 రూ లకు మించి ఆదాయం కనబడితే అతనికి ఇంక్రిమెంట్లు ఇవ్వబోమని ఒకవిత్తు వేశారు ఇంతవరకు ఎని వారు ఉత్పత్తి పెంచారు దానితో తలసరి పరిమితికూడా పెరిగింది ఫలితంగా గత 3 4 ఏళ్ళనుంచి చాలమంది పనివారికి ఇంక్రిమెంట్లు లేనేలేవు

కంపెనీకి అంత అమ్మకంవుంది లాభాలు వస్తున్నాయి. అప్పులు పెరిగాయి కాని పనివారికి గ్రాట్యుటీ కూడా ఇవ్వడంలేదు ఉత్పత్తి బోనసు ఉత్పత్తి రంగంలో లేని వారికి రాదా ఇస్తారు కాని సెలవుమీద వుంటే ఉత్పత్తి కార్మికునకు బోనసు ముట్టదు ఇల్లాంటి ఎన్నో అసందర్భాలు బాగా నిపుణుడైన పనివానికన్న సాధారణ పనివానికి కొన్నిసార్లప్పుడు ఎక్కువ ఆదాయం లభిస్తూంది

వీటన్నింటికీ తోడు మేనేజ్‌మెంటు తాను గతంలో యూనియన్‌తో చేసుకొన్న ఒప్పందాన్ని తోసిపారేసింది ఈ ఇబ్బందులను పరిష్కరించుకొనేటందుకై చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి మేనేజ్‌మెంట్ దేనికి అంగీకారం చూపడంలేదు వారి మొండితనం ఫలితంగా తప్పనిసరి అయి కార్మికులు సమ్మె చేయ నిశ్చయించుకొన్నారు ఆ విషయంలో కార్మికులు చూపుతున్న ఉత్సాహంచూసితీరాలి వందలు కొలదిమంది వలంటీర్లుగా చేరారు సమ్మె నిధి పోగుచేశారు వివిధ శాఖలలోనూ ప్రదేశాలలోనూ ఎన్నెన్నో సభలు జరిపారు నవంబరు 30 వ తేదీన పెద్ద ప్రదర్శనచేశారు అక్కడంతా చాల ఉత్సాహవంతంగా వుంది కార్మికులు తమ న్యాయమైన కోరికలను సాధించగలమనే విశ్వాసంతో వున్నారు

[న్యూఏజ్ డిసెం 22]

తూర్పు గోదావరిజిల్లా సామర్లకోటలోని [illegible] వార్షికోత్సవం సామర్లకోట కొత్తూరు-పొలుగుపాటి వీధి కేంద్రాలలో శ్రీ మానేయక్కిరాల రామస్వామి ఆచార్యులవారి అధ్వర్యములో 1-1-64 న జరుగుతుంది,సంస్కృతీప్రదర్శనలు వుంటాయి

లేఖలు

అమలాపురం ఆస్పత్రిలో రోగులపట్ల అలక్ష్య వైఖరి

ఆర్యా,

సెంట్రలు డెల్టాలోని అమలాపురం రాజోలు, కొత్తపేట తాలూకాల మూడింటికి వైద్యంలో అమలాపురం ప్రభుత్వ ఆస్పత్రి మిక్కిలి ప్రాధాన్యత వహిస్తున్నది. నైసర్గికంగా చూచినట్లయితే యీ మూడు తాలూకాల ప్రజలు వైద్యంనిమిత్తం కాకినాడ రాజమండ్రి నర్సాపురంవంటి పెద్ద పట్టణాలకు వెళ్లటకు గోదావరి నదిని దాటవలసివున్నది అందువల్ల అమలాపురం ఆస్పత్రికి రోగుల రద్దీ ఎక్కువగా వుంటుంది. ఈఆస్పత్రిలో ప్రస్తుతం 60పడకలు వున్నాయి రోగుల రద్దీని దృష్టిలో వుంచుకొన్నట్లయితే యీ పడకలు సరిపోవు రోజుకు సుమారు 500 మంది ఔటు పేషంట్లు వచ్చి పోతూ వుంటారు ఇంతటి ప్రధానమైన ఆస్పత్రిగా నున్నందున దీనికి ఎక్స్‌రే యూనిట్ రక్తం బ్యాంకు' సౌకర్యములు కలుగచేయవలసిన అవసరమెంతైనా వుంది

ఇంతటి ప్రధానమైన ఆస్పత్రిలో రోగుల రద్దీకి సరిపోవు మందులుగాని, డాక్టర్లుగాని లేకపోవు వలన పేద, మధ్యతరగతి ప్రజలు అనేక యిబ్బందులకు గురికావలసి వస్తూంది. ఈఆస్పత్రికిఒక డాక్టరు,ఇద్దరులేడీడాక్టర్లు ఒక అనరరీ అసిస్టెంటు సర్జను నేత్రరోగములకై ఒక అనరరీ ఐ (నేత్రవైద్య) అసిస్టెంటు సర్జను ఉద్యోగములన్నవి. అయితే ఇంతవరకు ప్రభుత్వం ఒక డాక్టరును ఇద్దరు లేడీడాక్టర్లను మాత్రమే నియమించియున్నది. అనరరీ సర్జన్లను మాత్రం ఇంతవరకు నియమించలేదు ఈయిబ్బందుల వలన రోగులకు తగిన సౌకర్యములు లేక అనేక వ్యయ ప్రయాసలకోర్చి వారు కాకినాడ రాజమండ్రి పట్టణములకు పోవలసి వస్తూంది

ఈ యిబ్బందులకుతోడు ప్రస్తుతం మెడికల్ ఆఫీసరు నిర్లక్ష్యవైఖరి మూలంగా రోగులనేక యిబ్బందులకు గురియగు చున్నట్లును, ప్రాణహానికూడ జరుగు చున్నట్లు యీక్రింది ఘటనలవల్ల తెలుస్తూంది.

1 పోతుకుర్రు గ్రామానికి చెందిన [illegible] గారిని 30-9-63 వ తేదీని 8.40 గంటలకు ఎల్లెంపోటువలన వీరి సువారు ఆస్పత్రిలో చేర్చారు మెడికల్ ఆఫీసర్ యీ విషయం తెలిసికూడా రిక్షాపై దుర్గా నర్సింగ్‌హోమ్‌కు వెళ్ళి అక్కడ ఒకఆపరేషన్‌చేసి తిరిగి12గం30 నిముషములకు ఆస్పత్రికి తిరిగి వచ్చారు. ఈ విధంగా వైద్యం చేయుటలో ఆలస్యం జరిగినందున ఆ రోగి మరణించినట్లు తెలుస్తూంది

2 14-8-63 వ తేదీన శ్రీమతి చొల్లంగి చిట్టెమ్మ తలపై గాయం తగిలి ఆస్పత్రిలో తెల్లవారుఝామున 2 గంటలకు పురుషుల ఔట్ పేషంటు వార్డులో మెడికల్ ఆఫీసరుచే చేర్చుకోబడినది లేడిడాక్టరు ఉదయం 11గంటల 10 నిముషములకు వైద్యం చేశారు కాని ఆరోగి ఆస్పత్రిలోనే మరణించింది.

మెడికల్ ఆఫీసర్ లేడీ డాక్టరుపై ఒత్తిడి తీసుకొనివస్తూ, రోగులకు సకాలములో వైద్య సౌకర్యములు కలుగజేయుటలో ఆటంకములు కలుగజేస్తున్నట్లు తెలుస్తున్నది ఇదివరలో లేడీ డాక్టరు యీ ఒత్తిడి కారణంగా శలవుపెట్టి తదుపరి బదిలీ అయినట్లు తెలుస్తున్నది అప్పటినుండి ఒక లేడీడాక్టరే వుంటున్నారు

శ్రీమతి శ్రీకాకోళపు మహలక్ష్మి 28-11-63 న గం. 5-35 నిముషములకు ఆస్పత్రికి వచ్చిచేరింది లేడీ డాక్టరు ఆమెను పరీక్షించి ఆపరేషను చేయవలసి వుంటుందని చెప్పి యీ విషయం మెడికలాఫీసరుకు తెలియజేశారు మెడికల్ ఆఫీసరు తాను స్వయంగా పరీక్షచేస్తేనే గాని ఆపరేషను చేయ వీలులేదని అభ్యంతరం పెట్టారు. రోగి ప్రైవేటు అగుటవలన మెడికలాఫీసరు పరీక్ష చేయుటకు అంగీకరించలేదు అందుపై మెడికలాఫీసరు ఆపరేషను చేయుటకు లేడి డాక్టరుకు అనుమతి ఈయ లేదు, రోగి అనుమతికై డి. ఎం. ఓ. డి యం యస్ లకు టెలిగ్రాములు యిచ్చారు,

మెడికలాఫీసరుకు లేడీ డాక్టరుకు వున్న కలహంవల్ల లేడీ డాక్టరుకు కావలసిన మందులు ఇంజక్షన్లు ఇచ్చుటలో మెడికల్ ఆఫీసరు ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తున్నది

శ్రీమతి సరస్వతి అనే రోగి కడుపులో పుండువల్ల ఆస్పత్రిలో చేరారు. ఆమెకు మొదట్లో ఒక రోజు మాత్రం మందు యిచ్చి తదుపరి మందు ఇవ్వనరాకరించినట్లు తెల్సింది.

కొందరు దళారుల నేర్పాటుచేసుకొని డాక్టర్లు రోగుల వద్ద నుండి డబ్బు గుంజుతున్నట్లుకూడా తెలుస్తున్నది అంతేకాక ఆస్పత్రిలోని మందులు అపహరింపబడుచున్నట్లు యీ మధ్య డి యం ఓ దర్యాప్తులో తేలినట్లు యీ సందర్భంలో ఒక కాంపౌండరు బదిలీ చేయబడినట్లు తెలుస్తున్నది

లోగడ అనేక పర్యాయములు పట్టణ ప్రజానీకము యీ ఆస్పత్రిలో మంచి సౌకర్యముల కొరకు, అవినీతిని అరికట్టేందుకు తీవ్రమైన ఆందోళన జరిపారు - ప్రభుత్వం దర్యాప్తుచేసి బాధ్యులైన ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం అందరికితెలిసినదే

ప్రభుత్వం వెంటనే కదలి అమలాపురం హాస్పిటల్‌కు తగు సిబ్బందిని సౌకర్యములు కలుగజేయునట్లు, డాక్టర్ల యొక్క బాధ్యతారహితవైఖరిపై అవినీతిపై దర్యాప్తు జరిపి బాధ్యులైన వారిపై తగుచర్య తీసుకొనేట్లుగాను ప్రజలంతా ఏకమై ఆందోళనచేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము ఇట్లు

నరెళ్ళ రామారావు (తాలూకా రిక్షా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు) కె వీరరాఘవులు (అమలాపురం మునిసిపల్ యంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు) యస్ రంగనాథ్ (తాలూకా రంపపు మిల్లు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి) జి వీరభద్రరావు (మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి) యస్ చలపతిరావు (తాలూకా రైసుమిల్లు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు) అడపాల స్వామినాయుడు, (కోనసీమ ప్రెస్‌వర్కర్స్ యూనియన్ కార్యదర్శి గుబ్బల కాశయ్య. (పాల సరఫరా సంఘ కార్యదర్శి) కాళ్ళ సత్యనారాయణ (కోనసీమ హోటల్‌వర్కర్స్ యూనియన్ కార్యదర్శి) కొంకి నరసింహం (భీమనపల్లి శాఖ యువజనసంఘ అధ్యక్షులు)

పశుపోషకుల ఇబ్బందులు

ఆర్యా,

సారవంతములు బలవర్ధకములు అయిన పశుపోషకాహారముల ధరలు అపరిమితముగా పెరిగిపోతున్నందువల్ల పశువులను పోషించుట కఠిన సమస్యయై జిల్లాలోని పశు పోషకులకు పెద్ద దెబ్బగా పరిణమించినది పాడి పశువులను వీరి మందలు మందలుగా మదరాసు మొదలైన ప్రదేశాలకు పంపివేస్తున్నారు వీరి కష్టములకిది ప్రబల తార్కాణము నెల నెలా 150 పాడి పశువులకు పైగా ఇక్కడినుండి ఎగుమతి యగుచున్నవి

మదరాసు సమీపంలోనున్న మాధవరం కాలనీ యూనిట్లపై మోజుపడి, పశువుతో పాటు కొన్ని సందర్భాలలో పశు పోషకులు కూడ తరలి పోతున్నారు సరైన పశుపోషణ లేకపోతే పశువులకు క్షీణదశ వస్తుంది పోషణలేని పశువుల నుండి మంచిపాలు ఎక్కువపాలు ఆశించే అవకాశం వుండదు రెండు విధాలా వచ్చే యీ నష్టంవల్ల చివరకు మన ఆరోగ్యపుష్టి ఆర్థిక సంపద కూడ తగ్గుంకాగలవు

కృష్ణాజిల్లాలో చాల మంచి పశువు లున్నవి అఖిలభారత పశుప్రదర్శనముల పోటీలలో అవి గణనీయంగా పాల్గొంటున్నవి ఈ పశువుల తరలింపు ఎగుమతుల అపు చేయకపోతే పశుపోషణలో మన జిల్లావెనుకబడి క్షీణదశకు రావడమున్నూ విజయవాడలో 438 లక్షల వ్యయంతో నిర్మింపబడే పాలఫ్యాక్టరీ ఆర్థికముగా అపజయము పొందడమున్నూ సంభవించవచ్చు. ఫ్యాక్టరీకి పాలు సేకరించడములో జరిగే ఆలస్యము కూడ ఈ పరిస్థితిని ఎంతో క్లిష్టతరం చేస్తుంది.

ఐక్యరాజ్య శిశుసంవర్ధక నిధి విజయవాడలో సారవంతములగు పాల మిశ్రమం ఫ్యాక్టరీ నిర్మాణానికి 18 లక్షల విరాళమిచ్చింది. కాని ఆ నిర్మాణం పరిపూర్తికి 30 లక్షలు కావాలి. మన రాష్ట్రప్రభుత్వము తక్కిన 12 లక్షలు భరించేయవలెనంటోంది అయినా, మన పశు సంవర్ధకశాఖామంత్రి ఈ నిర్మాణ విషయంలో ఎంతో శ్రద్ధవహిస్తున్నారు ప్రభుత్వంనుండి యీ 12 లక్షలు అప్పుగా సంపాదించి అందుకు పరిహారంగా, ఫ్యాక్టరీకి సేకరించే పాలు లీటరుకు ఒకటి రెండు నయాపైసలు మినహాయించి పుచ్చుకునే యేర్పాటు చేస్తున్నారు. ఈ ఆలోచన ప్రశంసనీయంగాను వాంఛనీయంగాను వున్నది కాని, దీని ఆచరణలో జరుగుతున్న ఆలస్యం పశుపోషకులకు అనేక కష్టాలు కలిగిస్తున్నది

జిల్లా పశుపోషక సంఘంవారు పశుసంవర్ధకశాఖామంత్రి వద్దకు రాయబారంవెళ్ళి ఈ క్లిష్ట పరిస్థితులు విశదపరచి, యింకా కాలయాపన లేకుండా ఫ్యాక్టరీ నిర్మాణం త్వరితగతిని పూర్తి చేయవలెనని కోరడం ఎంతైనా అవసరం

ఫ్యాక్టరీ తాలూకు సారవంతమైన మిశ్రమములు ధాతువర్ధములను పోషకపదార్థముల తోను సమపాళమునబడి మిక్కిలి పుష్టికరమై చౌకగా లభిస్తూ పోషకులకు తక్కువ ఖరీదుతో ఎక్కువలాభం గడించే వీలు కల్పింపగలవు

తాత్కాలిక సౌకర్యముగా ప్రభుత్వం పశు పోషకులకు పంచదార ఫ్యాక్టరీలోని బెల్లపు మడ్డిని సక్రమ మార్గములద్వారా సరఫరా చేయవచ్చును ఈ ప్రాంతములవారికి ఆర్థిక భారము కొంత అధికముగా పడుతున్నందువల్ల ఫ్యాక్టరీకి పాలుసేకరించుటకూడ ఆలస్యం లేకుండా వెంటనే ప్రారంభించవచ్చును

ఇట్లు
పర్వతనేని వెంకటరత్నం
నూజెళ్ళ

డిసెంబరు ముగియవస్తున్నా బడ్జెట్‌ను ఆమోదించని దేవరకొండ సమితి

ఆర్యా,

నల్లగొండ జిల్లా దేవరకొండ పంచాయతీ సమితి సమావేశం సెప్టెంబరు నెలలో జరిగింది తిరిగి ఇంతవరకు సమావేశములేదు నవంబరు నెల లోగానే పంచాయతీ సమితులు తమ బడ్జెట్‌ను ఆమోదించి పంపవలెనని ప్రభుత్వం ఉత్తర్వు దేవరకొండ పంచాయతీ సమితి గత నాలుగు సంవత్సరాలనుండి నవంబరునెల మధ్యభాగంలోనే బడ్జెటు సమావేశంజరిపి, బడ్జెటు ఆమోదించేది కాని, యీ సంవత్సరం డిసెంబరు మూడవ వారం నడుస్తున్నప్పటికీ ఇంతవరకు సమావేశములేదు

నేటివరకు బడ్జెట్ ఆమోదించకుండా ఆలస్యం జరిగించిన బి డి వో ను వెంటనే సంజాయిషీకోరి వారిపై చర్యతీసుకొనవలసినదిగా ప్లానింగ్‌శాఖను కోరుతున్నాను

దాదాపు 10 మాసాల నుండి యీ సమితికి పంచాయతీ ఇన్స్పెక్టరులేక పంచాయతీల కార్యకలాపాలు మరీ మందగించినవి వెంటనే పంచాయతీ ఇన్స్పెక్టరును పంపించవలసినదిగా కోరుచున్నాను ఇట్లు

వి రామశర్మ
దేవరకొండ పంచాయతీ సమితి వుపాధ్యక్షులు

శాసనసభ్యుల జీతాలు పెంచుటకు అత్యవసరపరిస్థితి అడ్డురాలేదా?

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు అదనపు కరువుభత్యం రు 10 లు పెంచవలసినదిగా అనేక సంవత్సరాలనుండి విజ్ఞప్తులుగాను అసమ్మతి ప్రదర్శనలుగాను అనేకవిధాలుగా మంత్రులకు విన్నవించుకున్నను ఇంకా పరిశీలిస్తున్నామనీ, అత్యవసర పరిస్థితి అనీ కాలయాపన చేస్తూవస్తున్నారు

అటువంటి మంత్రులు గడచిన శాసనసభ సమావేశంలో రు 150 ల నుండి ఒక్కసారిగా రు 250 లకు శాసనసభ్యులజీతం పెంచే బిల్లును శ్రీ సంజీవరెడ్డిగారు ఆమోదింపజేసారు.

ది 8-11-63 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు కోర్కెల దినం రాష్ట్రమంతటా మొత్తంపై జరిపారు. అదే సందర్భంలో విజయనగరం బ్రాంచివారుకూడా వారి కార్యాలయంలో సభ జరిపారు ఆ సభలో స్థానిక శాసన సభ్యులు శ్రీ శ్రీరామమూర్తి (కాం) గారు మాట్లాడుతూ మీరు కోరినది సరియైనది అయినను ప్రస్తుతం దేశం కష్టపరిస్థితిలో వున్నదని యీ లాంటి అత్యవసర పరిస్థితిలో మరో ఆందోళనచేయడం సమంజసంగా లేదని ఒక వేళ ప్రభుత్వం వారు మీరు కోరిన విధంగా అదనపు కరువుభత్యం రు. 10 లు పెంచినా రెండవ సారి మీరు అడగరని గ్యారంటీ ఏమిటి? అన్నారు

అలాంటి దేశభక్తిగల కాంగ్రెసువారుశాసన సభ్యులకు ఒక్కసారిగా 150 నుండి 250 రూపాయలకు జీతం పెంచుతూ వచ్చిన జీతాల బిల్లు ప్రవేశపెట్టినపుడు. అత్యవసర పరిస్థితి ఏమయిందీ? వారు మాత్రం యికముందు జీతాలు పెంచుకోమని గ్యారంటీని ఎవరికిచ్చి యున్నారు?

ఇట్లు,
మొకర అప్పారావు,
విశాఖజిల్లా కమ్యూనిస్టుసమితి సభ్యుడు,
విజయనగరం.

హయ్యర్ సెకండరీ కోర్సు

ఆర్యా,

ఎడ్యుకేషన్ బోర్డువారు మామూలుగా సెకండరీ విద్యా విధానంగూడా ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ హయ్యర్ సెకండరీ విద్యా విధానంలో 7వ ఫారం ప్యాసయినట్లయినచో తిన్నగా డిగ్రీకోర్సులో జాయిన్ అవడానికి అవకాశం కల్గించినందులకు సంతోషించవలసిన విషయం అంతే గాకుండా అవకాశాలు లేక 7 వ ఫారం చదవలేని విద్యార్థులు అనగా, 6 వ ఫారం ప్యాసైన విద్యార్థులను ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసైనవారితో సమానం అని కూడా ప్రకటించారు. కానీ ఆ ఆచరణ ఎక్కడా జరగడంలేదు (ముఖ్యంగా ఉద్యోగ విషయాల) అందుకే యీ విద్యావిధానం పట్ల విద్యార్థులు రెండింటికి చెడ్డరేవడిలా తయారవుతున్నారు.

ఈ హయ్యర్ సెకండరీ విద్యావిధానంలో జనరల్ కాంపోజిట్, కమ్మర్షియల్ (సెక్రటేరియట్) అని 3 తెగలుగా విభజించారు. ఈ విధానం 4 వ ఫారం నుంచీ అమలు జరుగుతుంది. జనరల్, కాంపోజిట్‌విద్యార్థులకు మొత్తం అన్ని సబ్జక్టులని 4 గ్రూపులుగా విభజించారు 1వ గ్రూపు - తెలుగు, 2వ గ్రూపు-ఇంగ్లీషు 3వ గ్రూపు - లెక్కలు, హిస్టరీ సివిక్సు ఫిజికల్, నాచురల్ సైన్సులు, 4 వ గ్రూపు-హిందీకానీ సెక్రటేరియట్‌విద్యార్థులకు మాత్రం 3 గ్రూపులుగానే విభజించారు, 1 వ గ్రూపు- తెలుగు 2వ గ్రూపు- ఇంగ్లీషు 3వ గ్రూపు- లెక్కలు, హిస్టరీ సివిక్సు కామర్సు బుక్‌కీపింగు టైపు షార్టుహాండ్ మొత్తం 6 సబ్జక్టులని ఒకే గ్రూపులో ఇరికించడంలో గల శోచనీయమైన విషయం సాధారణంగా ఈ కోర్సు విద్యార్థులు 3 వ గ్రూపు షార్టుహాండ్‌లోనే ఎక్కువగా తప్పుతుంటారు. ఆ ఒక్క సబ్జక్టువల్ల మొత్తం గ్రూపు అంతా ప్రైవేటుగా కట్టుకోవాలి టైపు రైటింగ్ కూడా ఆ గ్రూపులోనే వుండడంవలన టైపు మిషన్‌ను పరీక్ష కొకసారి, మెకానిక్‌కొకసారి ప్రైవేట్ ఇన్స్టిట్యూట్‌ద్వారా అయా సెంటర్సుకు వెళ్లాలి. దీనివల్ల విపరీతమైన డబ్బు ఖర్చవడమేగాకుండా అనేక కష్టనష్టాలకు గురి కావల్సి వస్తోంది

ఈ మధ్య ఏడవ ఫారం ప్యాసైన విద్యార్థులు క్లాసు రావాలనే ఉద్దేశ్యంతో పి యు. సి లో చేరడం జరుగుతోంది. ఒకవేళ పి యు.సి. పోయినా ఏడవఫారం ప్యాసైనట్లు పరిగణిస్తున్నారు అటువంటప్పుడు ఏడవ ఫారం తప్పిన విద్యార్థులను పి యు సి లో చేర్చుకోవడంలో అతిశయోక్తి లేదేమో!

కాబట్టి ప్రభుత్వంవారు పై విషయాలను గుర్తించి (1) ఏడవఫారం తప్పిన విద్యార్థులను పి యు సి లో చేర్చుకోవడంగురించీ, (2) సెక్రటేరియట్ విద్యార్థులకు యస్. యస్. యల్ సి రూల్సు ప్రకారం బుక్‌కీపింగ్ షార్టుహాండ్ కలిపి ఏవరేజి చేయడమో లేక షార్టుహాండ్‌నుగాని, టైపురైటింగునుగాని వేరే 4 వ గ్రూపుగా నిర్ణయించడంగురించీ సత్వర చర్యలు తీసుకొని విద్యార్థుల పురోభివృద్ధికి తోడ్పడతారని ఆశిస్తున్నాను ఇట్లు

వేగి సత్యనారాయణమూర్తి,
జర్నలిస్టు పాలకొల్లు.

సభలు-సమావేశాలు

గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం 1964 జనవరి 3-4 తేదీలలో రేపల్లె పార్టీ కార్యాలయంలో జరుగుతుంది 3 వ తేదీ సాయంత్రం రెండు గంటలకు సమావేశం ప్రారంభమౌతుంది. తాలూకా కార్యవర్గ సమావేశం ఆ రోజే ఉదయం 8 గంటలకు జరుగుతుంది

• • •

గుంటూరుజిల్లా రైతు సంఘ కార్యవర్గ అత్యవసర సమావేశం ది 28-12-63 ఉదయం 8 గంటల నుంచి గుంటూరులో జరుగుతుంది. సభ్యులంతా ఇదే నోటీసుగా భావించి రావలెనని కార్యదర్శి శ్రీ మాదాల నారాయణస్వామిగారు కోరుతున్నారు.

• • •

వరంగల్‌జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం జనవరి 5 న సాయంకాలం 4 గంటలనుండి జిల్లాపార్టీ కార్యాలయంలో జరుగుతుంది

చర్చనీయాంశాలు జిల్లా అఖిలపక్షసదస్సు సత్యాగ్రహుల లిస్టు తయారీ

• • •

రాజోలు తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సాధారణ సమావేశం డిసెంబరు 30 వ ఉదయం 11 గంటలనుండి బి సావరంలో శ్రీ కుసుమ శ్రీరాములుగారి యింటివద్ద జరుగును.

నాల్గవ ప్రణాళిక ఆఖరుకు స్వయం పోషక ఆర్థిక విధానం

◆◆◆

ఏర్పడగలదని బొంబాయి బహిరంగసభలో ప్రధాని నెహ్రూ ప్రసంగం

గత రెండేళ్ళలో వ్యవసాయాభివృద్ధి కుంటుపడిందని ఒప్పుకోలు

బొంబాయి, డిసెంబరు 28

భారతదేశ ఆర్థికవిధానం నాల్గవ ప్రణాళిక ఆఖరుకు స్వయం పోషక ఆర్థిక విధానంగా అభివృద్ధి చెందగలదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ చౌపతీ మైదానంలో జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు

భారతదేశం అనుసరిస్తున్న తటస్థ విధానం ఒక మౌలిక విధానమనీ, ఎటువంటి పెద్ద యుద్ధమూ సంభవించకుండా చేయడంలో భారత దేశం తన బాధ్యతగా ఈ విధానాన్ని అనుసరించుతూందనీ శ్రీ నెహ్రూ అన్నారు ఎందుకంటే అణుబాంబులున్న ప్రస్తుత దశలో పెద్ద యుద్ధం ఏదైనా జరిగితే ప్రపంచమే నాశనమైపోతుందన్నారు

తటస్థవిధానాన్ని అవలంభించడం వలననే భారతదేశం ఏసైనిక కూటమిలోను చేరకుండా సిరాకరించి నిలబడ గల్గిందని అన్నారు

భారతదేశంలో దారిద్ర్యాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం ప్రణాళికా విధానాన్ని అవలంబించిందనీ, ఈ కృషి దేశంలో శాంతియుత విప్లవానికి దారితీస్తున్నదనీ దీనిఫలితాలు కొంతకాలానికిగాని తెలియవనీ అన్నారు

ప్రణాళికల వలన పారిశ్రామిక వ్యవసాయ రంగాలలో గణనీయమైన అభివృద్ధి జరిగిందనీ అయితే గత రెండేళ్లుగా వ్యవసాయ రంగంలో ఎక్కువ అభివృద్ధిని సాధించడం జరగనిమాట వి జ మే న నే అన్నారు భారతదేశంలో వ్యవసాయంలో కూడా అభివృద్ధిని సాధించాలనీ ఈ రంగంలో అన్ని రాష్ట్రాలకంటే పంజాబు మద్రాసు ఎక్కువ అభివృద్ధి పొందాయని అన్నారు భారత దేశంలో పారిశ్రామిక విప్లవం జరుగుతూందనీ విద్యుచ్ఛక్తి ఉక్కు ఉత్పత్తి బాగానేఅభివృద్ధి అయ్యాయనీ పారిశ్రామిక రంగంలోకూడా ఈ రెండు రాష్ట్రాలే ముందంజ వేశాయనీ నెహ్రూ అన్నారు ఈ అభివృద్ధికోసం ఇతర దేశాల సహాయం తీసుకోవడం జరుగుతూందనీ, అయితే మనదేశ ఆర్థిక విధానంపై విదేశాల పెత్తనం ఏర్పడటానికి వీలులేని విధంగానే ఈ సహాయం తీసుకుంటున్నామనీ అన్నారు

రాజకీయపరిణామాలగురించి మాట్లాడుతూ ప్రపంచ ఉద్రిక్తతను తగ్గించడానికి పాటుపడిన కెన్నెడీమృతి ఇటీవల పెద్ద సంఘటనల్లో ఒకటని అన్నారు మాస్కో అణ్వస్త్ర పాక్షికనిషేధ ఒప్పందాన్ని అంగీకరించడం ద్వారా కెన్నెడీ ప్రపంచ ఉద్రిక్తత నివారణ కృషిలో కొంత కృతకృత్యుడైనాడనీ కాని ఇంతలోనే ఆయన హత్యచేయబడ్డాడనీ, కెన్నెడీ విధానాలను అనుసరించుతానని అధ్యక్షుడు జాన్సన్ చెప్పడం ముదావహమనీ అన్నారు అమెరికా సోవియట్ దేశాలమధ్య ఇటువంటి ఒప్పందాలు ఇంకా జరగడం అవసర మన్నారు

భారతదేశానికి చైనా పాకిస్తాన్‌ల నుండి విపత్తు ఏర్పడుతూందనీ, శాంతియుత పద్ధతుల ద్వారా సరిహద్దు వివాదాలను పరిష్కరించుకొందామన్నప్పటికీ ఈ రెండు దేశాలు అందుకు తయారు కావడంలేదనీ అన్నారు కొలంబో ప్రతిపాదనలను చైనా తిరస్కరించినందుకు విమర్శించారు. ఈ ప్రమాదం నుండి కాపాడుకోవడమే అమెరికా సోవియట్ బ్రిటన్ దేశాలు నుండి ఆయుధాలు తెచ్చుకోడానికి కారణమనీ ఈ సహాయం తెచ్చుకున్నంత మాత్రాన భారత దేశం తన తాటస్థ్యాన్ని వదులు కున్నట్టు కాదనీ అన్నారు

సోషలిజం ప్రజా స్వామ్యం గురించిన కాంగ్రెస్ లక్ష్యంపై భువనేశ్వర్ సభలో తుది తీర్మానం చేస్తామన్నారు

మద్రాసులో ధాన్య సేకరణ పథకం

మద్రాసు డిసెంబరు 26

మిల్లర్ల నుండి, ధాన్యం వర్తకుల నుండి నిర్బంధంగా బియ్యాన్ని సేకరించే విధానాన్ని వచ్చే సంవత్సరం మద్రాసు ప్రభుత్వం అనుసరించవచ్చునని తెలుస్తున్నది రాష్ట్ర ప్రభుత్వ సెక్రటేరియట్‌లో నేడు జరిగిన మిల్లర్ల వర్తకుల సమావేశంలో ఈవిషయాన్ని చర్చించారు సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం పత్రికల వారితో మాట్లాడుతూ నిర్బంధ ధాన్య సేకరణకే ఎక్కువ అనుకూలత చూపబడుతూందని అన్నారు కేంద్ర ఆహారమంత్రితో సంప్రదించి తుది నిర్ణయం చేస్తామని అన్నారు రాష్ట్రంలో లక్షటన్నుల బియ్యం సేకరించాలని ప్రభుత్వం నిశ్చయించిందనీ జనవరి 15 నుండి లెవీ వసూళ్ళు ప్రారంభిస్తామనీ అన్నారు మిల్లర్లు వర్తకులు ఖరీదుచేసిన సరకులో నిర్ణీత శాతం ప్రభుత్వం తీసుకుంటుందన్నారు ధరలు తక్కువగా ఉన్నప్పుడే తగినంత సరకును ప్రభుత్వం సేకరించ దలచిందని అన్నారు స్వచ్ఛంద పద్ధతిని ఈ సంవత్సరం 60 వేల టన్నులను మాత్రమే ప్రభుత్వం సేకరించగలిగిందన్నారు

మైసూర్ ముఖ్యమంత్రి హైద్రాబాద్ రాక

జనవరి 1 న

హైద్రాబాద్ డిసెంబరు 28

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ యస్ నిజలింగప్ప ఢిల్లీనుండి విమానంలో వచ్చే జనవరి 1 న హైద్రాబాద్ చేరుకొని అదే రోజు రాత్రి 8 గంటలకు విమానంలో తిరిగి ఢిల్లీ వెళతారు వారు హైద్రాబాద్‌లో ఉన్నంత సేపు లేక్‌వ్యూ అతిథి భవనంలో మకాం చేస్తారు. (వి వి)

జపాన్‌లో అమెరికా సైనిక స్థావరాలు

రాజ్యాంగ బద్ధమేనని జపాన్ సుప్రీంకోర్టు సమర్థన

టోకియో డిసెంబరు 26

జపాన్‌లో అమెరికా సేనల స్థావరాలు రాజ్యాంగ చట్టబద్ధమేనంటూ జపాన్ సుప్రీం కోర్టు నేడు ఒక కేసువిషయంలోతీర్పు చెప్పింది

1957 జూలైలో 300 మంది విద్యార్థులు కార్మిక సంఘాల సభ్యులూ కలసి టోకియో నగర పొలిమేరలలో తచికావాలో గల అమెరికా వైమానిక కేంద్రంలో ప్రవేశించిన సందర్భంగా వారిపై ఈ కేసు మోపబడింది

ఆ సందర్భంగా ఏడుగురు వ్యక్తులు అరెస్టు చేయబడ్డారు అమెరికా-జపాను దేశాల ఒప్పందం ప్రకారం ప్రత్యేకక్రిమినల్ చట్టాన్ని ఉల్లంఘించారన్న నేరం వారిపై మోపారు టోకియో జిల్లాకోర్టు విచారించి జపాన్‌లో అమెరికాసేనలస్థావరంజపాన్ రాజ్యాంగ చట్టానికి విరుద్ధమని తీర్పు చెబుతూ వారిని విడుదల చేసింది

అప్పుడు ప్రాసిక్యూషన్ వారు జపాన్ సుప్రీం కోర్టుకు అప్పీలుచేశారు. సుప్రీంకోర్టు ఇప్పుడీ తీర్పుచెప్పింది

దేశరక్షణకై ప్రజలు మరింత హెచ్చుగా త్యాగాలు చెయ్యాలి

ఎర్నాకుళంలో రక్షణమంత్రి శ్రీ చావన్ ప్రసంగం

ఎర్నాకుళం, డిసెంబరు 28

దేశరక్షణ వ్యవహారం ప్రత్యేకించి చైనా దాడి అనంతరం కేవలం రక్షణ సమస్యగానే గాక, దీర్ఘకాలంపాటు ఎడతెగకుండా నిర్వహించవలసిన అనేక ముఖ్యసమస్యలలో ఒకటిగా తయారయిందని ప్రజలు మరింత హెచ్చుగా త్యాగాలు చేయవలసి వున్నదని రక్షణమంత్రి శ్రీ వై బి చావన్ నేడిక్కడ ప్రకటించారు

ఎర్నాకుళం మున్సిపాలిటీవారు తనకూ తన సతీమణికీ ఇచ్చిన సౌరసన్మానానికి ఆయన జవాబు చెబుతూ పైవిషయం చెప్పారు

బడ్జెటును సంక్షిప్త పరచాలని నిర్ణయం

కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ

న్యూఢిల్లీ డిసెంబరు 26

పార్లమెంటుకు సమర్పించే బడ్జెటు సూత్రాల వ్యత్యాసం తగ్గించాలని ఆర్థికమంత్రిత్వశాఖ నిర్ణయించింది, పార్లమెంటు అంచనాలసంఘం పబ్లిక్ అకౌంట్సు కమిటీల సిఫారసుల ననుసరించి ఈ నిర్ణయం చేశారు

ఒక డైట్ పత్రాలలో బ్యాలెన్సు షీట్లు సమర్పించే అవసరం లేదని నిర్ణయించారు బడ్జెటును సంక్షిప్తంగా సమర్పించడం వలన కాగితపు ఖర్చు తగ్గుతుంది ఎద్దులను సవ్యంగి ప్రవేశపెట్టుకొనే వీలు వుంటుంది

1962 63 నుండి కేంద్ర ప్రభుత్వ సంస్థల వార్షిక నివేదికను పార్లమెంటుకు సమర్పించాలని నిర్ణయించారు వార్షిక బడ్జెటు తరువాత సాధ్యమయినంత త్వరలో దీనిని ప్రవేశపెడతారు

పంచాయతీ సభ్యుల పదవీ కాలం

1964 జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వ ఆదేశం

హైద్రాబాద్ డిసెంబరు 28

ఆంధ్రప్రాంతంలో 1963 డిసెంబరు 31 తో పదవీకాలం ముగిసే అన్ని పంచాయతీలసభ్యుల పదవీకాలాన్ని 1964 జూన్ 30 వరకు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ఆదేశించింది

తెలంగాణాలో అన్ని పంచాయతీల పదవీ కాలాన్ని 1963 డిసెంబరు 31 నుండి 1964 జూన్ 30 వరకు పొడిగించాలనికూడా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణాలోని అన్నిజిల్లా కలెక్టర్లను ఆదేశించింది (వి వి)

వివేకానందుని స్మారక చిహ్నం

న్యూఢిల్లీ డిసెంబరు 28

కన్యాకుమారి అగ్రం వద్ద స్వామీ వివేకానందులు తపస్సు చేసిన గుట్టమీద స్మారక చిహ్నంగా వివేకానందుని విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి అవకాశం ఇవ్వాలని వివేకానంద స్మారక కమిటీ ప్రభుత్వాన్ని కోరింది.

పాత్రికేయులకు న్యాయమైన వేతనాలు

అఖిలభారత మహాసభ అధ్యక్షోపన్యాసంలో డిమాండ్

బొంబాయి డిసెంబరు 28

పాత్రికేయులకు న్యాయమైన వేతనాలు సాధించేందుకు తగు ప్రయత్నాలు చేయాలనీ, దేశమంతటా అన్ని స్థాయిలలోనూ ఉన్న పాత్రికేయులకు న్యాయమైన వేతనాలు నిర్ధింప జేయడానికి పాత్రికేయుల సమాఖ్య వేతన నిర్ణాయక సంఘాన్ని కలుసుకొనగలదనీనేడిక్కడ ప్రారంభమైన పాత్రికేయుల మహాసభ కు అధ్యక్షత వహించిన శ్రీ ఎ. ని బెనర్జీతెలియజేశారు

పత్రికా రచన సాంప్రదాయాన్ని నైతిక ప్రమాణాన్ని కాపాడ్డానికి ప్రెస్ కౌన్సిల్‌కు పాత్రికేయుల సమాఖ్య పూర్తి సహకారం ఇవ్వగలదని ఆయన హామీ యిచ్చారు ప్రెస్ కౌన్సిల్ నియమావళిలో కొన్ని మార్పులు అవసరమని పత్రికా రచనలో సమగ్రమైన శిక్షణకు నైతం కౌన్సిల్ తగు ఏర్పాట్లు చేయగలదనే తాను విశ్వసిస్తున్నానని చెప్పారు

పత్రికా సలహా సంఘాలనుగాని పత్రికా సలహా పద్ధతులనుగాని పాత్రికేయులసమాఖ్య వ్యతిరేకిస్తుందని ఆయన ప్రకటించారు

సాధారణ పరిస్థితులలోగాని లేదా అత్యవసర పరిస్థితులలోగాని పత్రికల నిర్వహణలో వేరువేరు ప్రమాణాలు నిర్ణయించడం మంచిది కాదని, ఏ పరిస్థితులలోనైనా పత్రికలు అనుసరించదగిన ప్రమాణాలు ఉన్నతంగానూ బాధ్యతాయుతంగానూ ఉండాలని శ్రీ బెనర్జీ పేర్కొన్నారు.

రాష్ట్రపతి సందేశం

మహాసభకు రాష్ట్రపతి రాధాకృష్ణ మధ్య ప్రదేశ్ గవర్నరు పటాస్కర్‌లు సందేశాలను పంపారు.

శ్రీ యం ఆర్. అప్పారావు

హైద్రాబాద్ డిసెంబరు 28

ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ఎక్సైజ్ మద్య పాననిషేధ సాంఘిక సంక్షేమశాఖల మంత్రి శ్రీ ఎం ఆర్ అప్పారావు 1964 జనవరి 4 న భువనేశ్వర్ వెళ్ళి జనవరి 13 న తిరిగి రాజధాని చేరుకొంటారు. (వి వి)

నికోషియాపై తిరిగి టర్కీ జెట్ విమానాలు

నికోసియా డిసెంబరు 29

నేటి సాయంకాలం టర్కీకి చెందిన రెండు జెట్ యుద్ధ విమానాలు నికోసియా దిశగా ఎగిరాయి చాల తక్కువ ఎత్తుగా ఈ విమానాలు ఎగిరాయి నిన్నకూడా ఇదే విధంగా విమానాలు ఎగిరాయి దానిని గురించి సైప్రెస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియోస్ భద్రతా సమితికి ఫిర్యాదు చేస్తూ సైప్రెస్ వ్యవహారాలలో టర్కీ జోక్యం కలిగించు కుంటున్న దన్నారు.

సైప్రెస్‌లోవున్న టర్కీమైనారిటీ వారిపై సైప్రెస్‌లో వుంటున్న గ్రీకులు అనేక దురంతాలు చేస్తున్నారని సైప్రెస్ ఉపాధ్యక్షుడు డా॥ ఫాజిల్ కుటిచుక్ నేడు ఆరోపించారు డా॥ ఫాజిల్ కుటిచుక్ సైప్రెస్‌లోవుంటున్నటర్కీ-

సైప్రెస్‌లో వుంటున్న టర్కీలలో కనీసం మూడువందల మంది గత కొద్ది రోజులలో ప్రాణాలు పోగొట్టుకున్నారని వారిలో అధిక భాగం స్త్రీలు పిల్లలని ఆయన విలేకరులతో అన్నారు

పాత పట్టణపు కోటబురుజులో కట్టిన తన రాతిగోడల ఇంటిలో ఆయన విలేకరుల సమావేశం జరిపారు ఆయన వయస్సు 57 సంవత్సరాలు. నికోసియాలోనే ఆయన జన్మించారు ఆయన వున్న ఇంటికిటికీలకు ఇసుకబస్తాలను అడ్డంపేశారు ఇంటిగోడలలో తుపాకిగుండ్ల రంధ్రాలు వున్నాయి

దురంతాలు జరుగుతున్నాయన్న తన ఆరోపణను బలపర్చటానికి డా కుటిచుక్ అనేక బొమ్మలను చూపించారు ఒక బొమ్మలో ఏడెనిమిదిమందిపిల్లలు ప్రాణాలు లొట్టిలో మృతులుగా వున్నారు

ఆహారానికీ నీళ్ళకు మందులకు చాల కొరతగా వున్నదని ఆయన తెలియచేశారు

పత్రికావిలేకరులతో బాటు అమెరికా రాయబారి ఫ్రాజర్‌విల్కిన్స్ కూడా డా కుటిచుక్ ఇంటికి వచ్చారు,

గతవారంలో ఇక్కడ తగాదా మొదలయిన తరువాత ఉపాధ్యక్షుడయిన ఆయన తన కోటలో వాస్తవంలో ఒక ఖైదీ గా వుంటూ వచ్చాడు కాల్పుల విరమణ ఒప్పందాన్ని సైప్రెస్‌లోని గ్రీకులు ఉల్లంఘించుతున్నారని ఆయన అన్నారు

సైప్రెస్‌లోని టర్కీవారితో క్రమశిక్షణ గట్టిగా వున్నదని పోరాట విరమణకు ఉత్తరువు జారిచేయడంతో వారు దానిని అమలు పరుస్తున్నారు.

పోరాటాన్ని విరమించి శాంతిని నెలకొల్పవలసినదిగా రేడియోలోఎవరితోనో ప్రకటింపచేయడం కన్నా అధ్యక్షుడు మకారియోస్ స్వయంగా విజ్ఞప్తి చేయడం బాగావుండేదని డా॥ కుటిచుక్ అన్నారు

మూడువందల మంది టర్కీలను గ్రీకులు పట్టుకొని డబ్బుకోసమని అట్టిపెట్టు కున్నారని ఆయన ఆరోపించారు

టర్కీ విదేశాంగ మంత్రి ప్రకటన

సైప్రెస్‌లో ప్రశాంతత వున్నప్పటికీ పరిస్థితులు తీవ్రంగా వున్నాయని టర్కీ విదేశాంగ మంత్రి పెరిదున్ కెమల్ ఎర్కిన్ నేడు అంకారాలో తెలియ చేశారు

పోరాట విరమణ నిర్ణయంపై వ్యాఖ్యానించమని విలేకరులు ప్రశ్నించగా సంతృప్తికరంగా ఉన్నదని ఆయన అన్నారు

బ్రిటిష్ టర్కీ, గ్రీకు దళాలు జోక్యం కలిగించుకోవాలన్న టర్కీ ప్రతిపాదనను అంగీకరించుతూ బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఆర్ ఎ బట్లర్ దగ్గరనుండి గతరాత్రి సందేశం అందినట్లు ఆయన తెలియజేశారు

జిరాస దగ్గరకు సైప్రెస్ ప్రభుత్వం వెళ్ళుతున్న విషయాన్ని గురించి ఎర్కిన్‌ను ప్రశ్నించగా వెళ్ళనివ్వండి, అప్పుడు ప్రపంచం అంతా మేము చెప్పేదేమిటో కూడావింటుంది అన్నారు

టర్కీలోని నైరుతి దిశగావున్న ఇస్కెండరున్ (అలెగ్జాండ్రిట్టా) ప్రాంతంలోని సైనిక దళాలను టర్కీ రెండవ సైన్యకమాండరు నేడు పర్యవేక్షించారు సైప్రెస్‌లోని పరిణామాలపై సంసిద్ధతను గురించి ఈ పరిశీలన జరిగినట్లు ఆయన పత్రికలవారితో అన్నారు

నాటోకూటమి ప్రత్యేక సమావేశం జరగాలట

ఏథెన్స్ డిసెంబరు 28

అట్లాంటిక్ కూటమి శాశ్వత మండలి ప్రత్యేక సమావేశం జరగాలని గ్రీక్‌ప్రభుత్వం కోరినట్లు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియ వచ్చింది

సైప్రెస్ దీవిపై జరిగే దాడి ప్రమాదం నుండి ఆ దీవిని ఏ విధంగా కాపాడాలి అనే సమస్యను పరిశీలించడానికై ఈ సమావేశం జరగాలని గ్రీక్ ప్రభుత్వం తెలియ జేసిందట.

భద్రతా సంఘానికి సైప్రెస్ ఫిర్యాదు

న్యూయార్క్, డిసెంబరు 28

సైప్రెస్ అంతరంగిక వ్యవహారాలలో టర్కీ జోక్యం చేసుకొన్నదని అందువల్ల అక్కడ ఏర్పడ్డ పరిస్థితిని విచారించాలని సైప్రెస్ నేడు భద్రతాసంఘాన్ని కోరింది

సైప్రెస్‌లోగల టర్కిష్ గ్రీక్‌పౌరులమధ్య ఇటీవల జరిగిన పోరాటం వల్ల ఏర్పడ్డ పరిస్థితిపై చర్చించడానికి భద్రతాసంఘాన్ని సమావేశ పరచాలని ఈ నెల భద్రతాసంఘానికి అధ్యక్షత వహించే అమెరికా ప్రతినిధి అడ్లయ్ స్టీవెన్‌సన్‌కు తాను లేఖ వ్రాశానని న్యూయార్కులో సైప్రెస్ రాయబారి జెనాన్ రోస్సిడెస్ తెలియచేశారు

రోస్సిడెస్ నేడు ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్‌ను కలుసుకొని 30 నిమిషాల పాటు ఆయనతో సంభాషించారు.

బ్రిటిష్ అధికారి నాయకత్వంక్రింద బ్రిటిష్, గ్రీక్, టర్కిష్ సైన్యాలు

సైప్రస్ అంగీకరించినట్లు టర్కీ ప్రకటన

యుద్ధవిరమణను స్థిరంచేసి శాంతిభద్రతలు కాపాడ్డానికి గ్రీసులో వున్న బ్రిటిష్ గ్రీక్ టర్కిష్ సేనలను బ్రిటిష్ అధికారి నాయకత్వంక్రింద ఉంచడానికి సైప్రెస్ ప్రభుత్వం అంగీకరించినట్లు నేడిక్కడ విడుదలైన సంయుక్త ప్రకటనలో టర్కీ ప్రభుత్వం ప్రకటించింది.

అంకారా లండన్, నికోసియా ఏథెన్స్‌లలో ఈ ప్రకటన ఏకకాలంలో విడుదల చేయబడుతున్నట్లు ఈ ప్రకటన తెలియజేసింది

సైప్రెస్‌లో పరిస్థితిని అదుపులో పెట్టడం కోసం బ్రిటిష్ గ్రీక్ టర్కిష్ ప్రభుత్వాలు చేస్తున్నకృషిని అమెరికా బలపరుస్తున్నదని వాషింగ్టన్‌లో అధికార వర్గాలు వెల్లడించాయి

స్వర్ణకారుల పునరావాస వసతులు

స్వీయవృత్తిలో స్వయం పోషకత్వమో, గ్రాంట్లు పొందడమో జరగాలట

న్యూఢిల్లీ డిసెంబరు 28

దేశమంతటా స్వర్ణకారులు తమ వృత్తిలో స్వయంపోషకులు కావడమో లేదా ప్రభుత్వం నుండి పునరావాస సౌకర్యాల నిమిత్తం గ్రాంట్లు కోరడమో ఈ రెండింటిలో ఏదో ఒక మార్గం అతిత్వరలోనే ఎంచుకోవలసి వుంటుందని నేడిక్కడ తెలియవచ్చింది.

స్వయంపోషకులు కాగోరే స్వర్ణకారులు లోగడ వున్న బంగారు నగలను కొత్తనగలుగా తిరిగి తయారు చేయడానికిగాని లేదా పద్నాలుగు క్యారెట్ల వన్నెరుమించిన నగలుగా తయారు చేయడానికిగాని అనుమతించబడతారు

పార్లమెంటు గత సమావేశంలో ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ఈ సమస్యపై స్వల్పమైన సౌకర్యాన్ని కలిగించడానికి చేసిన ప్రకటనకు ఇది అనుగుణంగానే ఉంది పై రెండు మార్గాలలో ఏదో ఒక మార్గం ఎంచుకోడానికి గడువుతేదీకూడానిర్ణయించబడుతుంది

పునరావాస సౌకర్యాలకై గ్రాంట్లుకోరేస్వర్ణకారులకందు నిమిత్తం డబ్బుఇవ్వబడుతుంది ఈ డబ్బుతో వారు సాగుచేసుకోడానికి పొలం కొనుక్కోవచ్చు లేదా చిన్నచిన్న స్కేలులోగాని పట్టణాలలోగాని అద్దెకు నడుపుకోడానికి స్కూటర్లు కొనుక్కోవచ్చు లేదా చిన్న వ్యాపారం చేసుకోడానికి అవసరమైన సాధన సంపత్తినైనా కొనుక్కోవచ్చు స్వర్ణకారులకు పునరావాస సౌకర్యాలు కల్పించడానికై కేంద్ర బడ్జెట్‌లో వచ్చే యేడాదికి కొంత డబ్బు కేటాయింపు జరపవచ్చని తెలుస్తోంది

వచ్చే ఫిబ్రవరిలో జరిగే పార్లమెంటు సమావేశంలో బంగారం కంట్రోలు బిల్లు ఆమోదించ బడవచ్చని భావించ బడుతోంది బంగారం కంట్రోలు ఉత్తరువుయొక్క మూల లక్ష్యాన్ని విడనాడకుండా ఈ ఉత్తరువును అమలుపరిచే సందర్భంలో బంగారం వ్యాపారులకు, స్వర్ణకారులకు ఎదుర్కొనే చిక్కులను ప్రభుత్వం ఈ బిల్లుద్వారా తొలగించడానికి కృషిచేయగలదని తెలుస్తోంది

థాయి విదేశాంగ మంత్రికి గ్రోమికో ఆహ్వానం

సోవియట్ సందర్శనకు

బాంకాక్ డిశంబరు 28

సోవియట్ యూనియన్ సందర్శించవలసిందిగా తనకు ఆహ్వానం వచ్చిందని అయితే దానిపై తాను ఎట్టి నిర్ణయాన్ని తీసుకోలేదని థాయిలాండ్ విదేశాంగమంత్రి కోమాన్ నేడు ప్రకటించారు

సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో తరపున 'ఇజ్వెస్తియా' పత్రిక సంపాదకుడు అడ్జూబె ఆసియా దేశాల పత్రికా సంపాదకుల మహాసభకు హాజరయినపుడు తనకు ఈ ఆహ్వానం అందచేశారని కోమాన్ తెలియచేశారు.

'భూటాన్ సరిహద్దుల్లో చైనీస్ సమీకరణ లేదు'

భూటాన్ ప్రధాని జిగ్మే డోర్జి వెల్లడి

గాంగ్‌టక్, డిసెంబరు 28

భూటాన్ సరిహద్దుల వెంట చైనా సైనిక సమీకరణలేదని భూటాన్ ప్రధాని జిగ్మే డోర్జి నేటిరాత్రి ఇక్కడ పత్రికల ప్రతినిధులతో చెప్పారు

అయితే చైనావారు సరిహద్దులలో ఔట్‌పోస్టులు మాత్రం నెలకొల్పారని ఆయన అన్నారు ఈ సంవత్సరం ప్రారంభంనుండి టిబెటుతో భూటాన్‌కున్న సరిహద్దును మూసివేశామని మొదట్లో టిబెట్ నుండి వచ్చే కాందిశీకులను మా దేశంలోకి రావడానికి అనుమతించాం కాని ఇప్పుడెవరినీ రానీయడం లేదని భూటాన్ ప్రధాని పేర్కొన్నారు

అవినీతి నిరోధానికై నిఘా

టెలిఫోన్ కార్యాలయంలో అధికారి నియామకం

హైద్రాబాద్ డిసెంబరు 28

హైద్రాబాద్ జిల్లా టెలిఫోన్ కార్యాలయోద్యోగులలో లంచగొండితనం, అవినీతి నేరాలను నిర్మూలించడంకోసం నిఘా అధికారి ఒకరు నియమించబడ్డారు ఫిర్యాదులను రహస్యంగా స్వీకరించి వాటిపై అర్థమైన చర్య తీసుకోవడం ఆయన విధి ఫిర్యాదులు చేయదలచినవారు ఏవరైనా సరే దర్యాప్తు కమిటీముందు హాజరు కావడానికి సన్నద్ధులై వుండాలి (వి వి)

అభ్యుదయ సాధనకు ఆధ్యాత్మికత, శాస్త్రజ్ఞానం

వినోబాభావే ప్రసంగం

రాయపూర్ డిసెంబరు 26

నేడు మత రాజకీయాల రోజులు చెల్లిపోయాయని నిజమైన అభ్యుదయం కోసం మానవులు శాస్త్రీయ విజ్ఞానం ఆధ్యాత్మికత వైపు చూస్తున్నారని ఆచార్య వినోబా భావే నేడిక్కడ చెప్పారు

సర్వ సేవాసంఘానికి చెందిన శాస్త్రీయ ఆధ్యాత్మిక కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ మానవ ప్రయోజనాలకై శాస్త్రవిజ్ఞానాన్ని ఉపయోగించవలసిందిగా ఆయన అభ్యర్థించారు

కాను, మరో ముగ్గురు సభ్యులు దేశంలోని ఎది విశ్వవిద్యాలయాలను సందర్శించి శాస్త్రవేత్తలతోను పండితులతోను మాటలతోను చర్చించామని వారు శాస్త్రీయ విజ్ఞానం ఆధ్యాత్మికతల సమన్వయాన్నిగురించి కమిటీ ఉపేక్షాలతో ఏకీభవించారని ఈ కమిటీ కన్వీనరు కృష్ణరాజ మెహతా తన నివేదికలో తెలియజేశారు

సమాజ వికాసానికి శాస్త్ర వినియోగం గురించి చర్చించే నిమిత్తం ప్రాక్ పశ్చిమ దేశాలలోని ప్రముఖ శాస్త్రవేత్తలతో వచ్చే జనవరి 23 వ తేదీన మహాసభ జరుగుతుంది ఈ కమిటీ కార్యదర్శి కృష్ణ కాంత్ తెలియజేశారు

పంజాబ్ ఆర్థిక మంత్రి డాక్టర్ గోపీచంద్ భార్గవాకు కొద్దిగా గుండె జబ్బు వచ్చినందున ఆయన కార్యక్రమాలన్నిటినీ రద్దు చేసుకున్నారు.

విజయవాడకు పంచదార కోటా

జనవరి నెలకు నిర్ణయిస్తూ జిల్లాకలెక్టరు ప్రకటన

చిలకలపూడి డిసెంబరు 28

విజయవాడ పట్టణంలోనూ తాలూకాలోనూ జనవరి నెలకు పంచదార 300 టన్నులను విడుదల చేసినట్లు కృష్ణాజిల్లా కలెక్టరు నేడొక ప్రకటన చేశారు.

పదేసి రోజులకో మారు చిల్లర వర్తకులు పంచదార పంపిణీ చేస్తారు 5 గురులోపు జనం వున్న ఇంటికార్డుమీద 1 + 2 + 1 కిలోలను 5 మందికి పైబడ్డ కుటుంబాలవారికి 2 + 2 + 1కిలోలను జనవరి నెలలో ఇస్తారు

కేరళలో జిల్లాకొక సహకార నూలుమిల్లు

త్రివేండ్రం డిసెంబరు 27

రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలోనూకూడా కనీసం ఒక్కొక్క నూలుమిల్లును సహకార పద్ధతిమీద స్థాపించాలనే పథకానికి కేరళ ప్రభుత్వం త్వరలో తుదిరూపం ఇవ్వగలదని తెలుస్తూంది

ప్రతి మిల్లులోనూ పన్నెండువేల కదుళ్ళను నెలకొల్పుతారనీ 60 లక్షల రూపాయలుపెట్టుబడి పెడతారనీ చెప్పబడుతూంది

వాటాదార్లంతా మొత్తం వాటా ధనంలో 12 5 లక్షల రూపాయలను మాత్రం యివ్వవలసి వుంటుంది. 39 లక్షలను ఇండియన్ ఫైనాన్సు కార్పొరేషను ఇస్తుంది. 11 లక్షలను అఖిల భారత చేనేత బోర్డు ఋణం నుంచి రాష్ట్ర ప్రభుత్వం సర్దుతుంది. ఏడున్నర లక్షలను రాష్ట్ర ప్రభుత్వమే అప్పుగా ఇస్తుంది

ఈ పథకాన్ని గురించి చర్చించేటందుకు సహకారోద్యమ కార్యకర్తలను సమావేశ పరచడానికి ప్రభుత్వం ఆలోచిస్తూంది

మైసూర్ అసెంబ్లీలో ప్రతిపక్షాల వాకౌట్

విద్యార్థుల కోర్కెలపై ప్రభుత్వ కాలయాపన విధానానికి నిరసనగా

బెంగుళూరు డిసెంబరు 28

లోగడ కలిగించిన ఉచిత విద్యాసౌకర్యాలను పునరుద్ధరించాలనే విద్యార్థుల కోర్కెలపై తన నిర్ణయాన్ని ప్రకటించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జాగుసేత ఎత్తుగడలు అనుసరిస్తున్నందుకు నిరసన తెల్పుతూ మైసూర్ శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు నేడు వాకౌట్ చేశారు.

ఈ నెల 12 నుంచి పాత మైసూరు ప్రాంతపు కళాశాలల విద్యార్థులు సమ్మె చేస్తున్నారు వారు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఈ రాత్రికిగాని, లేదా రేపు రాత్రికిగాని కలుసుకోనున్నారు.

శాసనసభలో ఇండిపెండెంట్ సభ్యుడొకరు కర్నాటక ప్రాంత పి యస్ పి ప్రధాన కార్యదర్శి మరొకరూ విద్యార్థుల కోర్కెలపై రాష్ట్రశాసనసభ యెదుట చేస్తున్న నిరాహార దీక్ష నేడు మూడవ రోజున ప్రవేశించింది

నేడు శాసనసభలో ప్రతిపక్ష సభ్యులనేకులు విద్యార్థుల సమ్మెపై ప్రభుత్వ నిర్ణయమేమిటో కనుగొనడంకోసం నాలుసార్లు ప్రయత్నం చేశారు కాని వారి ప్రయత్నాలు ఫలించలేదు.

ఈ సమస్యపై రెండవసారి ప్రస్తావించిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప జోక్యం చేసుకొని విద్యార్థులను ఈ రాత్రికి గాని, లేదా రేపు ఉదయంగాని కలుసుకొనబోతున్నానని అందువల్ల ఈ సమస్యపై ఏ విషయము చెప్పడమైనా సమంజసంగా వుండదని అన్నారు

శ్రీ డి. ఆర్. చవన్ గాంగ్‌టక్ రాక

గాంగ్‌టక్, డిసెంబరు 28

సిక్కిం మహారాజా అంత్యక్రియలలో పాల్గొనడానికి భారతప్రభుత్వ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి ఆర్ చవన్ భూటాన్ ప్రధాని జిగ్మే డోర్జిలు నేడిక్కడ చేరుకొన్నారు

జనుముపంట అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకం

న్యూఢిల్లీ డిసెంబరు 28

భారతదేశంలో పండే జనుముపంట నాణ్యతను ఫలసాయాన్ని పెంచాలని వ్యవసాయ మంత్రిత్వశాఖ ఒక కొత్త పథకాన్ని తయారు చేసింది

ఈ పథకం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకు రు 3 కోట్లు అప్పుగా ఇస్తారు రాష్ట్ర ప్రభుత్వాలు జనపనార అభివృద్ధి సంయుక్త డైరక్టర్‌ను నియమించవచ్చు

సైప్రస్‌లో యుద్ధ విరమణపై అజమాయిషీ ప్రారంభం

నికోసియా డిసెంబరు 28

నాలుగు రోజులపాటు ఉధృతంగా చెలరేగిన సంఘర్షణల అనంతరం సైప్రెస్‌లోని బ్రిటిష్ గ్రీక్ టర్కిష్ సైనికదళాలు నేడు బ్రిటిష్ సైనికాధికారి నాయకత్వం క్రింద పోరాట విరమణ అమలుపై అజమాయిషీ ప్రారంభించాయి

బ్రిటిష్ అజమాయిషీ క్రింద పోరాట విరమణకు నిన్న అంగీకారం కుదిరింది

శాంతి భద్రతల పరిరక్షణకై దేశంలోని బ్రిటిష్ గ్రీక్ టర్కీసైన్యాలు ఒక బ్రిటిష్ అధికారి సమిష్టి నాయకత్వం క్రింద ఉంచబడతాయని అధ్యక్ష కార్యాలయం నేడు ప్రకటించింది.

ధరల స్థిరీకరణ బాధ్యత ప్రధానంగా రాష్ట్రాలదేనట!

◆◆◆

మద్రాసులో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వివరణ

మద్రాసు, డిసెంబరు 28

అత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంవలన వేతనాలమీద జీవించేవారు చాలా యిబ్బందుల పాలవుతున్నారనీ ఈ ధరలను అదుపులోనికి తీసుకురావడానికి ఏమిచేయదలచారనీ నేడిక్కడ పత్రికా విలేకరులు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారిని అడిగారు ఈ ప్రశ్నకు శ్రీ టి టి కె సమాధానం చెబుతూ ధరలను అదుపులో పెట్టడంలో ప్రధానబాధ్యత రాష్ట్రాలదేనని ఈ విషయంలో కేంద్రం చేయగల్గేది చాలా కొద్ది అనీ అన్నారు

శ్రీ కృష్ణమాచారి నేడు బొంబాయి నుండి విమానంలో ఇక్కడకు వచ్చారు ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మద్రాసును 'ఏ' తరగతి నగరంగా పెంపుదల చేయడం వలన సుమారు 87 వేల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులకు అధిక ధరల ఎలవెన్సు పెరుగుతుందన్నారు

భాకీ జలవిద్యుత్ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం స్వయంగా నిర్మించే బాధ్యత వహించాలని శ్రీ కృష్ణమాచారి చెప్పిన విషయాన్ని వివరించవలసిందిగా విలేకరులు కోరారు శ్రీ కృష్ణమాచారి దీనికి సమాధానంయిస్తూ స్వల్ప మాత్ర ఆదాయాన్నిచ్చే ప్రాజెక్టులకొక లాభసాటి ప్రాజెక్టులగురించే తాను ఈ విషయాన్ని చెప్పానన్నారు

భారతదేశానికి విదేశీ పెట్టుబడి వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయంటూ కొందరు అంచనా వేస్తున్నారనీ కాని అటువంటి అవకాశాలు బాగానే ఉన్నాయని తాను అభిప్రాయపడుతున్నట్లు తెలిపారు. ప్రైవేటు పెట్టుబడిదారులతోనేగాక ప్రభుత్వంతో కూడా కలిసి పరిశ్రమలు పెట్టడానికి విదేశీ పెట్టుబడిదారులు చాలా ముందుకు వస్తున్నారని అన్నారు

పారిశ్రామిక పెట్టుబడి కార్పొరేషనును మీరు తలపెట్టిన అభివృద్ధి బ్యాంకుతో విలీనం చేస్తారా అని అడిగిన ప్రశ్నకు సమాధానం యిస్తూ, యిందుకు ఒక స్వతంత్ర సంస్థను ఏర్పరచడమే తమ ఉద్దేశమన్నారు పరిశ్రమలకు ఋణాలు ఇచ్చే చిన్న చిన్న సంస్థలను ఇందులో కలిపి వేయడమే తమ అభిప్రాయమన్నారు

అధిక లాభాలపన్నును రద్దుచేయడంగాని, లేక సవరించడంగాని చేస్తారా అన్న ప్రశ్నకు శ్రీ కృష్ణమాచారి సమాధానమిస్తూ ఈ విషయమై తన ఆలోచన ఏ విధంగా ఉన్నదో బడ్జెట్‌ముందు బైట పెట్టజాలనని అన్నారు ఈ అధికలాభాలపన్ను గురించి ఏకాభిప్రాయంలేదు కొంతమందికి తమ పోటీదారులను దెబ్బగొడుతుంది గనుక ఇది ఉండటం మంచిదేనంటున్నారు మరికొందరు దీనిని తొలగించివేయా లంటున్నారు." అని అన్నారు.

ఇరాక్ మంత్రి అరబ్ రిపబ్లిక్ సందర్శన

బాగ్దాద్ డిసెంబరు 28

ఇరాక్ మంత్రి బ్రిగేడియర్ అబ్దుల్ కరీం తాను త్వరలోనే ఐక్య అరబ్‌రిపబ్లిక్ సందర్శించనున్నట్లు నేడిక్కడ ఒక పత్రికా సమావేశంలో తెలియజేశారు

ఏప్రిల్ ఒడంబడికను పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరుపుతామని ఆయన తెలియజేశారు ఇరాక్ సిరియా ఐక్య అరబ్ రిపబ్లిక్ మూడు దేశాలను ఫెడరల్ యూనియన్‌గా రూపొందించడానికి ఒడంబడిక చేశారు ఆ ఒడంబడికపై గత సెప్టెంబరులో ఈ మూడు రాజ్యాలు సంతకాలు చేశాయి

స్థానిక పత్రికలపై విధించిన ఆంక్షలు ఈ సంవత్సరంలోనే రద్దుచేయ బడతాయని నిర్మాణాత్మక విమర్శలకు తమ ప్రభుత్వం భయపడదని ఆయన తెలియ జేశారు విదేశీ పత్రికా విలేకరులపై విధించిన ఆంక్షలనుకూడ సడలిస్తామనీ చెప్పారు

హైద్రాబాద్‌లో అంతర్జాతీయ జీవన సమావేశం ప్రారంభమయింది

పురందరదాసు చతుశ్శతాబ్ది

మంగళూరు డిసెంబరు 28

సుప్రసిద్ధ కర్ణాట వాగ్గేయకారుడు శ్రీ పురందరదాసు నాలుగోశతాబ్ది వర్ధంతి ఉత్సవం ఈ నెల 23, 29, 30 తేదీలలో ఉడిపి సంగీత సభ ఆధ్వర్యాన మంగుళూరులో జరుగుతుంది

సంస్కృతి చరిత్ర పరిశోధన ఆవశ్యకత

భారతీయచరిత్ర కాంగ్రెస్ అధ్యక్షోపన్యాసం

పూనా డిసెంబరు 27

భారతీయ సంస్కృతిలోని వివిధ కేంద్రాల సంస్కృతీ చరిత్ర పరిశోధనకు ఎక్కువ శ్రద్ధవహించవలసినదిగా భారతీయ చరిత్ర కాంగ్రెసు అధ్యక్షుడు ప్రొఫెసర్ హెచ్ కె షెర్వాని నేడు చరిత్రకారులకు విజ్ఞప్తి చేశారు

అటువంటి అధ్యయనంవలన చాల ప్రయోజనం వుంటుందని ఆయన భారత చరిత్ర కాంగ్రెసు 26 వ మహాసభలో అధ్యక్షోపన్యాసం ఇస్తూ అన్నారు

మధ్యయుగాలలోను నవీనయుగ ప్రారంభంలోను సంస్కృతీ కేంద్రాలు నిర్వహించిన కృషి గణనీయంగా వున్నదని ఆయనఅన్నారు

భారతీయుల సంస్కృతీ చరిత్రపట్ల చాల తక్కువశ్రద్ధ వహించడం జరిగిందని ప్రొఫెసర్ షేర్వాని అన్నారు ఇంతకుముందు దశలను గురించి చాలమంది ఇంగ్లీషువారు చరిత్రలో వంశాలు రాజవంశాల కలహాలు హత్యలు ప్రజా హత్యలను మాత్రమే గమనించడం జరిగింది కేవలం రాజకీయ దృక్పథంతోనే ఎక్కువగా వారు చరిత్రను లిఖించారు

భారతీయ కళ వాస్తుశాస్త్రం శిల్పశాస్త్రం సాహిత్యం సంగీతం నృత్యం, వీటిని చాల వరకు అవజ్ఞ చేయడం జరిగింది ఇందుకు కారణం, వారివద్దవున్న చరిత్ర సామగ్రిలో ఈ విషయమై ఏమి వ్రాసి వుండక పోవడమో లేక వారు రాజ వంశాల స్థాపన పతనాల గురించి మాత్రమే ఎక్కువ ఆసక్తి కలిగి వుండటమో అయి వుంటుంది

విదేశచరిత్రకారుల ధోరణి

వీరిలో చాలమంది మన చరిత్రపట్ల నిరసన భావం కలిగి వుండేవారు ఉదాహరణకు మెకాలేకు మన సాహిత్యంలోను చరిత్రలోను ఇతర విషయాలలోను ఎనికివచ్చే అంశమేదీ కనపడనే లేదు

వారిదృష్టి ప్రధానంగా మొఘల్ రాజవంశానికి చెందిన వివరాలపై వుండేది ఆ వంశంవారికి బ్రిటిష్‌వారు మొదట్లో పింఛను ఇచ్చి తర్వాత క్రమంగా తొలగించి వేశారు చరిత్రకారులు ఢిల్లీలోను, ఆగ్రాలోను అభివృద్ధి చెందిన సంస్కృతికి ఒక రకంగా దారితీసిన భారతీయ సంస్కృతి వివిధ కేంద్రాలను గురించి ఎరిగణనలోనికి తీసుకొనడమే జరగలేదు

జీవితంలోని మరే రంగంలోను కనపడని విధంగా కళా రంగంలో ఒక దేశ లక్షణాలు శాశ్వతంగా కనపడతాయి అని ఆయనఅన్నారు

రాజకీయవేత్తలు అధికార తంత్రయవరులు అన్ని దేశాలలోను అన్ని కాలాలలోను పోట్లాడుకుంటూ వుండవచ్చు కాని ఒకజాతి స్వభావము ఆశలు ఆకాంక్షలు శాశ్వతంగా వస్తుశాస్త్రము చిత్రలేఖనము / వగైరాలవంటి కళలలో బయటపడతాయి భారతదేశమంతటా వుండే బ్రహ్మాండమైన దేవాలయాలు, మశీదులు ఇతర నిర్మాణాలు మనదేశంలో విభిన్నత్వంలోని ఏకత్వాన్ని తెలియచెబుతూ వుంటాయి. ఇందులోనే భారతీయుల గొప్పతనం ఇమిడివున్నది. వివిధ సంస్కృతులు ఒకరకమయిన సంస్కృతి అభివృద్ధిచెందటానికి దారితీయడం భారతదేశానికి మాత్రమే ప్రత్యేకమయిన ఘటన కాదు ఎమైక్య సంస్కృతిగల అన్ని దేశాలలోను వివిధ సంస్కృతులు ఐక్యపరిచే అంశాలుగా వుంటూ వచ్చాయి వాస్తవంలో ఒకేరకమైన సంస్కృతి ప్రధానంగా గల దేశాలు చాల తక్కువగా వున్నాయి

భారతదేశపువిస్తీర్ణం భూగోళాల కారణం వలన అనేక సంస్కృతులు ఒకదానిపై ఒకటి ప్రభావం కలిగివుండటం కనబడుతుంది విభిన్న సంస్కృతులు మన ఐక్యతకు దెబ్బతీస్తాయని భావించడానికి ఆస్కారం కనపడదు

హిందూ - ముస్లిం సంస్కృతులు

భారతదేశంలో ప్రధాన సంస్కృతులయిన హిందూ, మహ్మదీయ సంస్కృతుల మధ్య పైరుధ్యాలను గురించి ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు పైకి ఇవి పరస్పర విరుద్ధంగా కనపడుతూవుంటాయి కాని వాస్తవంలో కలసి సహజీవనం గడుపుతూ ఇవి అభివృద్ధి చెందాయి. ఇవి రెండు కలసి నిఎుండదగిన

(మిగతా 2 వ పేజీలో)

ఏజెంట్లు కావలెను

క్రొత్తగా దిగుమతి కాబడిన వాచీలకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను వ్రాయండి

Vijayarajan Watch Co,
P B No 3068 Bombay-3 BR

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా వినుకొండ పంచాయతి యొక్క నాలుగు తారురోడ్లు వేయుటకు సీలు టెండర్లు ది 6-1-1964 తేదీ సాయంత్రము 5 గంటలకు లోపుగా కోరబడుచున్నవి తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును

4 రోడ్ల ఎస్టిమేట్లు మొత్తం రూ 26300/- డిపాజిట్టు 5 పర్సెంటు

జీ యమ్ ప్రకాశరావు
ఎగ్జిక్యూటివు ఆఫీసరు వినుకొండ పంచాయతి

జిల్లాస్థాయిలో సమర్థవంతమైన పరిపాలనా పథకం

న్యూఢిల్లీ డిసెంబరు 28

జిల్లాలలో సమర్థవంతమైన పరిపాలన నెలకొల్పడానికి ప్రజల సాధక బాధకాలను తీర్చడానికి రూపొందించే పథకం గురించి రాష్ట్రాలలోని హోంమంత్రుల అభిప్రాయాలను వివరించవలసినదిగా కేంద్ర హోం మంత్రి శ్రీ నందా రేపు శనివారం దీనిపై జరగబోయే మహాసభలో కోరుతారని తెలుస్తున్నది

ప్రభుత్వోద్యోగుల అవినీతి వ్యవహారాలను దర్యాప్తు చేసేందుకు కేంద్ర విజిలెన్సు కమీషన్ రీతిలో రాష్ట్రాలలోకూడ విజిలెన్సు కమిటీలను యేర్పాటుచేయడం విషయమై శ్రీ నందా వీరితో చర్చిస్తారు రాష్ట్రాలలో పరిపాలనా సంస్కరణలను అమలు జరిపేందుకు సరియైన యంత్రాంగాన్ని యేర్పాటుచేసే విషయంపై గూడ శ్రీ నందా సమాలోచిస్తారు

అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
(ప్రాజెక్టు — విభాగము)

శ్రీశైలము ప్రాజెక్టు - శ్రీశైలము.

టెండరునోటీసు నెం 4/63-64, 8/63-64, మరియు 12/63-64 నకు సవరణ

I టెండరు నోటీసు. 4/63-64

పని పేరు 1 శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాదుల త్రవ్వుట
(ఎ) బ్లాకు నెం 14 (బి) బ్లాకు నెం 15, (సి) బ్లాకు నెం 16

చదువుము (READ)	బదులు (FOR)
(i) చైనేజి 10 + 68 నుండి 12 + 80 వరకు	బ్లాకు నెం 14 to 16
(ii) కంట్రాక్టు ఫారం (k 2) కె 2	(L S) యల్ యస్
(iii) ప్రథమ ధరావతు రూ 6,400/-	రూ 7 500/-
(iv) అదనపు ధరావతు లేదు	రూ 7 500/-
(v) కంట్రాక్టు కాలపరిమితి 9 నెలలు	ఒక సంవత్సరము
(vi) టెండర్లుపుచ్చుకొను ఆఖరు తేదీ ఇపుడు ది 21-1-1964 సాయంత్రం గం 4 ల వరకు పొడిగించబడినది	30-12-1963
(vii) టెండరు షెడ్యూల్సు కొరకు అప్లికేషనులు పుచ్చుకొను ఆఖరు తేదీ 6-1-1964	30-9-63
(viii) టెండరు షెడ్యూల్సు సప్లయి చేయు తేది 7-1-1964	1-10-63

షరా మిగతా నిబంధనలలో మార్పు లేదు

II టెండరు నోటీసు 8/63-64

పని పేరు (1) శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాదుల త్రవ్వుట.
(ఎ) బ్లాకు నెం 1
(బి) బ్లాకు నెం 2
(సి) బ్లాకు నెం. 3
(డి) బ్లాకు నెం 4
ఈ పనినిగురించి ప్రత్యేకమయిన ప్రకటన చేయబడును.
(2) శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాది త్రవ్వుట
బ్లాకు నెం 17, 18 మరియు 19

చదువుము	బదులు
(i) చైనేజి 12+80 నుండి 15+45 వరకు	బ్లాకు నెం 17 18 మరియు 19,
(ii) కంట్రాక్టు ఫారము k2 (కె2)	యల్, యస్ (L S)
(iii) ప్రథమ ధరావతు రు 12 000/-	రు, 15 000/-
(iv) అదనపు ధరావతు లేదు	రు 15,000/-
(v) కంట్రాక్టు కాలపరిమితి 9 నెలలు	ఒక సంవత్సరము
(vi) టెండర్లు పుచ్చుకొను ఆఖరుతేది ఇపుడు ది 21-1-1964 సాయంత్రము 4 గంటలవరకు పొడిగించబడినది	30-12-63
(vii) టెండరు షెడ్యూల్సుకొరకు అప్లికేషనులు పుచ్చుకొను ఆఖరు తేదీ 6-1-1964	5-10-63
(viii) టెండరు షెడ్యూల్సు సప్లయిచేయు తేది 7-1-1964	15-10-63

షరా : మిగతా నిబంధనలలో మార్పులేదు.

III టెండరు నోటీసు నెం 12/63-64

పని పేరు : (1) శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాది త్రవ్వుట.
బ్లాకు నెం. 5 మరియు 6.

చదువుము	బదులు
(i) చైనేజి 4+98 నుండి 5+40 వరకు	బ్లాకు నెం 5 మరియు 6
(ii) కంట్రాక్టు ఫారము (k2) కె-2	(L S) యల్ యస్
(iii) ప్రథమ ధరావతు రు 12,000/-	రు 12 000/-
(iv) అదనపు ధరావతు లేదు	రు 12 000/-
(v) కంట్రాక్టు కాలపరిమితి 9 నెలలు	6 నెలలు
(vi) టెండర్లు పుచ్చుకొను ఆఖరు తేది ఇపుడు 21-1-64 సాయంత్రం 4 గం॥వరకు పొడిగించబడినది	30-12-63
(vii) టెండరు షెడ్యూల్సు కొరకు అప్లికేషనులు పుచ్చుకొను ఆఖరు తేది 6-1-1964	4-11-63
(viii) టెండరు షెడ్యూల్సు సప్లయిచేయు తేది 7-1-1964	8-11-63

షరా మిగతా నిబంధనలలో మార్పులేదు

అయిటము 2 శ్రీశైలముప్రాజెక్టు డాము పునాదిత్రవ్వుట బ్లాకు నెం 7

(i) చైనేజి 5+40 నుండి 6+50 వరకు	బ్లాకు నెం 7
(ii) కంట్రాక్టు ఫారము కె-2 (k2)	యల్ యస్ (L S)
(iii) ప్రథమ ధరావతు రు 17 000	రు 24 000/-
(iv) అదనపు ధరావతు లేదు	రు 24 000/-
(v) కంట్రాక్టు కాలపరిమితి 9 నెలలు	18 నెలలు
(vi) టెండర్లు పుచ్చుకొను ఆఖరు తేదీ ఇపుడు ది 21-1-1964 సాయంత్రము 4 గం॥ వరకు పొడిగించబడినది	30-12-63
(vii) టెండరు షెడ్యూల్సు కొరకు అప్లికేషనులు పుచ్చుకొను ఆఖరు తేదీ 6-1-64	4-11-63
(viii) టెండరు షెడ్యూల్సు సప్లయిచేయు తేదీ 7-1-64	8-11-63

షరా మిగతా నిబంధనలలో మార్పులేదు

అయిటము 3 పవరుహౌస్ పునాదుల త్రవ్వుట

చదువుము	బదులు
(1) కంట్రాక్టు ఫారము - (k 2) కె-2	(L S) ఎల్ ఎస్
(2) ప్రథమ ధరావతు రు. 10,000/-	రు 10 000/-
(3) అదనపు ధరావతు లేదు	రు 10 000/-
(4) కంట్రాక్టు కాలపరిమితి - 9 నెలలు	18 నెలలు
(5) టెండర్లు పుచ్చుకొను ఆఖరు తేది 21-1-64 సాయంత్రం 4 గం॥వరకు పొడిగించబడినది	30-12-63
(6) టెండరు షెడ్యూల్సుకొరకు అప్లికేషను పుచ్చుకొను ఆఖరు తేది 6-1-64	4-11-63
(7) టెండరు షెడ్యూల్సు సప్లయి చేయుబడు తేది : 7-1-64	8-10-63

షరా,— ఇతర నిబంధనలలో మార్పులేదు

(సం) వి. సూర్యనారాయణ,
సూపరింటెండింగు ఇంజనీరు

బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై పోరాటానికి ఐక్యసంఘటన

దక్షిణ అరేబియా జాతీయ శక్తులు నిర్ణయించినట్లు ఈజిప్టు వార్తా సంస్థ వెల్లడి

కైరో డిసెంబరు 28

బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై సమైక్యంగా పోరాడ్డంకోసం ఐక్య సంఘటన ఏర్పాటు చేయడానికి దక్షిణ అరేబియాలోగల జాతీయ శక్తులు నిర్ణయించినట్లు ఈజిప్టుకుచెందిన మధ్యఆసియా వార్తాసంస్థ గతరాత్రి ఇక్కడ ప్రకటించింది

అరబ్ లాయర్ల సమాఖ్యకు చెందిన దక్షిణ అరేబియా కమిటీ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన సమావేశంలో దక్షిణ అరబ్‌లీగ్ ప్రస్తుతం కైరోలోవున్న ఏడెన్ సోషలిస్టుపార్టీ సభ్యులతోసహా ఐక్య సంఘటన ఏర్పాటు చేయడానికి నిర్ణయించబడినట్లు ఈ వార్తా సంస్థ తెలియజేసింది

దక్షిణ అరేబియాలో బ్రిటిష్ సామ్రాజ్యవాదం క్రింద నలిగిపోతున్న జాతీయశక్తులను ఈ సంఘటనలోచేర్చి విముక్తి ఉద్యమాలను నడిపేనిమిత్తం ఒక ప్రణాళికను తయారు చేయడానికి ఈ సంఘటన నిర్ణయించింది స్వయం నిర్ణయాధికారంకోసం ఐరాస ఆధ్వర్యాన ఈ ప్రాంతంలో ఎన్నికలు జరపాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఆంధ్రప్రదేశ్ ఎక్సైజు ఉద్యోగుల సంఘం

నూతన కార్యవర్గం

విజయవాడ, డిసెంబరు 27

ఆంధ్రప్రదేశ్ కేంద్ర ఎక్సైజు ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల సంఘానికి నూతన సంవత్సరానికి యీక్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

అధ్యక్షులు శ్రీ వి కుటుంబరావు, ఉపాధ్యక్షులు - శ్రీ జి గోపాలకృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ ఎస్ మూర్తి సహాయ కార్యదర్శులు శ్రీ జి ఎస్ వి సుబ్బారావు శ్రీ పి శాతాఖాన్ శ్రీ ఎస్ ఆర్ శాస్త్రి డివిజనల్ కార్యదర్శులు శ్రీ ఎం ఎల్ నరసింహారావు (విశాఖపట్నం) శ్రీ పి భూషణం (రాజమండ్రి) శ్రీ కె ఎస్ రామస్వరూప్ (విజయవాడ) శ్రీ ఎస్ శంభునాథ్ (గుంటూరు) శ్రీ టి కృష్ణమూర్తి (నెల్లూరు) శ్రీ ఎం చిదానందరావు (అనంతపూర్) శ్రీ వి. విజయరామయ్య (వరంగల్లు) శ్రీ వి ఎస్ ఆర్ ఆంజనేయులు (హైదరాబాద్), శ్రీ ఆర్ కె ఎంగ్ (ప్రివెంటివ్) శ్రీ డి బాబూరావు, శ్రీ డి సత్యనారాయణ, శ్రీ జి లక్ష్మణరావు (జనరల్)

గ్రామీణ విద్యావ్యాప్తికై మహారాష్ట్రలో పథకం

ప్రధాని నెహ్రూ అభినందన

బొంబాయి, డిసెంబరు 26

మహారాష్ట్రంలోని సతారా జిల్లాంజిల్లాలలో వయోజన విద్యాభివృద్ధికోసం వేసుకొన్న నూతన పథకాన్ని ప్రధాని నెహ్రూ నేడభినందించారు స్కూలుకువెళ్ళే బాలబాలికలు చదువురాని తమ తల్లిదండ్రులకు ఇంటివద్ద చదువు నేర్పాలనేది నూతన పథకం

ఆ విధంగా పూర్తిగా ప్రతి ఒక్కరికీ చదువు వచ్చాక ఇంకా దానిని విస్తరింప చేసేటందుకు చర్యలు తీసుకొంటారు ఇప్పటికి సతారా జిల్లా గ్రామాలు చాలావానిలో అక్షరాస్యత సమకూరినట్లేననీ ఇస్లాం జిల్లాలోకూడ పనిబాగానే జరుగుతోందనీ ఒక ప్రభుత్వోద్యోగి ప్రకటించారు

వర్కింగ్ జర్నలిస్టుల భారతసమాఖ్య సాంవత్సరిక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ గ్రామీణ ప్రాంతాలలో సాగుతున్న అటువంటి ఉత్సాహజనకమయిన కార్యకలాపాలకు దినపత్రికలలో ప్రాముఖ్యం లభించడం లేదని విచారం వెలిబుచ్చారు విద్య అందులోనూ స్త్రీ విద్య గ్రామీణ ప్రాంతపు జీవితాన్ని విప్లవాత్మకంగా మార్చివేస్తుంది అన్నారు శ్రీ నెహ్రూ

గ్రామాలలో గాంధేయ కార్యక్రమాల ప్రచారం

శ్రీ వినోబా సందేశం

సర్వోదయపురి డిసెంబరు 26

నిర్మాణ కార్యక్రమాలలో పనిచేసే కార్యకర్తలు రాజకీయాలకు దూరంగా వుండాలని వానిలో కలుగజేసుకోవడం వలన వారు సాగించే కృషికే నష్టం కలుగుతుందనీ నేడు ఆచార్య వినోబా భావే ఖాదీ కార్యకర్తల ముగింపు సమావేశంలో అన్నారు ఈ సమావేశం సర్వసేవా సంఘం ఆధ్వర్యాన జరిగింది

ఆయన ఇంకా ఇలా అన్నారు

నిర్మాణ కార్యక్రమం అంటే ఏమిటో ఇంకా ప్రజలెరగరు ఆ కార్యక్రమంలో పనిచేస్తున్న కార్యకర్తలు గ్రామదానం ఖాదీ మొదలయిన గాంధేయ కార్యక్రమాలనుగురించి చెప్పడానికి నేర్పేటందుకూ కొంతకాలం వినియోగించాలి ప్రతి గ్రామంలో నా అధ్యయన కేంద్రాలను ప్రారంభించడం ద్వారా వారీపని చెయ్యాలి

ఈ సమావేశంలో దేశం నలుమూలల నుంచి వచ్చిన వేయిమందికి పైగా కార్యకర్తలు పాల్గొన్నారు సమావేశానికి శ్రీ యు ఎన్ ఢేబర్ అధ్యక్షత వహించారు.

గుజరాత్ రాష్ట్రంలో కయాలి నూనెశుద్ధి కర్మాగారం నిర్మించేందుకు స్థల సేకరణ సందర్భంలో భూస్వాములకు ఒక కోటి పదకొండు లక్షల రూపాయలు నష్టపరిహారంగా ఇప్పటికి చెల్లించారు.

దేశంలోని అటవీ సంపదపై పరిశీలన

సర్దార్ స్వరణ్‌సింగ్ సూచన

తిరువనంతపురం డిసెంబరు 27

కలపను ఆధారంగా చేసుకొని నెలకొల్పవలసిన పరిశ్రమల కవసరమయిన వనరులను సేకరించేందుకు కావలసిన అడవుల పూర్తి పరిశీలనను జరపటం అవసరమని కేంద్ర ఆహార వ్యవసాయశాఖామంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడిక్కడ అన్నారు

అటవీశాఖ కేంద్రబోర్డు 8 వ సమావేశంలో మాట్లాడుతూ భారతీయ అటవీ సర్వీసుల విషయంలో పార్లమెంటు ఆమోదించిన చట్టం త్వరలో అమలులోకి వస్తుందని అన్నారు

అడవులను పెంచాలా లేక తిండిగింజల వుత్పత్తికి అడవులను నరకి ఆ భూమిని సేద్యానికి ఉపయోగించాలా అన్నప్పుడు సామాన్యంగా దూరదృష్టిలేనివారు సేద్యానికే ఉపయోగించాలని అంటారనీ ఇదివరలో అదే జరిగిందనీ అన్నారు ప్రపంచ యుద్ధకాలంలో, వివక్షత లేకుండా అడవులను నరికివేయటం జరిగిందని అన్నారు

అది దూరదృష్టి లేని విధానం అని నా వుద్దేశ్యం మన ఆహార సమస్యను పరిష్కరించాలంటే ఉత్పత్తి స్థాయిని పెంచేందుకు తీవ్రంగా కృషి చేయటం ముందు అవసరం తాత్కాలిక ప్రయోజనంకోసం మన సంపదకు నష్టం కలిగించటం మంచిదికాదు' అని ఆయన అన్నారు

కలపకు అడవులలోని దారికి, ఇతర వస్తువులకూవారి డిమాండ్ బాగా పెరిగింది అందువల్ల పెరుగుతున్న అవసరాలను తీర్చేందుకు క్రొత్తరకం చెట్లను అభివృద్ధి చేయవలసిన అవసరం వుందని శ్రీ గిరి అన్నారు.

స్వరణ్‌సింగ్ తన ఉపన్యాసంలో యింకా యిలా అన్నారు

క్రొత్తగా ఎక్కువ భూములను అడవుల పెంపకం క్రిందకు తేవాలని నేనటంలేదు కాని ఎందుకూ పనికిరాకుండా ఉపయోగించే భూమి వుండే అందుకు ఉపయోగించవలసిందే వ్యవసాయానికి అడవుల పెంపకం అవసరం కనుక నేనీ విషయాన్ని చెబుతున్నాను అదే సందర్భంలో అడవులను కాపాడటంలో ఇంకాఎంతో శ్రద్ధాసక్తులను ప్రదర్శించాలి

అడవులను కాపాడటంతోపాటు తమ తమ ప్రాంతాలలో పరిశ్రమల కావలసిన రకం కలపను సప్లయి చెసేందుకు అవసరమైన జాతులను పెంచడానికి శ్రద్ధవహించాలి అడవులకు సంబంధించిన అర్థశాస్త్రం రాను రాను ఎక్కువ ప్రాధాన్యతను పొందుతున్నది.

నాల్గు ఐదు ప్రణాళికలలోను మీ విధానాలను రూపొందించు కొనడానికి ఈ మహాసభలో తెలుసుకొనే విషయాలను ఉపయోగించండి 1980 నాటికి కలప అటవీ వస్తువుల అవసరం ఇప్పటికంటే నాల్గయిదు రెట్లు పెరుగుతుంది తలసరి వినిమయం 1980 నాటికి, కిలోగ్రాములు పెరుగుతుంది సెల్యులోజ్‌కి పనికి వచ్చే ముడి వస్తువుల అవసరం 24 టన్నులకు 1965-66 నాటికల్లా పెరుగుతుంది 1980-81 నాటికి వీటి అవసరం 1 కోటి టన్నుల వరకూ వుంటుంది

అలాగే రైల్వే స్లీపర్ల డిమాండ్ పెరుగుతుంది ఇనుప స్లీపర్లకు బదులు కొయ్యవాటిని వాడాలని మన ఉద్దేశ్యం అలా కొయ్య స్లీపర్లను వాడటంవల్ల విదేశాల నుండి ముడి వస్తువుల దిగుమతి తగ్గి విదేశమారకం చాలా వరకు కలిసివస్తుంది

మహాసభకు వివిధ రాష్ట్రాలనుండి 60 మంది ప్రతినిధులు హాజరయ్యారు గోవా నాగాలాండ్ నుండి కూడా ప్రతినిధులు వచ్చారు అటవీ పరిశోధనా సంస్థ అధికారులు రైల్వే అధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు

కేరళ గవర్నర్ వి వి గిరి మహాసభను ప్రారంభించారు

గోవా భవిష్యత్తును ఇప్పుడే తేల్చకూడదట! - బొంబాయిలో శ్రీ నెహ్రూ ప్రసంగం

బొంబాయి, డిసెంబరు 26

గోవా భవితవ్యం కొద్ది కాలం తరువాత నిర్ణయించినందువల్ల వచ్చే నష్టమేమీ లేదని ఆ నిర్ణయం తక్షణమే జరిగినందువల్ల తప్పకుండా హాని చేకూర్చుతుందని శ్రీ నెహ్రూ నేడిక్కడ చెప్పారు

భారతదేశంలో ఎన్నికలు స్వేచ్ఛగాను, నిష్పక్షపాతంగాను జరుగుతున్నా యనడానికి గోవాలో జరిగిన ఎన్నికలు తార్కాణమని కూడ ఆయన పేర్కొన్నారు

చౌపాతీతీరంలో నేడిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు

గోవాలో ఒక్క కాంగ్రెసు అభ్యర్థి కూడా ఎన్నికకాలేదు గెలిచిన ఒక్కరూ దూరప్రాంతమైన డామన్ నుండి ఎన్నుకోబడ్డారు మన దేశంలో ఎన్నికలు ఎలా నిర్వహించబడుతున్నాయనేది ఈ ఫలితాలు సూచిస్తాయి ఎన్నికల సమయంలో ఎట్టి అక్రమాలు నిర్బంధాలు జరగడంలేదనేదానికి ఇది నిదర్శనం

గోవాలో ఎన్నికైన కొత్తముఖ్యమంత్రి పదవికి అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తాము మంత్రివర్గం తన కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చగలదని ఆశిస్తాము

ఈ ఎన్నికలో గెలుపొందిన వారికి కాంగ్రెసుతో ఎక్కువగా విభేదం లేదనేది వాస్తవం కొంతకాలంవరకు గోవా విలీనీకరణ సమస్యను లేవనెత్తబోమని బాన్‌దోడ్కర్ చేసిన నిర్ణయం ఉదాహరణం

నేనుగానీ నా సహచరులుగానీ విలీనీకరణకు వ్యతిరేకం కాదు గోవాలో ప్రస్తుతం వున్న వ్యవహారాలు ప్రథమంలో పరిష్కారం కావాలని వారు వాంఛిస్తున్నారు కొంత మంది ప్రజలలో ఒక విధమయిన భయమూ ఆందోళనావుంది భవిష్యత్తుగురించి యే నిర్ణయమైనా చేయబోయేముందు ఈ వాతావరణం చక్కబడాలని వారు కోరుతున్నారు ఇందువల్ల ఈ ఎన్నికలలో గోవా భవితవ్యాన్ని గురించి ఎట్టి నిర్ణయమూ చేయరాదని కాంగ్రెసు భావించింది

గోవా నాలుగున్నర శతాబ్దాలపాటు పోర్చుగీసు పాలనక్రింద ఉన్నదనే విషయం మనం విస్మరించరాదు అక్కడ రోమన్ కాథలిక్ మతస్థులు ఎక్కువగానే ఉన్నారు వారు తమ మతానికి ప్రమాదం ఏర్పడుతుందని భయపడుతున్నారు ఈ భయం కాలక్రమేణా తొలగిపోగలదు

గోవా భవితవ్యాన్ని గురించి కొంతకాలం తరువాత నిర్ణయం చేసినందువల్ల వచ్చే నష్టమేమీ లేదు కానీ ఈ విషయంపై తక్షణమే నిర్ణయం జరిగితే తప్పకుండా హాని జరుగుతుంది

ఎన్నికైన ప్రతినిధులు ఈ విధానాన్ని అనుసరిస్తున్నందుకు సంతోషకరంగా వుందని ఆయన చెప్పారు

ఎన్నికైనవారు కాంగ్రెసుకు పూర్తి వ్యతిరేకులుకారని ఎన్నికల విషయంలో గోవాకు కొద్దిపాటి అనుభవం మాత్రమే ఉన్నందువల్ల వారు ఎన్నికయ్యారని ఈ ఎన్నికల్లో ఓటర్లు ఉద్రేకానికి కొట్టుకు పోయారని ఈ వాతావరణం మెల్లగా చక్కబడుతుందని ఆయన అన్నారు

సత్యాగ్రహ సంరంభం

(ఒకటవ పేజీ తరువాయి)

పన్నువిధానాలను అడ్డుకొట్టవలసిన తరుణం వచ్చిందని కార్యాచరణ సమితి యిచ్చిన పిలుపునందుకొని గ్రామగ్రామాన సత్యాగ్రహ దళాలను ఏర్పాటు చెయ్యాలని శ్రీ కృష్ణారావు గారు విజ్ఞప్తి చేశారు

వావిలాల ప్రసంగం

శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ ప్రణాళికా ఫలితమంతా ధనికులకే పోతున్నదన్నారు గ్రామాలలో పంపుసెట్లు యిచ్చినా పరిశ్రమలపేర అప్పులిచ్చినా ట్రాక్టర్లు అయిల్ ఇంజన్లకోసం అప్పులిచ్చినా భూస్వాములకే చెందుతున్నాయని సామాన్య రైతాంగమునకు ఏమీ దక్కడంలేదనీ చెప్పారు ప్రజాధనం దుబారా జరుగుతున్నదని కాంట్రాక్టర్లు అధికార్లు, ఆపైవారు వాటాల వంతున డబ్బు కాజేస్తున్నారని రూపాయకి అర్థరూపాయి పనికూడా జరగలేదనిచెప్పారు

రైతుబకాయిపడితే గోళ్ళూడగొట్టి వసూలు చేసే ప్రభుత్వం పెద్దవారికిచ్చిన అప్పులను ఎందుకు రాబట్టదు అని ప్రశ్నించారు మన రాష్ట్రంలో ఈబాపతుక్రింద రు 12 కోట్లుబకాయి ఉన్నాయనీ, ఎక్సైజు బకాయిలు 5 కోట్లు అమ్మకంపన్ను బకాయిలు 3½ కోట్లు పంపుసెట్లు వగైరాలకు యిచ్చిన అప్పులు 4½ కోట్లు వున్నాయనీ ఇవన్నీప్రభుత్వం వసూలు చేస్తే ఈ అదనపు చట్టాన్ని అమలుజరపవలసిన అవసరమేవుండదని చెప్పారు.

రైతుసంఘంతరపున శ్రీ విశ్వనాథంగారికి 116 రూపాయలు సమర్పించారు అధ్యక్షుని వందన సమర్పణతో సభసమాప్తమయింది

కిర్లంపూడి సభ

అఖిలపక్ష కార్యాచరణసమితి నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య శ్రీ వై వి కృష్ణారావుగార్ల రాక సందర్భంలో 24 వ తేదీ రాత్రి ఇక్కడ పెద్ద బహిరంగసభ జరిగింది స్థానిక శాసనసభ్యులు శ్రీ యమ్ వీరరాఘవరావులుగారు ఇతర రైతుపెద్దలు ఈ మహాసభను ఏర్పాటుచేశారు చుట్టుప్రక్క 15 గ్రామములనుండి రైతులు వేలకొలది సభకు హాజరయ్యారు అనేక గ్రామాలనుండి తమ తమ గ్రామాలలో ఈ అదనపు శిస్తుచట్టం వచ్చిన తరువాత శిస్తులు ఎలా పెరిగిందీ వివరాలు తెలుపుతూ వేలకొలది సంతకాలతో మహజర్లను అఖిలపక్ష కార్యాచరణ సమితి నాయకులకు అందజేశారు అదనపుశిస్తు చట్టానికి ముందు వున్న గ్రామ డిమాండు, అటు తరువాత వున్న డిమాండు ఇలా ఉన్నాయని తెలియజేశారు (వరుసగా గ్రామమూ పూర్వపు డిమాండూ ప్రస్తుత డిమాండూ ఇవి)

వమ్మంగి	రు 20,000	రు 40,000
శిరిపురం	రు 14 000	రు 45 000
రాయవరం	రు 13 000	రు 60 000
దత్తమూరు	రు. 8 000	రు 30,000
వెలుదుర్తి	రు 20 000	రు 70 000

సభకు వచ్చిన రైతాంగంలో అపూర్వ సంచలనం ప్రదర్శితమయింది అఖిలపక్ష కార్యాచరణ సమితి యిచ్చే పిలుపు నందుకొని తమ తమ గ్రామాలలో సత్యాగ్రహులను తయారుచేస్తామని నాయకులకు వారు తెలియజేశారు

ఈ సందర్భంలో జరిగిన పెద్ద బహిరంగ సభకు శ్రీ పైడా వెంకటనారాయణగారు అధ్యక్షత వహించారు అఖిలపక్ష కార్యాచరణ సమితి నాయకులైన శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య శ్రీ వై వి కృష్ణారావుగార్లకు తూర్పు గోదావరి రైతు మహాసభ అహ్వాన సంఘం తరపున స్వాగత పత్రం సమర్పించారు

ప్రారంభంలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు మాట్లాడుతూ యిలా అన్నారు

ప్రభుత్వం నూటికి నూరు పంతులు శిస్తులు పెరగలేదంటున్నారు. మీరు ఏలేరుప్రాంత గ్రామాలలో ఒకటికి రెండుగాక మూడు నాలు రెట్లు పెరిగినట్లుగా మీ ప్రత్యక్ష అనుభవం సోదాహరణంగా తెలియచేశారు మరి ఈ విషయాలు మంత్రులు వింటే ఏమంటారో మరి ఈ అదనపు శిస్తు చట్టం స్వాగత వస్త్రంలో చెప్పినట్లుగా జనప శృంఖలాలుగావుంది మరి దీనిని మనం అంతా నిరోధించాలి ప్రభుత్వ విధానాని మార్పింప పూనుకోవాలి రైతాంగముయొక్క ఆర్థిక శక్తిని క్రుంగదీసే ఈ చట్టం రద్దుకావాలి లేకుంటే దేశమే ముందుముందు నష్టపడిపోతుంది ఉత్పత్తిదారు దెబ్బతిన్నతరువాత దేశం ముందుకుపోదు రైతు శ్రేయస్సు లేనినాడు దేశ శ్రేయస్సు ఎక్కడనుండి వస్తుంది అని శ్రీ విశ్వనాథంగారు ప్రశ్నించారు

తమ ఉపన్యాసాన్ని ముగిస్తూ శ్రీ విశ్వనాథం గారు యిలా అన్నారు

'1929 లో రీసెటిల్‌మెంటు జరిగినప్పుడు రూపాయికి 3 అణాలుపెంచారు దీన్ని రైతాంగమంతా వ్యతిరేకించింది సత్యాగ్రహంచేసిజైలుకు వెళ్ళారు రద్దుచేయించుకోగలిగారు మరి ఈనాడు రూపాయికి రూపాయేగాదు, మూడు నాలుగు రూపాయలు పెంచారు దీనిని రైతాంగమంతా ప్రతిఘటించాలి అఖిలపక్ష కార్యాచరణ సమితి యిచ్చే పిలుపునందుకొని సత్యాగ్రహంలో ఎక్కువగా పాల్గొనాలని శ్రీ విశ్వనాథంగారు విజ్ఞప్తి చేశారు

'చూస్తూ వూరుకొంటే, మేస్తూపోయేట్లుంది ప్రభుత్వం

ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు, కార్యాచరణ సమితి కన్వీనరు అయిన శ్రీ వై వి కృష్ణారావుగారు మాట్లాడుతూ ఇలా అన్నారు

ప్రభుత్వం కర్నూలులో వున్నప్పుడు రూపాయికి పావలా పెంచింది అసంతృప్తితో చెల్లించాము హైద్రాబాదు వెళ్ళిన తరువాత రూపాయికి అర్థరూపాయి పెంచింది ఇది సరిగాదు రద్దుచేయాలని ఆందోళనచేశాం, పన్ను మాత్రం కట్టేశాము ప్రభుత్వం ఇప్పుడు రూపాయికి రూపాయేగాక మూడు నాల్గు రూపాయలు పెంచింది ఏలేరు ప్రాంతంలో లోగడ 13/- రూపాయలు వున్న శిస్తు ఈనాడు 42/- రూపాయలకు పెరిగింది మరి కనీసం ఇలా పెంచిన శిస్తులు కట్టుకోవలసిందేనా? చూస్తూ వూరుకొంటే మేస్తూ పోయిందనే సామెత వుంది. మన ప్రభుత్వ వ్యవహారంకూడా ఇదే ధోరణిలో పోతోంది

రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులే నామసం చెల్లిస్తోంది. ఎన్నో పన్నులు ప్రతి వస్తువుమీద విధించబడ్డాయి పొగాకుపైన 68 కోట్ల రూపాయల పన్ను, పంచదారపైన 60 కోట్ల పన్ను, కిరసనాయిలుపైన 80 కోట్ల రూపాయల పన్ను కాఫీ తేయాకు, అగ్గిపెట్టెలు మొదలైన అన్ని వస్తువుల మీద విపరీతంగా ఎక్సైజు పన్నులు పడుతున్నాయి ప్రజానీకమంతా ఈపన్నులభారాన్ని భరిస్తోంది. అయితే జాతీయాదాయంలో మేలిభాగమంతా కొద్దిమంది గుత్తాధికార్ల చేతుల్లోకి పోతోంది. పేదవారి సమస్యలు ఏవీ తీరలేదు నిరుద్యోగం పెరిగి పోయింది. ధరలు పెరిగాయి పన్నులు పెరిగాయి

తరువాత శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ ఇలా అన్నారు

1929 లో తూర్పు గోదావరి జిల్లా ముందంజ

'1929 లో రీ సెటిల్‌మెంటు సందర్భంలో రూపాయికి 3 అణాలు పెంచినప్పుడు తూర్పుగోదావరిజిల్లా ప్రజానీకమంతా కదిలింది 1930 లో డా॥ బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంగారు సీటుకొండ వేంకటరత్నంగార్ల ఆధ్వర్యాన సీతానగరంనుండి 8 వేల ప్రజలు రాజమండ్రికి బయలుదేరారు రాజమండ్రి చేరుకోకుండా వారిని అటకాయించి జాయింటు కలెక్టరు ఎదురుగావచ్చి మధ్యలో కలిసి మాట్లాడారు, ఆనాడు అనేకమంది జైళ్ళకు వెళ్ళారు ప్రభుత్వం లొంగిరావలసి వచ్చింది రీసెటిల్‌మెంట్లు హెచ్చురేట్లు రద్దయ్యాయి మరి ఈనాడు సంజీవరెడ్డిగారి మంత్రివర్గం నూటికి నూరేగాక మూడు నాల్గు రెట్లు పెంచింది దీనిని నిరోధించాలి మేము శాసనసభలో అనేక విధాల చెప్పి చూశాం లాభం లేకపోయింది ప్రజానీకం బ్రహ్మాండమైన ఆందోళన చేసింది అయినా ప్రభుత్వం విన్పించుకోలేదు ఇక మనకు మార్గం ఏముంది? సత్యాగ్రహం చేయటమే మనకున్న మార్గం. గ్రామ గ్రామాన దళాలుఏర్పాటు చేయాలి ప్రజలంతా ఈసత్యాగ్రహోద్యమంలోచేరివిజయవంతమొనర్చాలి అని గోపాలకృష్ణయ్యగారు తమ ఉపన్యాసాన్ని ముగించారు

శాసన సభ్యులు శ్రీ వీరరాఘవరావులుగారు మాట్లాడుతూ అఖిలపక్ష కార్యాచరణ సమితి యిచ్చే పిలుపునందుకొని తామంతా పోరాటంలో పాల్గొంటామని గ్రామగ్రామాన ఇందుకు సన్నాహాలు చేస్తామని ప్రకటించారు

తరువాత, ప్రజాపార్టీ నాయకులు శ్రీ వల్లెపెద్ది కృష్ణారావుగారు తూర్పు గోదావరి జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ అల్లూరి వెంకట్రామరాజుగారు, సత్యాగ్రహ పోరాటాన్ని అందరూ బలపర్చాలని దీంట్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

తుని సభ

డిసెంబరు 26 వ ఉదయం 10½ గంటలకు తుని మున్సిపల్ ఓపెన్ థియేటరు ఆవరణలో ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ శాతా జనార్ధనరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది అఖిలపక్ష కార్యాచరణ సమితి నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య శ్రీ వై వి కృష్ణారావుగార్లు తమ పర్యటనలో యిక్కడకువచ్చిన సందర్భంలో ఈ బహిరంగసభ ఏర్పాటు చేయబడింది.

తక్కువ వ్యవధిలో సభ ఏర్పాటుచేసినప్పటికీ వేయిమందికి పైగా ప్రజలు హాజరయ్యారు. శ్రీ వీరంకి వెంకట్రావుగారు నాయకులకు స్వాగతం చెప్పారు

సభాధ్యక్షులు శ్రీ జనార్ధనరావుగారు మాట్లాడుతూ ఇలా అన్నారు

"అవినీతి లంచగొండి తనం పెరుగుతున్నాయి పన్నులభారం ఎక్కువౌతోంది దీనిని అరికట్టడానికి గట్టిచర్యలను ఆలోచించాలి అందుకే శ్రీ విశ్వనాథం గారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, శ్రీ వై వి కృష్ణారావుగారలు రాష్ట్రపర్యటనచేస్తున్నారు నాయకుల పిలుపునందుకొని మనం పోరాటం చేయాలి ప్రజాసోషలిస్టుపార్టీ తరపున అఖిలపక్ష కార్యాచరణ సమితిలో మేము కూడా పాల్గొంటాము'

ప్రభుత భూమిశిస్తు విధానం చాల అక్రమంగానూ అశాస్త్రీయంగానూ వుందని 8 ఏళ్ళలో ఆంధ్రప్రదేశ్‌లో భూమిశిస్తు 2½ రెట్లు పెరిగిందనీ అదనపు భూమిశిస్తు చట్టం రద్దుకు సత్యాగ్రహ పోరాటంలో ప్రజానీకమంతా పాల్గొనాలని పట్టణ ప్రజానీకం ఈ పోరాటానికి అండదండలు చేకూర్చాలని శ్రీ విశ్వనాథం వావిలాల గోపాల కృష్ణయ్య, శ్రీ వై వి కృష్ణారావుగార్లు ఉద్బోధించారు

సభకు స్థానిక బార్‌అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ యస్ రామానుజాచార్యులుగారు కార్యదర్శి శ్రీ వల్లమాను అన్నయ్యశాస్త్రిగారు తదితర పుర ప్రముఖులు సభకు వచ్చారు

సభకు ముందుగా డాక్టరు శ్రీ నవులూరి సాంబశివరావుగారు (ప్రజాపార్టీ అధ్యక్షులు) కార్యాచరణసమితి నాయకుల గౌరవార్థం అల్పాహారవిందు చేశారు

రేమల్లెనుండి 40 మంది సత్యాగ్రహులు

నూజివీడు తాలూకాలో సత్యాగ్రహ సంరంభం

నూజివీడు డిసెంబరు 27

సత్యాగ్రహులను సమీకరించే నిమిత్తం కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా కమ్యూనిస్టు సమితి ప్రచారదళం రేమల్లెగ్రామం వచ్చిన సందర్భంలో 20 వ తేదీ రాత్రి శ్రీ యలమర్తి పరమానందంగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది ఈగ్రామంలో వున్న ఎంతయు సాగుదార్లలో 40 మంది సత్యాగ్రహంలో పాల్గొనడానికి బహిరంగసభలో ప్రమాణం తీసుకున్నారు దళ నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావుగారు సత్యాగ్రహులను పరిచయం చేశారు దళ సభ్యులు శ్రీ పాతూరి వెంకటేశ్వరరావుగారు శ్రీ దారా సత్యవేదంగారు ప్రభుత్వపు అదనపు శిస్తుల విధానాన్ని బంజర్ల పంపిణీని దాటవేసే విధానాన్ని నిరసిస్తూ ఉపన్యసించారు

ఇంతకు పూర్వం రంగన్నగూడెంలో జరిగిన రైతు కూలీ సభలలో దళ సభ్యులు ప్రసంగించారు రంగన్నగూడెం నుండి 11 మంది సత్యాగ్రహంలో చేరడానికి తమ పేర్లనిచ్చారు.

వారణాసిలో దివ్యజ్ఞాన సమాజం ఎనభై ఎనిమిదవసమావేశం ఇరువదిఅయిదు వందల మంది ప్రతినిధులతో ప్రారంభమయింది.



అధికాహారోత్పత్తికి అవకాశము!

వరి, చెఱకు, పొగాకు, మిర్చి రైతులకు ప్రత్యేకము :
మాచే శాస్త్రీయమైన పద్ధతుల్లో తయారు చేయబడిన
"రసాయనపు ఎరువుల మిక్చర్లు"
ఉపయోగించిన మీకు వ్యవసాయ ఫలవృద్ధి కలుగును.
గత సాలున తమ పైర్లకు వాడిన రైతులందరూ
హెచ్చుపంటలు పండించి అత్యధిక ఫలసాయం పొందియున్నారు
మీరు ఎల్లప్పుడూ

'C. M. F. ఎరువులను'

ఉపయోగించండి.

★

తయారు చేయువారు :
పశ్చిమ గోదావరిజిల్లా
కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్
ఏలూరు : పశ్చిమ గోదావరిజిల్లా

Quality Guaranteed

Nvkr's


కూపర్స్ డీసెల్ ఇంజన్‌ల
పలువిధాల యోగములు
ఇతర సుగుణములు
• దృఢమైనవి మరియు ఖర్చు తక్కువ
• నడుపుట చాలా సులభం
• సమృద్ధిగా విడిభాగములు లభించును
• కూపర్ ఆమోదిత సర్వీస్ సంస్థల ద్వారా రక్షణం లభించును
• ఒక సంవత్సరం గ్యారంటీ
కూపర్
దీనిని తిని యున్నవారిని అడగండి
COOPER
కూపర్
ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్లు మెస్సర్సు హాండ్ ఆటో ఇంజనీరింగ్ కం.,
రాష్ట్రపతి రోడ్ పో బా నెం 83 సికింద్రాబాద్

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరు బలరామమూర్తి, తమ్మెల వెంకటరామయ్య విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4